RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in



ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :195 బుధవారం , నవంబర్ 05, 2025, పేజీలు -20 వెల :5/-



## బస్సును ఢీకొట్టిన టిప్పర్..
# స్పందించిన డీజీపీ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జా గూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో అన్ని విషయాలు వెల్లడవుతాయని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ బస్సు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. టిప్పర్ అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. దాదాపు 40 మీటర్లు టిప్పర్ లాక్కెళ్లడంతో ఈ ప్రమాద తీవ్రత పెరిగిందని వివరించారు. ఈ ప్రమాద సమయంలో ఆర్టీసీ 2లో

# హైదరాబాదును ఇన్నోవేషన్ హబ్ గా మారుస్తాం

- పెట్టుబడులకు జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటున్నాం
- ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాల్లో పెట్టుబడులు పెట్టండి
- జర్మనీ ప్రతినిధి బృందంతో సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, నవంబర్ 04, తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ ను ఇన్నోవేషన్ హబ్ గా తీర్చిదిద్దడంలో తెలంగాణ ప్రభుత్వానికి సహకరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జర్మనీకి చెందిన ప్రతినిధి బృందాన్ని కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటుందని,ప్రధానంగా ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగాల్లో జర్మనీ కంపెనీల పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. జర్మనీ కాన్సులేట్ జనరల్ (చెన్నై) కాన్సుల్ జనరల్ -మిగతా2లో



## అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఇటీవల తెలంగాణ మంత్రిగా నియమితులైన భారత మాజీ క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో శాఖలను కేటాయించారు. ఆయనకు మైనార్టీ సంక్షేమ శాఖతో పాటు పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖ బాధ్యతలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది.క్రికెటర్‌గా దేశవ్యాప్తంగా ఎంతో పేరు ప్రఖ్యాతలు మిగతా2లో



## తెలంగాణ సీఎంను కలిసిన అమెజాన్ వెబ్ సర్వీసెస్ బృందం..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధి బృందం మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసింది. తెలంగాణలో అమెజాన్ వెబ్ సర్వీస్‌కు సంబంధించి ఆన్ గోయింగ్ డేటా సెంటర్స్ ప్రాజెక్టులు, విస్తరణ తదితర అంశాలపై సీఎంతో బృంద సభ్యులు చర్చలు జరిపారు. -మిగతా2లో



## హైదరాబాద్‌లో డ్రగ్స్ పార్టీపై డీసీపీ రియాక్షన్..

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నగరంలోని గచ్చిబౌలి టీఎన్జీవో కాలనీలో ఎస్‌ఎం లగ్జరి గెస్ట్ రూమ్, కో లివింగ్ గెస్ట్ రూమ్‌లో జరుగుతున్న డ్రగ్స్ పార్టీని ఎస్‌వోటీ పోలీసులు భగ్నం చేశారు. భారీగా డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై మాదాపూర్ అదనపు డీసీపీ ఉదయ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..మాదాపూర్ ఎస్ఓటీ గచ్చిబౌలి పోలీసులు ఎస్ఎం కో లివింగ్ హాస్టల్లో రైడ్ నిర్వహించారని తెలిపారు. కో లివింగ్ హాస్టల్‌లో తేజ కృష్ణ, లోకేష్ రెడ్డి వద్ద డ్రగ్స్ లభించాయని చెప్పారు. వారు ఇచ్చిన సమాచారం మేరకు మరో నలుగురు..మిగతా2లో

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం సంచలన నిర్ణయం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటుంది. ఈ నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగుతామంటూ పలు దఫాలుగా ప్రకటనలు చేస్తున్నాయి. అలాంటి వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. ఫీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. అయితే మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో క్లియర్ కట్‌గా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. -మిగతా2లో




## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు.6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు -మిగతా2లో





## డాక్టర్ డ్రగ్స్ దందా.. హైదరాబాద్‌లో కలకలం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** వైద్యుడంటే దేవుడని అంటారు. కానీ డాక్టర్ వృత్తికే కలంకం తెచ్చేలా ప్రవర్తించాడో వ్యక్తి. డాక్టర్ అయ్యుండి పాడు పని చేస్తూ పోలీసులకు చిక్కాడు. ముషీరాబాద్‌లో ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు మూడు లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురిపై కేసు-మిగతా2లో

## మంత్రులు శ్రీధర్ బాబు, లక్ష్మణ్
# ఎన్నికల ప్రచారం

**మార్నింగ్ వాక్, ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మంత్రులు**



**హైదరాబాద్, నవంబర్ 04, తెలంగాణ పత్రిక:** జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ నీ గెలిపించాలని కోరుతూ మంగళవారం నిర్వహించిన మార్నింగ్ వాక్, ఇంటింటి ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పాల్గొన్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్. ఈ సందర్భంగా మంత్రులు కాంగ్రెస్ అభివృద్ధి పథకాలు ప్రజలకు వివరిస్తూ నియోజకవర్గ అభివృద్ధికై ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ డివిజన్ ఇంచార్జీలు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగం అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి మూలం

- వ్యవసాయ రంగం కీలక పాత్ర..
- పప్పు ధాన్యాల ఉత్పత్తిలో తొలిస్థానంలో నిలిచాం..
- రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశాం..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయ రంగానికి ఎనలేని సేవలు అందిస్తున్న రైతులకు, ఇన్నొవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించుకోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. దేశంలోని 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని2లో



## కెనడాలో భారీగా భారతీయ విద్యార్థుల వీసా తిరస్కరణ

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** అంతర్జాతీయంగా పరంగా భారతీయ విద్యార్థులకు విషత్కర పరిస్థితులు ఎదురువుతున్నాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ లక్ష్యంగా అనేక ప్రతికూల నిర్ణయాలు తీసుకున్నారు. భారతీయులను కట్టడి చేసే ఉద్దేశ్యంతో హెచ్1బీ వీసా అనేక ఆంక్షలు విధించారు. ఒక్కసారిగా హెచ్1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచారు. అదే విధంగా యూఎస్ యూనివర్సిటీలో విదేశాలకుచెందిన విద్యార్థల అనుమతిపై అనే షరతులు -మిగతా2లో

## ఘోర రైలు ప్రమాదం.. ఆరుగురు మృతి




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఛత్తీస్‌గఢ్‌లోని బిలాస్‌పూర్ జిల్లాలో మంగళవారం ఘోర రైలు ప్రమాదం చోటుచేసుకుంది. జైరామ్‌నగర్ స్టేషన్ సమీపంలో ఒక ప్యాసింజర్ రైలు, గూడ్స్ రైలును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మరణించినట్లు సమాచారం. అదేవిధంగా పలువురు ప్రయాణికులు గాయపడ్డారు. -మిగతా2లో




## ముమ్మరంగా రెండో దఫా 'సర్'

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** నేటి నుంచి రెండో దఫా ఓటరు సమగ్ర సవరణ(సర్) ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతోంది. సార్‌లో భాగంగా ఇంటింటికి తిరిగి పలు పత్రాలు అందజేస్తున్నారు ఎన్నికల సిబ్బంది. ఈసీ సూచించిన 12రకాల గుర్తింపు కార్డుల ఆధారంగా ప్రజల స్థానికతను అధికారులు ధృవపరుస్తున్నారు. ఈ సర్వే మొత్తం 9 రాష్ట్రాలు, 3యూటీల్లో ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఈసీ చేపట్టనుంది. -మిగతా2లో

## ఈదురు గాలులతో భారీ వర్షం.. ఆందోళనలో రైతులు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో వర్షాలు దంచికొట్టాయి. ఉదయం నుంచి కుండపోత వానలు కురిశాయి.వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట -మిగతా2లో



### తెలంగాణ సీఎంను కలిసిన
## అమెజాన్ వెబ్ సర్వీసెస్ బృందం..

**-మొదటిపేజీ తరువాయి:** పెట్టుబడుల విషయంలో ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు ఉంటాయని అమెజాన్ బృందానికి సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. సీఎంను కలిసిన వారిలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ గ్లోబల్ హెడ్ కెర్రీ పర్సన్, ఇన్ఫ్రా పబ్లిక్ పాలసీ డైరెక్టర్ విక్రమ్ శ్రీధరన్, అనురాగ్ కిల్నాని తదితరులు ఉన్నారు. అంతకు ముందు సీఎంను జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం కలిసింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను ఈ రోజు నగరంలో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. జీసీసీ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు.

## అజారుద్దీన్‌కు మైనార్టీ సంక్షేమ శాఖ

**-మొదటిపేజీ తరువాయి:** పేరు ప్రఖ్యాతలు సంపాదించిన అజారుద్దీన్, రాజకీయాల్లోకి ప్రవేశించి గతంలో ఎంపీగా కూడా పనిచేశారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా కొత్త బాధ్యతలను స్వీకరించబోతున్నారు. ఆయనకు మైనార్టీ సంక్షేమ శాఖను కేటాయించడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో పాటు ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖను కూడా ఆయన పర్యవేక్షించనున్నారు

## హైదరాబాద్‌లో డ్రగ్స్ పార్టీపై డీసీపీ రియాక్షన్..

**-మొదటిపేజీ తరువాయి:** హెూటల్ నైట్ ఐలో దొరికారన్నారు. వారిని అదుపులోకి తీసుకున్నామని.. వారి వద్ద కూడా డ్రగ్స్ లభించినట్లు తెలిపారు. మొత్తం ఈ కేసులో 13 మందిని అరెస్ట్ చేశామని.. మరో ఆరుగురు పరారీలో ఉన్నట్లు చెప్పారు. అరెస్ట్ అయిన వారిలో ఆరుగురు ఫెడ్లర్లు, ఐదు మంది కన్స్యూమర్లు ఉన్నారన్నారు. బెంగళూరులో ఉంటున్న ఇద్దరు నైజీరియన్ల నుంచి తేజ కృష్ణ డ్రగ్స్ కొనుగోలు చేశారని డీసీపీ వెల్లడించారు. ప్రస్తుతం ఇద్దరు నైజీరియన్లు పరారీలో ఉన్నారని... వారిని త్వరలో అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. బెంగళూరు నుంచి డ్రగ్స్ తీసుకు వచ్చి తేజ లోకల్‌గా ఉన్న యువత, స్టూడెంట్‌లకు అమ్ముతారన్నారు. ఇప్పటివరకు అన్ని లావాదేవీలు కలెక్ట్ చేశామని.. నిందితులు రిమాండ్ చేసినట్లు చెప్పారు. పట్టుబడ్డ తేజ కృష్ణ ఆర్కిటెక్ట్ అని.. కడపకు చెందిన వ్యక్తిగా తెలిపారు. మొత్తం ఈ కేసులో 19 మంది ఉన్నారు..వారి 9 మంది ఫెడ్లర్లు ఉన్నారన్నారు. పరారీలో ఉన్నవారిలో నలుగురు ఫెడ్లర్లు ఉన్నారని చెప్పారు. తేజ కృష్ణపై గతంలో మూడు ఎన్డీపీఎస్ కేసులు ఉన్నాయని డీసీపీ ఉదయ్ రెడ్డి వెల్లడించారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు

**-మొదటిపేజీ తరువాయి:** ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.

## ఘోర రైలు ప్రమాదం.. ఆరుగురు మృతి

**-మొదటిపేజీ తరువాయి:** ప్రాథమిక సమాచారం ప్రకారం.. కోర్బా ప్యాసింజర్ రైలు, ఆగి ఉన్న ఒక గూడ్స్ రైలును వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు ప్యాసింజర్ రైలు మొదటి బోగీ.. గూడ్స్ రైలు పైకి ఎక్కింది. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న రైల్వే అధికారులు, సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

## ముమ్మరంగా రెండో దఫా 'సర్'

**-మొదటిపేజీ తరువాయి:** ఈ రెండో దశ 'సర్' ప్రక్రియ కిందకు వచ్చే యూటీలు, రాష్ట్రాలు ఏవనేది ఈసీ వర్గాలు వెల్లడించాయి. అండమాన్ అండ్ నికోబార్, లక్షద్వీప్, పాండిచ్చేరి యూటీ జాబితాలో, ఛత్తీసగఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లు రాష్ట్రాల జాబితాలో ఉన్నాయి.వచ్చే ఏడాది ఫిబ్రవరి ఏడో తేదీ వరకు కొనసాగే ఈ ప్రక్రియలో 51 కోట్ల మంది ఓటర్లు పాలుపంచుకోనున్నారు. సర్ ప్రక్రియ మంగళవారం మొదలై డిసెంబరు 4వ తేదీ వరకు కొనసాగుతుంది. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను డిసెంబరు 9వ తేదీన, తుది జాబితాను వచ్చే ఏడాది ఫిబ్రవరి 7న ఈసీ విడుదల చేస్తుంది. స్వాతంత్ర్య భారతంలో 'సర్' ప్రక్రియను ఈసీ చేపట్టడం ఇది తొమ్మిదోసారి. చివరిగా 2002-04 మధ్య చేపట్టింది. ఇంతకుముందు బీహార్‌లో ఓటరు సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం విజయవంతం నిర్వహించిన విషయం తెలిసిందే. మరోవైపు, తమిళనాడులో 'సర్' ప్రక్రియను అడ్డుకోవాలంటూ అధికార డీఎంకే సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ మేరకు ఆ పార్టీ వ్యవస్థాపక కార్యదర్శి ఆర్ఎస్ భారతి సోమవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తమిళనాట ఆరుమాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పరిస్థితుల్లో అత్యవసరంగా సర్ ప్రక్రియను చేపట్టడం ప్రజాప్రాతిని?ధ్య చట్టానికి వ్యతిరేకమని ఆ పిటిషన్‌లో భారతి తెలిపారు.

## ఈదురు గాలులతో భారీ వర్షం.. ఆందోళనలో రైతులు

**-మొదటిపేజీ తరువాయి:** సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏర్పడ్డ 'మొంథా' తుపాను ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. మరోసారి వర్షాలు కురవడంతో లోతట్టుప్రాంత ప్రజల్లో ముంపు భయం నెలకొంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మేడ్చల్ - మల్కాజిగిరి, యాదాద్రి - భోంగీర్ వంటి పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్‌లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నాళాల భౌతిక స్థితి పరిశీలించి, వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాల సూచించారు.

# హైదరాబాదును ఇన్నోవేషన్ హబ్ గా మారుస్తాం

**-మొదటిపేజీ తరువాయి:** జర్మనీ కాన్సులేట్ జనరల్ (చెన్నై) కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రితో భేటీ అయింది. జర్మనీకి చెందిన ప్రముఖ బహుళ జాతి సంస్థ డుయిస్ బోర్సా విస్తరణలో భాగంగా మంగళవారం హైదరాబాద్లో (జీసీసీ) గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్ ను ప్రారంభిస్తున్న నేపథ్యంలో ప్రతినిధి బృందం ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వివరాలను అందించారు. ఈ సందర్భంగా తాజాగా డుయిష్ బోర్సా కంపెనీ ఏర్పాటు చేస్తున్న జీసీసీ ద్వారా వచ్చే రెండేళ్లలో ఐటి రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు జర్మనీ బృందం స్పష్టం చేసింది. జీసీసీ ఏర్పాటుకు హైదరాబాదును ఎంచుకున్నందుకు ఈ సందర్భంగా జర్మనీ ప్రతినిధి బృందానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజా ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్చుకునే విషయంలో హైదరాబాదులో జర్మనీ టీచర్లను నియమించి సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతినిధి బృందాన్ని కోరారు తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ (టిఓఎంసిఓఎం) ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలు కల్పించడం ఒకేషనల్ ఎడ్యుకేషన్ స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించడం వంటి అంశాల్లో సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి వారిని కోరారు. ఈ భేటీలో డుయిష్ బోర్సా చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ క్రిస్టోఫ్ బోమ్, జర్మనీ గౌరవ కాన్సూల్ (ఏపీ, తెలంగాణ), హైదరాబాద్ లిటరెరీ ఫెస్టివల్ డైరెక్టర్ అమిత ఆర్ దేశాయ్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బస్సును ఢీకొట్టిన టిప్పర్.. స్పందించిన డీజీపీ

**-మొదటిపేజీ తరువాయి:** ఈ ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో రైట్ సైడ్ కూర్చున్న వారు చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అయితే రోడ్డు మలుపు ఉంది కానీ.. అది యాక్సిడెంట్ అయ్యేంత తీవ్రంగా లేదన్నారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక రోడ్డు ప్రమాదానికి గురైన టిప్పర్ కండిషన్‌ను మెకానిక్ ద్వారా పరిశీలిస్తున్నామన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన టిప్పర్ లారీ ఓనర్ లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ పరంగా చూడకూడదని.. ఇది అందరి బాధ్యతగా చూడాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల కారణంగానే మరణిస్తున్నారని గుర్తు చేశారు. రోడ్డు మీద డ్రైవ్ చేసే వారు డిఫెన్స్ కండిషన్‌ను అంచనా వేసుకొని డ్రైవ్ చేయాల్సి ఉందన్నారు. రోడ్డు ప్రమాదాలపై వచ్చే నెల నుంచి అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదాన్ని చేవెళ్ల ఏసీపీ విచారణ అధికారగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన అన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

# డాక్టర్ డ్రగ్స్ దందా.. హైదరాబాద్‌లో కలకలం

**-మొదటిపేజీ తరువాయి:** కాగా.. ముగ్గురు యువకులతో కలిసి జాన్ పాల్ అనే డాక్టర్ ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు సాగిస్తున్నారు. ముషీరాబాద్‌లో ఓ ఇంట్లో ఉంటూ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నాడు. పక్కా సమాచారంతో డాక్టర్ ఇంట్లో సోదాలు జరిపిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ బృందానికి భారీగా డ్రగ్స్ లభించింది. వైద్యుడి ఇంట్లో డ్రగ్స్‌ను చూసి ఎక్సైజ్ పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అసలు విషయం ఇదీ.. కాగా.. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముగ్గురు స్నేహితులు కలసి డ్రగ్స్ దందా చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన ప్రమోద్, సందీప్, శరత్ అనే యువకులు.. బెంగుళూరు, ఢిల్లీ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి.. డాక్టర్ జాన్‌పాల్ నివాసంలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు డాక్టర్ సహకరించాడు. డాక్టర్ స్వయంగా డ్రగ్స్ వాడటంతో పాటు వాటిని అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్ టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు. డ్రగ్స్ దందాపై సమాచారం అందిన వెంటనే ఎస్టీఎఫ్ ఎస్సై బాలరాజు, కానిస్టేబుల్ విజయ్ కృష్ణ, సిబ్బంది కలిసి డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో సోదాలు నిర్వహించారని.... ఈ సోదాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడినట్లు ప్రదీప్ తెలిపారు. డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో 26.95 గ్రాముల ఓజి కుష్, 6.21 గ్రాముల ఎండిఎంఎ, 15 ఎల్ఎస్‌డి బాస్ట్స్, 1.32 గ్రాముల కొకైన్, 5.80 గ్రాముల గుమ్మస్, 0.008 గ్రాముల హాసిస్ ఆయిల్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ రూ. మూడు లక్షలు ఉంటుందని ఎస్ఐ బాలరాజు తెలిపాడు. అయితే డ్రగ్స్ తెప్పిస్తున్న ప్రమోద్, సందీప్, శరతులు ప్రస్తుతం పరారీలో ఉండగా.. వీరిపై కూడా కేసు నమోదు అయ్యింది. ఒక డాక్టర్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుకోవడంపై సిబ్బందిని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ షానవాజ్ ఖాసీం అభినందించారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం సంచలన నిర్ణయం

**-మొదటిపేజీ తరువాయి:** ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తోంది. అలా పలు దఫాలుగా నగదు చెల్లిస్తున్నాయి. అయితే కొన్ని సమయాల్లో నగదు చెల్లింపులు తీవ్ర ఆలస్యమవుతోంది. దీంతో ప్రభుత్వ వ్యవహారశైలిపై యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో కాలేజీల యాజమాన్యం రంగంలోకి దిగి బంద్ అంటూ ప్రకటనలు చేస్తున్నాయి. ఈ తరహా ఘటనలు పునరావృతం కావడంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వానికి కీలక సూచనలు చేయాలంటూ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# వ్యవసాయ రంగం అభివృద్ధి దేశ ఆర్థిక ప్రగతికి మూలం

**-మొదటిపేజీ తరువాయి:**

**వ్యవసాయ రంగం కీలక పాత్ర..**

వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పుకొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

**పప్పు ధాన్యాల ఉత్పత్తిలో తొలిస్థానంలో నిలిచాం..**

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి.

**రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశాం**

2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ధి పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు. సాగు ఖర్చు కూడా భారీగా తగ్గి, రైతుల ఆదాయం మరింత పెరుగుతుందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, డ్రోన్స్ వంటి అగ్రి టెక్నాలజీ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కెనడాలో భారీగా భారతీయు విద్యార్థుల వీసా తిరస్కరణ

**-మొదటిపేజీ తరువాయి:** అంతర్జాతీయంగా పరంగా భారతీయ విద్యార్థులకు విషత్కర పరిస్థితులు ఎదురువుతున్నాయి. ఇప్పటికే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్ లక్ష్యంగా అనేక ప్రతికూల నిర్ణయాలు తీసుకున్నారు. భారతీయులను కట్టడి చేసే ఉద్దేశ్యంతో హెచ్1బీ వీసా అనేక ఆంక్షలు విధించారు. ఒక్కసారిగా హెచ్1బీ వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచారు. అదే విధంగా యూఎస్ యూనివర్సిటీలో విదేశాలకు చెందిన విద్యార్థల అనుమతిపై అనే షరతులు విధించారు. అక్రమ వలసల నివారణ పేరుతో అనేక మందిని భారత్‌కు పంపించారు. తాజాగా కెనడాలో భారతీయ విద్యార్థి వీసాలు భారీగా తిరస్కరణకు గురయ్యాయి.కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ గణాంకాల ప్రకారం.. 2025 ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణకు గురయ్యాయి. 2023లో ఆ మొత్తం 32 శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాల సగటు రేటు 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. విదేశీ విద్యకు అమెరికా తర్వాతి స్థానంలో ఉన్న కెనడా.. గతేడాది దాదాపు 10లక్షల మంది విదేశీ విద్యార్థులకు అవకాశం కల్పించింది. వీరిలో 41శాతం భారత్ నుంచే ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, వియత్నాం దేశాలు ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక భారీ స్థాయిలో విద్యార్థి వీసాల దరఖాస్తులను కెనడా తిరస్కరించడానికి అక్కడి స్థానిక పరిస్థితులే కారణమని ఇమిగ్రేషన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నివాస కొరత, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారడం, స్థానిక ఖర్చులు విద్యార్థులు భరించగలరా? అన్న విషయాలపై ఆందోళనల నేపథ్యంలోనే కెనడా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా, కెనడాలకు ప్రత్యామ్నాయం చూస్తున్న భారతీయ విద్యార్థులు జర్మనీ వైపు మొగ్గు చూపుతున్నట్లు మరో నివేదిక వెల్లడించింది.

# సేవాభావంతో ప్రజలకు అండగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**-పటాన్‌చెరులో సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 4 తెలంగాణ పత్రిక

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఘనంగా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీలు, డివిజన్లకు చెందిన 19 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 7 లక్షల 22 వేల 500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే



మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ౹ ప్రజల అవసరాల సమయంలో సీఎం సహాయనిధి ద్వారా అందించే ఆర్థిక సాయం అనేక కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తోందని పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ఎవరూ నిరాశ చెందవద్దని అన్నారు. ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా అధికారులతో సమన్వయం చేసుకుంటూ తక్షణ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి కుటుంబం సంతోషంగా, సురక్షితంగా ఉండాలని ప్రభుత్వం కృషి చేస్తోందని, ముఖ్యంగా పేదలు, ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి ద్వారా ఉపశమనం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# బిక్కనూర్ ఆస్పత్రిలోమూలన పడ్డబాడీ ఫ్రీజర్

**- భిక్నూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో దాతృత్వం వృథా!**
**- 7 ఏళ్ల క్రితం లయన్స్ క్లబ్ అందించిన బాడీ ఫ్రీజర్ ఇప్పుడు మూలన పడి పాడైపోయింది**

భిక్నూర్, నవంబర్ 04, ( తెలంగాణ పత్రిక ప్రతినిధి )

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండలం కేంద్రంలో 2017-18 సంవత్సరంలో ఏడు సంవత్సరాల క్రితం లయన్స్ క్లబ్ భిక్నూర్ వారు, కీ,,శే,, నర్సింగ్ రావు గారి జ్ఞాపకార్థం, ఉదారంగా భిక్నూర్ ప్రభుత్వ ఆసుపత్రికి ఒక బాడీ ఫ్రీజర్‌ను దానం చేశారు. ఆ సమయంలో గ్రామ ప్రజలందరూ ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు. కానీ ఇప్పుడు ఆ ఫ్రీజర్ మూలన పడి, పనికినోచుకోకుండా పాడైపోయింది. ఆసుపత్రిలోని సిబ్బంది ప్రకారం, బాడీ ఫ్రీజర్ మొదట కొన్ని నెలల పాటు ఉపయోగించబడింది. తరువాత చిన్నపాటి



సాంకేతిక సమస్యలు రావడంతో అది నిలిపివేశారు. మరమ్మతులకు ప్రయత్నాలు చేయకపోవడంతో ఇప్పుడు అది తుప్పు పట్టి, పూర్తిగా నష్టపోయిన స్థితిలో ఉంది. గ్రామస్థులు ఈ విషయంపై విస్మయం చెంది అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. “లయన్స్ క్లబ్ వారు చేసిన దాతృత్వం వృథా కాకూడదు. ఆసుపత్రి అధికారులు తక్షణమే మరమ్మతులు చేయించాలి లేదా కొత్త ఫ్రీజర్ కోసం ప్రయత్నించాలి” అని స్థానికులు ఈ సందర్భంగా బాడీ ఫ్రీజర్ అవసర పడ్డప్పుడు, ఇతర గ్రామాల నుంచి తీసుకురావలసి వస్తుంది అని అభిప్రాయపడ్డారు,లయన్స్ క్లబ్ సభ్యులు కూడా ఈ వార్త తెలుసుకుని నిరాశ వ్యక్తం చేశారు. “మేము సామాజిక సేవలో భాగంగా ఇచ్చిన పరికరాలు వాడుకలో ఉండాలి. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం” అని క్లబ్ ప్రతినిధులు తెలిపారు,సామాజిక సేవా సంస్థల దాతృత్వాన్నిమరింత సమర్థంగా వినియోగించుకోవడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని స్థానిక ప్రజా సంఘాలు, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# మంచిర్యాలకు అరుదైన గౌరవం: టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా కత్తెరపాక రాజేశ్

**-యువ నాయకుడికి కీలక పదవిబీ సేవలకు దక్కిన గుర్తింపు.**

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 4 :

మంచిర్యాల జిల్లా, జన్నారం మండలం, కామన్ పల్లి గ్రామానికి చెందిన యువ నాయకుడు కత్తెరపాక రాజేశ్కు పార్టీలో అత్యంత కీలకమైన పదవి లభించింది. తన నిబద్ధత, పార్టీ పట్ల అంకితభావానికి దక్కిన గుర్తింపుగా, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆయనను టీపీసీసీ (తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ) ఎస్సీ (షెడ్యూల్డ్ కులాల) డిపార్ట్‌మెంట్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా నియమించింది. ఈ నియామకంతో జిల్లా కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. సన్మాన కార్యక్రమం: నాయకుల హర్షం రాష్ట్రస్థాయి పదవిలో నియమితులైన కత్తెరపాక రాజేశ్‌ను అభినందించడానికి జన్నారం మండల కేంద్రంలో ఘనమైన సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండలంలోని ముఖ్య నాయకులు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చి రాజేశ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండల నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ పదవి ద్వారా రాజేశ్ గారు జిల్లా సమస్యలను రాష్ట్రస్థాయికి తీసుకెళ్లేందుకు మరింత



అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. “నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే రాజేశ్ గారికి ఈ గౌరవం దక్కడం మా అందరికీ గర్వకారణం” అని వారు కొనియాడారు. స్వీట్లు పంచుకున్న ప్రముఖులు ?రాజేశ్ నియామకం గురించి తెలుసుకున్న పలువురు ప్రముఖులు, యువత ఆయనకు తమ అభినందనలు తెలియజేశారు. బాలాజీ ఆస్పటల్ ఓనర్ కాల్వ రవి ప్రత్యేకంగా వచ్చి రాజేశ్‌ను అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో యువ నాయకులు మరియు యూత్ సభ్యులు – మగ్గిడి తిరుపతి, బత్తుల ప్రకాష్, తీగల శ్రీనివాస్, గోపాల్, బాదవత్ శ్రీనివాస్, రంజిత్, కమలాకర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. వారంతా కలిసి రాజేశ్‌కు స్వీట్లు తినిపించి, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. 'ఎస్సీల హక్కుల కోసం పోరాడుతా' – కత్తెరపాక రాజేశ్ తన నియామకం పట్ల సంతోషం వ్యక్తం చేసిన కత్తెరపాక రాజేశ్, కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యంగా ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవి తనకు మరింత బాధ్యతను పెంచిందని ఆయన పేర్కొన్నారు. ”నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయను. రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా, నా దృష్టి ప్రధానంగా మండలంలో ప్రజల సమస్యలపై, ముఖ్యంగా షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) సమస్యలపై ఉంటుంది. ఎస్సీలకు జరిగే అన్యాయంపై, వారి హక్కుల పరిరక్షణ కోసం శక్తివంచన లేకుండా పోరాడతాను. ప్రజలకు అండగా ఉండి, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తాను” అని ఆయన నాయకులకు, యువతకు భరోసా ఇచ్చారు. రాజేశ్ నియామకం యువతలో, ముఖ్యంగా ఎస్సీ వర్గాల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఆయన నాయకత్వంలో మంచిర్యాల జిల్లాలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం ఖాయం : మందలపు సాయిబాబుచౌదరి

కూకట్‌పల్లి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)

నగరంలోని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరుతూ కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు బస్తీలు, కాలనీల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కుసుమకుమార్, కూకట్ పల్లి నియోజకవర్గం పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి, యువ నాయకులు కాజా నవీన్, గాదె శివచౌదరి, రంగారావు ప్రభృతులు



ఇంటింటికి వెళ్లి కరపత్రాలతో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులతో కలసి కేపీహెచ్‌బీ కాలనీ 114 డివిజన్ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబు చౌదరి మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటర్లు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. యువకుడైన నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యపడుతుందని ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని తెలిపారు. బండి రమేష్ సారధ్యంలో జూబ్లీహిల్స్ లోని బస్తీలు, కాలనీల్లో విస్తృతంగా ప్రచారం కొనసాగిస్తున్నట్లు సాయిబాబు చౌదరి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దసంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న 8800 కోట్ల స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి

**-పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి జగ జంపుల తిరుపతి**

వాంకిడి/ అసిఫాబాద్, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):-

జిల్లా కేంద్రంలోని జనకాపూర్ లో బుధవారం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి మాట్లాడుతూ, గత భా రాసా ప్రభుత్వం నుంచి ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వానికి మారినా, డిగ్రీ మరియు పీజీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు సుమారు ?8800 కోట్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.విద్యార్థులు సర్టిఫికెట్లు పొందడంలో తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రైవేట్ కళాశాల యజమాన్యాలతో చర్చల పేరుతో కాలయాపన చేస్తోందని ఆయన విమర్శించారు. టోకెన్లు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న ప్రభుత్వం, బడ్జెట్ విడుదలలో నిర్లక్ష్యం చూపుతోందని అన్నారు. మరోవైపు, అందాల పోటీలు వంటి కార్యక్రమాలకు వందల కోట్ల రూపాయలు వెచ్చించే ప్రభుత్వం, విద్యార్థుల బకాయిల కోసం మాత్రం నిధులు లేవని చెప్పడం సిగ్గుచేటు అని అన్నారు. పిడిఎస్యు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఈ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల యజమాన్యాలు చేపట్టిన నిరవధిక బంద్‌కు పిడిఎస్ యు సంపూర్ణ మద్దతు తెలిపింది. బకాయిలు వెంటనే విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి పెందూర్ నితిన్, జిల్లా నాయకులు జాడి వంశీ, పట్టణ నాయకులు షేక్ సమీర్, దుర్గం లక్ష్మణ్, జగజంపుల తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ భవన్ వద్ద రోడ్డుపై నిలిచిన వర్షపు నీరు.



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 4

హనుమకొండ జిల్లా కేంద్రంలో ఉదయం కురిసిన వర్షానికి తిరుమల బార్ నుంచి అంబేడ్కర్ భవన్ వరకు రోడ్డుపైనే వర్షపు నీరు నిలిచింది. రోడ్డుపై నీరు నిలవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి, రోడ్లపై వరద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే వరద ముంపునకు శాశ్వత పరిష్కారం చూపాలని నగరవాసులు కోరుతున్నారు.

# పీఎఫ్ వివరాలు కార్మికుల హక్కు ఏఐటీయూసీ డిమాండ్

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 4:



నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల పిఎఫ్ జమ వివరాలు తెలపాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అసిస్టెంట్ కమిషనర్ శ్యామ్ సుందర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మున్సిపల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఏసు రత్నం మాట్లాడుతూ ౹ గతంలో గ్రామపంచాయితీ స్థాయిలో పిఎఫ్ పాసుబుక్కులు ఇచ్చేవారని, వాటిలో జమ వివరాలు స్పష్టంగా ఉండేవని గుర్తు చేశారు. ప్రస్తుతం వ్యవస్థ ఆన్లైన్ అయిన తర్వాత కార్మికులు తమ పిఎఫ్ వివరాలు తెలుసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి మూడు నెలలకొకసారి పిఎఫ్ వివరాలను మున్సిపల్ నోటీసు బోర్డు పై ఉంచి పారదర్శకత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్, యాదయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో ఐక్యతను పెంచేందుకు సదర్ ఉత్సవాలు దోహదం : కుమార్ యాదవ్

కూకట్‌పల్లి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)



ప్రజల మధ్య స్నేహభావాన్ని, ఐక్యతను మరింత పెంపొందించేందుకు సదర్ ఉత్సవాలు ఎంతగానో దోహదపడతాయని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. జగద్గిరిగుట్ట బస్టాండ్ చౌరస్తాలో బిజెపి నాయకులు, సదర్ ఉత్సవ కమిటీ చైర్మన్ శేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ సమ్మేళన కార్యక్రమానికి కుమార్ యాదవ్ హాజరై మాట్లాడుతూ, సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా ఏటా వైభవంగా సదర్ ఉత్సవాలను కలిసి మెలిసి ఐకమత్యంగా జరుపుకోవడం శుభ పరిణామమన్నారు. వేడుకలను ఘనంగా నిర్వహించిన ఉత్సవ కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డినగర్ కంటెస్టెండ్ అధ్యక్షులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి, పెద్దసంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.ద

# బోధన్ పట్టణం లో బీ ఎస్ పి పార్టీ లో భారీగా చేరికలు

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 4.



బహుజన సమాజ్ పార్టీ బోధన్ పట్టణ అధ్యక్షులు షేక్ మహ్మద్ ఆధ్వర్యంలో బోధన్ పట్టణం లోని ఆటో యూనియన్ అధ్యక్షులు వికార్ గారు మరియు వివిధ వార్డ్ లకు చెందిన మైనారిటీ, బీసీ, ఎస్సి కి చెందిన సుమారు 30 మంది నాయకులు నేడు బిఎస్పీ పార్టీ లో చేరడం జరిగింది. పార్టీ లో చేరిన వారికీ బీ ఎస్ పి స్టేట్ లీడర్ నీరడి ఈశ్వర్, జిల్లా అధ్యక్షులు సింగడే పాండు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. బీ ఎస్ పి పార్టీ ఎస్సీ , ఎస్టీ , బీసీ, మైనారిటీ ల హక్కుల కోసం చేస్తున్నటువంటి కార్యక్రమల పట్ల ఆకార్షితులై పార్టీ లో చేరినట్లు తెలిపారు. ఈ చేరిక కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి సిరివెసు సంతోష్, బోధన్ అసెంబ్లీ అధ్యక్షులు దాడి రమేష్,బోధన్ అసెంబ్లీ ఇంచార్జ్ నీరడి రవి, బాన్స్వాడ అసెంబ్లీ ఇంచార్జి శ్యామ్, సాలూర అధ్యక్షులు జ్ఞానేశ్వర్, బీ ఎస్ పి సీనియర్ నేతలు బాగారే గంగాధర్, సుభాష్, గౌతమ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి: ఐటీడీఏ పీవో

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 4



ఉమ్మడి వరంగల్ జిల్లాలోని గిరిజన మహిళలు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏటూరునాగారం ఐటీడీఏ పీవో చిత్రమిశ్రా కోరారు. ఆర్ఎస్ఈటీఐ, టీటీడీసీ ఆధ్వర్యంలో హసన్పర్తిలో కుట్టుమిషన్, బ్యూటీషన్ కోర్సుల్లో 30 రోజుల శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కనీస విద్యార్హత 10వ తరగతి, 18-45 ఏళ్లలోపు, ఆధార్, తెల్లరేషన్ కార్డు కలిగి ఉండాలన్నారు. ఈ నెల 20లోపు ఐటీడీఏ కార్యాలయంలో వివరాలు సమర్పించాలన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు గణ్ముకుల మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక..



వీణవంక ప్రతినిధి, నవంబర్ 4 ( తెలంగాణ పత్రిక).

వీణవంక గణ్ముకుల మోడల్ స్కూల్ విద్యార్థినులు, హుజురాబాద్ బాయ్స్ హైస్కూల్ లో నిర్వహించిన ఎస్ జి ఎఫ్ ఉమ్మడి జిల్లా స్థాయి సెపక్ తక్రా పోటీలో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు అండర్ 14విభాగంలో శ్రీచందన అండర్ 17విభాగంలో హర్షిక, ఎంపికైనట్లు ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ వేణుగోపాల్ తెలియజేశారు.అదే విధంగా త్వరలో మహబూబాబాద్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడా పోటీలో పాల్గొంటారని తెలియజేశారు, క్రీడాకారులని పాఠశాల ప్రిన్సిపాల్ మోయిజ్ బేగ్, వ్యాయామ ఉపాధ్యాయుడు షాబీర్ పాషా, సెపక్ తక్రా కన్వీనర్ కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

## కోదండరామ స్వామి సేవా సమితిఆధ్వర్యంలో నేడు వస్త్రదానం

మునగాల - ప్రతినిధి, నవంబర్ 4, తెలంగాణ పత్రిక

మునగాల మండలం నరసింహపురం గ్రామంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా జరిగే శ్రీ కోదండరామస్వామి తిరు కళ్యాణం సందర్భంగా 'కోదండరామ స్వామి సేవా సమితి' ఆధ్వర్యంలో సమితి వార్షికోత్సవం సందర్భంగా నరసింహపురం గ్రామంతో పాటు చుట్టుపక్కల ఉన్న వివిధ గ్రామాల నిరుపేద కుటుంబాలకు చెందిన వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు దాతల సహకారంతో ఉచిత వస్త్రధాన కార్యక్రమాన్ని ఏర్పాట్లు చేసినట్ల సేవాసమితి అధ్యక్షులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ ఇట్టి కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులను ఇప్పటికే గుర్తించిన సభ్యులకు మాత్రమే ఉచిత వస్త్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. కార్యక్రమానికి జిల్లా అధికారులను, సినీ ప్రముఖులను ఆహ్వానించినట్లు సత్యనారాయణ తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ పత్రిక రేగోడు అక్టోబర్ 4:

రేగోడు మండలంలో 20 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దిగంబరావు మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు 20 మంది లబ్దారులకు 7 లక్షల 27, 500 రూపాయల చెక్కులను 20 మంది లబ్ధిదారులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు మున్నూరు కిషన్, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటు బాయ్, నాయకులు దేవేందర్, రామా గౌడ్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మొదటి సొసైటీ అధ్యక్షుడు గంగాధర్ గౌడ్ పై రక్షణ నిలయంలో ఫిర్యాదు.

తెలంగాణ దినపత్రిక : నవంబర్ 4.





బోధన్ పటానికి చెందిన అమృత సాయి గౌడ్ అనే వ్యక్తి రెండవ సొసైటీ ఏర్పాటు సంబంధించిన పలు విషయాలపై రెండవ సొసైటీ ఏర్పాటుకు లీజుకు ఇచ్చిన ఈత చెట్లను తిరిగి తీసుకోవాలని గంగాధర్ గౌడ్, సాయి గౌడ్ పై ఒత్తిడి తేవడంతో వివిధ విభేదాల ఏర్పడడం వలన సాయి గాడు రెవెన్యూ పోలీస్ అధికారులకు ఫిర్యాదులు చేశారు. రెండవ సొసైటీ ఏర్పడుటకు గంగాధర్ గాడు అడ్డుపడుతు టంకం కలిగిస్తూ ఉన్నాడని రెండవ సొసైటీలో ఉన్న గీత కార్మికుల ఉపాధి పై దెబ్బతీయాలని భావనతో రెండవ సొసైటీ ఏర్పాటుకు ప్రభుత్వం లైసెన్స్ ఇవ్వకుండా అడ్డుపడుతూ పలు రకాలుగా సమస్యలు కలిగిస్తున్నాడని గంగాధర్ గౌడ్ పై మంగళవారం రోజున సాయి గౌడ్ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది.

## ప్రతి పేదోడికి నాణ్యమైన ఉచిత బియ్యం పారదర్శకంగా అందాలి

-తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

నర్సాపూర్ ప్రతినిధి. నవంబర్ 4తెలంగాణ దినపత్రిక






నర్సాపూర్ పట్టణంలో సరసమైన ధరల దుకాణం పరిశీలన అనంతరం, నర్సాపూర్ పట్టణంలోని MLS పాయింట్ రెడ్డిపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రం,ప్రాథమిక పాఠశాల,ఉన్నత పాఠశాల ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. రెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ఉన్నత పాఠశాలలో మధ్యన భోజనంలో నాణ్యత సరిగా లేదని నిర్వాహకులకు నోటీసులు ఇచ్చి సంజాయిషి ఇవ్వాలని డి ,ఈ,ఓ ను ఆదేశించారు. భద్రత, నాణ్యత, ప్రారంభ నిల్వలు, ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను వారు పరిశీలించారు MLS పాయింట్ వద్ద, రేషన్ డీలర్లకు న్యాయం జరిగేలా చూసుకోవడానికి రేషన్ బియ్యాన్ని బ్యాగుల లెక్కింపు ఆధారంగా కాకుండా ఖచ్చితమైన బరువు ఆధారంగా పంపిణీ చేయాలని ఆయన నొక్కి చెప్పారు. ప్రతి పేదోడి కడుపు నింపాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేస్తుందని దాన్ని క్షేత్రస్థాయిలో ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సరఫరా చేసే విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు వివరించారు. ప్రతి పేదోడికి రేషన్ బియ్యం అందాలి బియ్యం నాణ్యత బియ్యం సరఫరా రేషన్ కార్డుల వివరాలు తెలుసుకున్నారు. ప్రతి రేషన్ షాప్ లో వస్తువుల నిల్వ, పంపిణీ నమోదు పద్ధతులు, కార్డుదారులకు సరైన విధంగా సరుకులు అందిస్తున్నారా అన్న అంశాలను పరిశీలించారు. MLS పాయింట్లు లో రేషన్ బియ్యం, డీలర్లు ప్రవర్తన, లబ్దిదారులకు పంపిణీ చట్టబద్ధత అంశాల్లో తనిఖీలు నిర్వహించారు .అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు పోషకాహారం, అభివృద్ధి సేవలు, నాణ్యత ప్రమాణాలు, పరిశీలించారు .ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజన కార్యక్రమం, విద్యా వసతులు, పిల్లల హాజరు, ఏర్పాటు, నిర్వహణను తనిఖీ చేసి ప్రత్యక్షంగా అధికారులకు సూచనలు చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా నడిపించాలి, లబ్ధిదారులకు పూర్తిగా వర్తింపజేయాలన్నారు. పిల్లలకు మధ్యాహ్న భోజన క్రమంగా, నాణ్యతతో అందించాలి.జిల్లా అధికారులతో పాటు సంబంధిత శాఖల సమన్వయం ఉండేలా సూచనలు ఇచ్చారు. ఫుడ్ కమిషన్ చైర్మన్,సభ్యుల వెంట డి ఈ ఓ రాధకిషన్, బి డబ్ల్యు ఓ హేమ భార్గవి, సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు,తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## గత పది సంవత్సరాలలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిందని

-ఈసారి కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తామని

-మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి

-గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ దూకుడు

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,04 (తెలంగాణ పత్రిక):





జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ దూకుడు పెంచింది. ఈ మేరకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సతీమణి ప్రణీత తో కలిసి ఎర్రగడ్డ డివిజన్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్, మెదక్ డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిలుముల సుహాసిని రెడ్డి మాట్లాడుతూ గడచిన పది ఏళ్లుగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి దిశగా వెనుకబడిపోయిందని, ఈసారి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి అభివృద్ధి పథంలో నడిపించాలని, ప్రతి ఒక్కరూ చేతి గుర్తు మీద ఓటు వేసి నవీన్ యాదవ్ గారిని గెలిపించాలని సుహాసిని రెడ్డి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పది సంవత్సరాల కృషి మూలంగానే పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు

-అతి త్వరలో శాశ్వత ప్రాతిపాదికన పాలిటెక్నిక్ కళాశాల భవనం

-పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 4 తెలంగాణ పత్రిక






సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పటాన్చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పటాన్చెరు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యార్థుల ఫ్రెషర్స్ పార్టీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, దిశా నిర్దేశం చేసిన పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి. ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరుందిన పటాన్చెరులో మెరుగైన ఉపాధి అవకాశాల కోసం పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని గత 12 సంవత్సరాలుగా కృషి చేయడం మూలంగానే నేడు కళాశాల ఏర్పాటు అయ్యిందని తెలిపారు. నూతనంగా ఏర్పాటైన కళాశాలలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఫర్నిచర్, కంప్యూటర్ ల్యాబ్ తో పాటు సరిపడా సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. కళాశాలకు శాశ్వత ప్రతిపాదికన భవనం ఏర్పాటు చేసేందుకు తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం పరిధిలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించబోతున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఇంజనీరింగ్ కళాశాల సైతం ఏర్పాటు చేసేలా భవనాన్ని నిర్మించబోతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా లక్ష్యసిద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. మాదక ద్రవ్యాలు, బెట్టింగ్, తదితర సామాజిక రుగ్మతలను తరిమికొట్టడంలో విద్యార్థులు కీలక భూమిక పోషించాలని కోరారు. హాజరైన డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ విజయ కుమార్, పిఎస్ఎస్ ట్రస్ట్ ప్రతినిధి శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నాగరాజు, బాబా వలి, వెంకటేష్, భోజయ్య, అశోక్, రాజు, షకీల్, రామిశెట్టి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు - మాజీ ఎంపీ నామ



-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

(తెలంగాణ పత్రిక నవంబర్ 4 ఉమ్మడి ఖమ్మం బ్యూరో)



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో వెంగళరావు డివిజన్ ఎన్నికల ఇన్చార్జి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ తో కలిసి బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విస్తృతంగా పర్యటించారు. అందరికీ ఆత్మీయుడిగా మెలుగుతూ సేవలందించిన స్వర్గీయ మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతమ్మ విజయాన్ని ఆకాంక్షిస్తూ వెంగళరావు డివిజన్లో ప్రచారం నిర్వహించారు. "సునీతమ్మ గెలుపుతోనే మాగంటి గోపీనాథ్ కి నిజమైన నివాళులు," అని నామ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా వెంగళరావు డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు కార్యాలయంలో మాజీ ఎంపీ నామ, ఎంఎల్సీ తాతా మధుసూదన్, ఎమ్మెల్యే డా. సంజయ్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఉప ఎన్నికల ప్రచార వ్యూహాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్కు మద్దతు కూడగడుతూ పలువరు ప్రముఖులను కలిశారు. గోపీనాథ్ ప్రజల మధ్య కలిసిపోయి పనిచేసిన నాయకుడని, ఆయన సేవా విలువలను సునీతమ్మ ముందుకు తీసుకెళ్తున్నందుకు ప్రజలు ఆశీర్వాదాలు అందించాలని నామ కోరారు. బిఆర్ఎస్ అభ్యర్థి భారీ మెజార్టీతో గెలుపొందేలా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రచారం మరింత ముమ్మరం చేయాలని సూచించారు. ఈ ఉప ఎన్నికలో ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉందని, సునీతమ్మ గెలుపు తథ్యమని నామ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నేతలు తాళ్లూరి జీవన్ కుమార్, బెల్లం వేణుగోపాల్, వెంగళరావు డివిజన్ సొసైటీ మాజీ అధ్యక్షులు కేతినేని రామారావు, మంచిరెడ్డి బంటి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదిలాబాద్ జిల్లాలో మొట్ట మొదటిసారిగా “పోలీస్ అక్క” కార్యక్రమానికి శ్రీకారం

**-ప్రతి పోలీస్ స్టేషన్కు ప్రత్యేకంగా మహిళా కానిస్టేబుల్ చే “పోలీస్ అక్క” పాఠశాలలో, కళాశాలలో కార్యక్రమం నిర్వహణ.**
**-మహిళల పట్ల జరుగు నేరాలు, విద్యార్థినిలకు గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా లలో జరుగు నేరాలపై, ఫోక్సో చట్టము లపై -అవగాహనలు కల్పించడమే లక్ష్యం.**
**-250 మంది విద్యార్థులచే బాలికల సాంఘిక సంక్షేమ పాఠశాల నందు కార్యక్రమం ప్రారంభం.**
**-పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థినిలు.**
**-జిల్లాలో షీ టీం తో సంయుక్తంగా పోలీసు అక్క కార్యక్రమం కొనసాగింపు**

నవంబర్ 4 తెలంగాణ పత్రిక

విద్యార్థినిలు ధైర్యంగా తమ తోబుట్టువుతో సంభాషించేలా పోలీసు అక్క నిర్వహించే సిబ్బందికి ప్రత్యేక శిక్షణ అందజేత ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్లిమంగళవారం ఉదయం స్థానిక సాంఘిక సంక్షేమ కళాశాల మరియు పాఠశాల నందు 250 మంది విద్యార్థినిల సమక్షంలో జిల్లాలో మొట్టమొదటిసారిగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ చేతుల మీదుగా పోలీస్ అక్క అనే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించడం జరిగింది. పాఠశాల విద్యార్థులకు జిల్లా పోలీస్ వ్యవస్థ మరింత చెరువు కావడానికి జిల్లా ఎస్పీ ఆదిలాబాద్ జిల్లాలోని మొట్టమొదటిసారిగా పోలీస్ అక్క పేరుతో ప్రతి పోలీస్ స్టేషన్ కు చెందిన ఒక మహిళ పోలీసు కానిస్టేబుల్ చే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, మహిళల పట్ల విద్యార్థినుల పట్ల జరిగే నేరాలపై అవగాహనను కల్పించనున్నారు. పాఠశాల బాలురకు, బాలికల పట్ల ప్రవర్తించవలసిన తీరును వివరించనన్నారు. జిల్లాలోని ప్రతి ఒక్క పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పోలీస్ స్టేషన్ కు సంబంధించినటువంటి మహిళా పోలీసు వారానికి రెండు,మూడు రోజులు పలు పాఠశాలలను




సందర్శించి వారితో సమావేశం నిర్వహించి వారికి అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు, అదేవిధంగా గ్రామాలను సైతం సందర్శిస్తూ మహిళలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ముఖ్యంగా జిల్లాలో మొట్టమొదటిసారిగా ప్రారంభించిన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యార్థుల తమ జీవితంలో వారి పట్ల జరిగిన అన్యాయాలను అఘాయిత్యాలను ధైర్యంగా జిల్లా పోలీసుల కు సమాచారం అందించాలని వారిలో ధైర్యసాహసాలను పెంపొందించడానికి తమ వంతు ప్రయత్నం గా ఈ కార్యక్రమం కొనసాగన ఉందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యార్థులకు జరిగిన అన్యాయాలు మరుగున పడకుండా ఇతరులకు అదే రీతిలో అన్యాయాలు జరగకుండా అడ్డుకోవడానికి జిల్లా పోలీసు యంత్రాంగం పోలీసు అక్క పేరుతో విద్యార్థులకు దగ్గరై ఈవ్ టీజింగ్, గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్ లపై, రోడ్లపై ఆకతాయిల వేధింపులపై, బాల్యవివాహాలపై, సోషల్ మీడియా వేధింపులపై, ఫేక్ సోషల్ మీడియా ద్వారా విద్యార్థులకు ఇబ్బందులు కలిగించడం, ప్రేమ పేరుతో వేధింపులు, ఫోటోలను వీడియోలను తీసుకొని వాటి ద్వారా బ్లాక్మెయిలింగ్కు పాల్పడడం లాంటి వాటిని ధైర్యంగా జిల్లా పోలీసుల దృష్టికి తీసుకురావాలని వారి పేర్లను బయటకు రాకుండా సరైన న్యాయం చేసే దిశగా జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు




అందిస్తుందని హామీ ఇచ్చారు. అదేవిధంగా విద్యార్థినిలకు జీవితంలో ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా చేయవలసిన కృషి పట్ల అదేవిధంగా విజయానికి కావలసినటువంటి పట్టుదల, క్రమశిక్షణ సమయపాలన ఇలాంటి అంశాలపై వివరణ, ముఖ్యంగా మహిళలు తమ రక్షణకై తమ భద్రతకై తీసుకోవాల్సిన అంశాలు వివరించనన్నారు. విద్యార్థులు ఎలాంటి అత్యవసర సమయంలోనైనా జిల్లా షీ టీం బృందాలను లేదా డయల్ 100 ద్వారా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించవచ్చని తెలిపారు. షీ టీం కు సంప్రదించాలంటే 8712659953 నెంబర్ కు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు. పోలీస్ స్టేషన్కు రాకుండా కేవలం సమాచారం ద్వారా తమ సమస్యలను పరిష్కరించే దిశగా పోలీసులు సరికొత్త నూతన విధానాలను అవలంబిస్తున్నట్లు మహిళలకు విద్యార్థులకు పూర్తి సహాయం అందిస్తూ జిల్లా పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉట్నూర్ కాజల్ సింగ్ ఐపీఎస్, డి.ఎస్.పి ఆదిలాబాద్ ఎల్ జీవన్ రెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ లలిత కుమారి, పట్టణ సిఐలు కర్ర స్వామి, బి సునీల్ కుమార్, కే ప్రభాకర్, కె నాగరాజు, ప్రణయ్ కుమార్, ప్రేమ్ కుమార్, అంజమ్మ, పోలీసు అక్క కార్యక్రమం విమెన్ కానిస్టేబుల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యుడు ఇంట్లో భారీగా పట్టుబడిన డ్రగ్స్

**-డాక్టర్ అరెస్ట్,.. మరో ముగ్గురుపై కేసు నమోదు..**
**-సోదాల్లో రూ.3 లక్షల విలువైన డ్రగ్స్ పట్టివేత..**
**-డాక్టర్ నివాసం అడ్డాగా మార్చుకుని డ్రగ్స్ దందా.**
**-ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పిస్తున్న ముఠా..**

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 04:

ముషీరాబాద్ లో ఓ డాక్టర్ డ్రగ్స్ దందా బయటపడింది.పది మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి రోగులకు వైద్య వృత్తితో ప్రాణం పోయాల్సిన వైద్యుడే ప్రాణాంతకమైన డ్రగ్స్ కు బానిస అయ్యాడు. డ్రగ్స్ కొనాలంటే తనకు తగినంత డబ్బు లేదని ముగ్గురు స్నేహితులు చేసే డ్రగ్స్ వ్యాపారం లో పాలుపంచుకున్నాడు.ఢిల్లీ, బెంగళూరు నుంచి దిగుమతి చేసుకున్న డ్రగ్స్ను తన ఇంట్లో పెట్టుకుని అమ్మకాలు సాగిస్తూ ఎక్సైజ్ ఎస్టిఎఫ్ బీ టీం కు జాన్ పాల్ అనే పీజీ డాక్టర్ పీజీ చదువుతున్న డాక్టర్ పట్టుబడ్డాడు.ముషీరాబాద్ లో ఒక ఇంట్లో అద్దెకు ఉంటూ డ్రగ్ సమ్మకాలు జరుపుతున్న జాన్ పాల్ ను ఎస్టిఎఫ్ బీ టీం పట్టుకున్నారు.వైద్యుడు ఇంట్లో తనిఖీలు చేస్తున్న తరుణంలో అతని ఇంట్లో లభించిన డ్రగ్సును చూసి ఆశ్చర్య పోవాల్సిన పరిస్థితి ఎస్ టి ఎఫ్ టీముకు చోటు చేసుకుంది. హైదరాబాద్ కు చెందినటువంటి ప్రమోద్,సందీప్, శరత్ అనే



ముగ్గురు స్నేహితులు బెంగుళూరు ఢిల్లీ నుంచి డ్రగ్స్ ను తెప్పిస్తారు.వచ్చిన డ్రగ్స్ ను డాక్టర్ జాన్ పాల్ నివాసం ఉంటున్న అద్దె ఇంట్లో పెట్టి అమ్మకాలు సాగిస్తూ ఉంటారు.ముగ్గురు చెప్పిన వారికి జాన్ పాల్ నివాసం ఉంటున్న అద్దె ఇంట్లో పెట్టి అమ్మకాలు సాగిస్తూ ఉంటారు.ముగ్గురు చెప్పిన వారికి డ్రగ్స్ అమ్మకాలు జరుపుతూ వచ్చిన డబ్బును వారికి ఇస్తూ ఉంటాడు.ఈ అమ్మకాలు జరిపినందుకు తన వద్ద ఉన్న డ్రగ్స్ ను తాను ఉచితంగా వాడుకుంటూ డాక్టర్ జాన్ పాల్ అమ్మకాలు జరుపుతూ చేసి పెడుతున్నట్లు డాక్టర్ జాన్ పాల్ అమ్మకాలు జరుపు తున్నట్లు ఎస్టిఎఫ్ టీం లీడర్ ప్రదీప్ రావు తెలిపారు. ఈ సమాచారం అందుకున్న ఎస్టీఎఫ్ ఎస్సై బాలరాజు,కానిస్టేబుల్ విజయ్ కృష్ణ సిబ్బందులు కలిసి డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో సోదాల




నిర్వహించారు.

**ఈ సోదాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి....**

డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో 26.95 గ్రాముల ఓజి కుష్,6.21 గ్రాముల ఎండిఎం ఎ, 15 ఎల్ ఎస్ డి బాస్ట్స్, 1.32 గ్రాముల కొకైన్,5.80 గ్రాముల గుమ్మస్,0.008 గ్రాముల హాసిస్ఆయిల్ ను స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న ఈ డ్రగ్స్ విలువ మూడు లక్షలు రూపాయలు విలువ ఉంటుందని ఎస్ఐ బాలరాజు తెలిపారు. డ్రగ్స్ తెప్పిస్తున్న ప్రమోద్,సందీప్,శరతులు పరారీలో ఉన్నట్లు తెలిపారు.వీరిపై కూడా కేసు నమోదు చేశారు.ఒక డాక్టర్ వద్ద ఇంత పెద్ద మొత్తంలో డ్రగ్స్ పట్టుకోవడం తో ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ షాన్వాజ్ ఖాసీం అభినందించారు...

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిజెపి ఘనవిజయం సాధిస్తుంది

**- 6 అబద్ధాలు 66 మోసాలు కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది.**
**- ఓటర్ మహాశయులకు తెలియజేస్తాం రవికుమార్ యాదవ్, గంగాధర్ రెడ్డి.**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 4.

షేక్ పేట్ డివిజన్,అంబేద్కర్ నగర్, లక్ష్మీ నగర్ కాలనీ లలో నిర్వహించిన గడప గడపకు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి , బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు షేక్ పేట్ డివిజన్ , అంబేద్కర్ నగర్, లక్ష్మీ నగర్ కాలనీలలో నిర్వహించిన ఇంటింటి ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి, బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యమని, పేద



ప్రజలకు ఒక్క డబుల్ బెడ్రూం ఇళ్లు కూడా కేటాయించింది లేదని ,6 అబద్ధాలు , 66 మోసాలు తో గద్దెనెక్కిన ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి కొన్నిటిని కూడా సరిగా అమలు చేయలేక చేతులెత్తేసిన ఏకైక ప్రభుత్వమని,మహిళలకు పెళ్లికి రూ.లక్ష రూపాయిల డబ్బు, తులం బంగారం, నెలకు 2500 ఊసే ఎత్తడం లేదన్నారు, విద్యార్థులకు , యువతకు, 5 లక్షల విద్య భరోసా కార్డ్ , ప్రతి విద్యార్థినీకి స్కూటీ, 4 వేల నిరుద్యోగ భృతి హామీలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు, జాబ్ క్యాలెండర్ తో రూ.2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తా అన్నారు ఇంతవరకు ఎన్ని చేశారని నిలదీశారు, రోడ్ల విస్తరణ , డ్రైనేజ్ లైన్ల గురించి పట్టించుకునే నాధుడే లేదని అధికారులు , అధికార పార్టీ నాయకులు 2 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నిద్రావస్థ నుండి ఇంకా బయటకి రాలేదని మండి పడ్డారు, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే రాబోయే ఉపఎన్నికల్లో కమలం పువ్వు గుర్తు పై ఓటు వేసి బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు, ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ గౌడ్ , రాఘవేంద్ర రావు, వసంత్ యాదవ్, వరలక్ష్మీ, పద్మ, నరేష్ ముదిరాజ్, శ్యామ్, మేరీ, దయాకర్ , రాజేష్ గౌడ్ ,మరియు కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గౌడ కులస్తుల సర్వసభ్య సమావేశం

**- నియోజకవర్గ అధ్యక్షులు ఆకుల అంజి గౌడ్**

ముధోల్:04నవంబర్(తెలంగాణ పత్రిక)




మండల కేంద్రమైన ముధోల్ లో గౌడ కులస్తుల సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మోకు దెబ్బ జాతీయ అధ్యక్షులు అమరవేణి నర్సాగౌడ్ హాజరు కానున్నట్లు నియోజకవర్గ అధ్యక్షులు ఆకుల అంజి గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇటీవల భైంసా పట్టణంలోని గౌడ సంఘ భవనంలో జిల్లా గౌడ సంఘం అధ్యక్ష ఎన్నికలను నిర్వహించారు. జిల్లా అధ్యక్షులుగా చేపూరి కనక గౌడ్, కార్యనిర్వాక అధ్యక్షులుగా ముష్కం అశోక్ గౌడ్, రాష్ట్ర కోశాధికారిగా గర్గుల మురళి గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నుకున్న సభ్యులను బుధవారం ముధోల్ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గౌడ కుల సంఘం సభ్యులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కారు భారీ జోరు

**-కారు గుర్తుకు ఓటు అభివృద్ధికి ఓటు**

శేర్లింగంపల్లి నియోజకవర్గం తెలంగాణ పత్రిక నవంబర్ 4.



జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా, బీఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి రాష్ట్ర నాయకుడు మరబోయిన రవి యాదవ్ ఎర్రగడ్డ డివిజన్ సుల్తాన్నగర్ ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి పాదయాత్ర నిర్వహించారు.ఎర్రగడ్డ డివిజన్ ఇన్ఛార్జ్ ఎమ్మెల్యే మాధవరాం కృష్ణారావు ఆదేశాల మేరకు, ప్రజలకు కారు గుర్తుకే ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తూ బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం రవి యాదవ్ విస్తృతంగా ప్రచారం చేపట్టారు.ప్రజల నుంచి ఈ ప్రచారానికి విశేష స్పందన లభించింది. సుల్తాన్నగర్ వీధులు “కారు గుర్తుకు ఓటు – అభివృద్ధికి ఓటు” నినాదాలతో మార్మోగాయి.

# రహదారిపై బైఠాయించిన మొక్కజొన్న రైతులు



మల్లాపూర్ నవంబర్ 04 (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందర ప్రధాన రహదారిపై మొక్కజొన్న రైతులు రోడ్డుపై బైఠాయించారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తేమశాతం చూడడం లేదని మొక్కజొన్నలు తూకం కూడ ఆలస్యంగా చేపడుతున్నారని రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారిని లావణ్య రోడ్డుపై బైఠాయించిన రైతుల వద్దకు వచ్చి తేమ శాతాన్ని పరిశీలించి 14 తేమశాతం వచ్చిన మొక్కజొన్నలు సీరియల్ ప్రకారము తూకం వేస్తారని అన్నారు. రైతులు మాత్రం 15 రోజుల కిందట తెచ్చిన మొక్కజొన్నలు కూడా కాంటలు పూర్తి చేస్తాలేరని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాల నిర్వహకులు హమాలీలను తెప్పించి మొక్కజొన్నలు తూకం వేయాలన్నారు.

# శ్రీ నాగ యక్ష యక్షిణి రేణుక మాత ఆలయ 13వ. వార్షికోత్సవము ఘనంగా నిర్వాణ.



తెలంగాణ దిన పత్రిక : నవంబర్ 4.

బోధన్ పట్టణంలోని తట్టికోట్ గల్లి శ్రీ నాగ యక్ష యక్షిణి రేణుక మాత ఆలయ 13వ వార్షిక ఉత్సవం కార్తీక మాసంలో 33 వార్డ్ ప్రజలు మంగళవారం రోజున ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి ఉదయమున ప్రత్యేక పూజ పునస్కారాలు, అభిషేకము, హారతి, కార్యక్రమం నిర్వహించి భక్తులు నైవేద్యము ప్రసాదాలు సమర్పించారు. పూజా కార్యక్రమం తనంతరము మధ్యాహ్నం భక్తులకు అమ్మవారి ప్రసాదముగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆలయ ఉత్సవ నందు అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు, భక్తులు, పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృప దయకు పాత్రులైనారు. అమ్మవారి ఆలయంలోని ప్రత్యేక భజన కార్యక్రమానికి ఏర్పాటుచేసి అధిక భక్తులు పాల్గొని ఆలయ వర్షిక ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో సుర లింగారెడ్డి, శీల అశోక్, రుద్రసత్యం, పిట్ల సత్యనారాయణ, నీరడి గల్లా అబ్బయ్య, ఆరు గండల లక్ష్మణ్, ఆడెపు లక్ష్మణ్, శీల రవి, శీల నాగభూషణం, రాందాస్, బైరా లింగం,శీల లింగం, అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

## గేదెలను మేపటానికి వెళ్ళి భూక్యా వెంకటేశ్వర్లు అనే వ్యక్తి అదృశ్యం

కోదాడ : నవంబర్ 04(తెలంగాణ పత్రిక)



గేదలను మేపటానికి వెళ్ళిన వ్యక్తి కనుమరుగు ఘటన 2 వ తారీకు కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక గణేష్ నగర్ కు చెందిన భూక్యా వెంకటేశ్వర్లు (54 ) అనే వయసు గల వ్యక్తి ఆదివారం గేదెలను మేపటానికి వెళ్లి సాయంత్రం 5, గంటలు అయిన గేదెలను తీసుకొని ఇంటికి రాకపోవడంతో చుట్టుపక్కల వెతుకగా తమ్మర వాగు వద్ద గేదలు మాత్రమే ఉండడంతో వ్యక్తి కనిపించకపోవడంతో అనుమానస్పదంగా వాగులోనే మునిగిపోయి ఉండవచ్చుననే అనుమానంతో భూక్యా నాగరాజు పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా రెస్క్యూ టీం ద్వారా గాలింపు చర్యలు జరుగుతున్నాయని పోలీసు వారు తెలిపారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంత ప్రజలకు ఈ వ్యక్తి యొక్క ఆచూకీ తెలిసినచో కోదాడ పట్టణ సీఐ సెల్ 871268 6009 కు తెలియజేయగలరన్నారు.

## వైన్ షాప్ కు అనుమతి ఇవ్వద్దు తాసిల్దార్ ఆఫీస్, ఎక్సైజ్ ఆఫీసులో వినతిపత్రం అందజేత



సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్04, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మొదటి బైపాస్ కార్నర్ నుండి అంబేద్కర్ విగ్రహం కు వెళ్లేదారిలో నూతనంగా వైన్ షాప్ ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.. దాని ముందు పాలకేంద్రం, రైతు చర్చ మండలి, మహిళల బీడీ కారా?నా ఉంది.. నిత్యం రైతు చర్చ మండలిలో వివాహాలు, శుభకార్యాలు జరుగుతాయని, పక్కనే మహిళల బీడీ కారా?నా ఉందని వైన్ షాప్ తో తమకు ఇబ్బందులు ఎదురవుతాయని దాని ముందు ఎలాంటి పర్మిషన్ ఇవ్వద్దని పేర్కొంటూ రైతు చర్చ మండలి ఆధ్వర్యంలో ఇవాళ ఎక్సైజ్ ఆఫీస్, తాసిల్దార్ ఆఫీస్ లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు చర్చ మండల సభ్యులు పాల్గొన్నారు.

## బోధన్ శ్రీ ఏక చెక్రేశ్వర ఆలయంలోని ప్రత్యేక సత్యనారాయణ వ్రత పూజలు



తెలంగాణ దిన పత్రిక : నవంబర్ 4.

బోధన్ పట్టణంలో శ్రీ ఏక చెక్రేశ్వర ఆలయంలోని కార్తీకమాసం సందర్భంగా ఉదయం సమయం ఆలయ శివలింగానికి ప్రత్యేక పూజ పునస్కారాలు, అభిషేకము, హారతి, కార్యక్రమం నిర్వహించి భక్తులు నైవేద్యము ప్రసాదాలు సమర్పించారు. మంగళవారం రోజున కార్తీక మాసం ప్రత్యేకతగా సత్యనారాయణ వ్రత పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయము నందు సత్యనారాయణ వ్రతంలో కార్యక్రమంలో స్థానిక శివ భక్తులు మహిళలు పాల్గొని స్వామివారికి కుంకుమార్చనలు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భక్తులకు స్వామివారి ప్రసాదముగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రత్యేక సత్యనారాయణ వ్రతంలో అధిక సంఖ్యలో స్థానిక ప్రజలు, భక్తులు, పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి స్వామివారి కృప దయకు పాత్రులైనారు. ఈ కార్యక్రమంలో శివాలయ కమిటీ చైర్మన్ హరికాంత్ చారి, కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు, ప్రజలు, అన్నప్రసాద సేవకులు, పాల్గొన్నారు.

## పాము కాటుతో యువకుడు మృతి

వనపర్తి జిల్లా నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):



పాము కాటుతో యువకుడు మృత్యువాత పడ్డాడు. ఈ దుర్ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో మంగళవారం ఉదయం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, పెబ్బేరు పట్టణానికి చెందిన పకీరయ్య కుమారుడు గంధం రవి (19) సోమవారం రాత్రి తన వరి పొలానికి నీళ్లు పెట్టి వస్తుండగా పాము కాటుకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. అయితే అక్కడ చికిత్స పొందుతుండగానే రవి మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రవి ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ఎస్ జీ ఎఫ్ క్రీడల్లో రశ్మితారెడ్డి కి బంగారు పతకం

**-ఆర్చరీలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం**
**-17 ఏళ్ల లోపు బాలికల విభాగంలో ప్రతిభ**

నంగునూరు, నవంబర్ 4(తెలంగాణ పత్రిక):

పాఠశాల క్రీడా సమాఖ్య రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో 17 సంవత్సరాల లోపు ఆర్చరీ బాలికల విభాగంలో సిద్ధిపేటకు చెందిన చిరుకోటి రశ్మితారెడ్డి బంగారు పథకాన్ని సాధించింది. మహబూబాబాద్ జిల్లా నెల్లి కుదురు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో సోమవారం జరిగిన ఇండియన్ రౌండ్ లో ప్రతిభను కనబర్చి ప్రథమ స్థానంతో రశ్మితారెడ్డి బంగారు పథకం సాధించింది. పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో మండల, జిల్లా, ఉమ్మడి జిల్లా, జోనల్ స్థాయిల్లో నిర్వహించిన 17 సంవత్సరాలలో బాలికల విభాగంలో ఆర్చరీ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యింది. రాష్ట్రంలోని 33 జిల్లా నుంచి వచ్చిన క్రీడాకారులకు సోమవారం మహబూబాబాద్ లో ఆర్చరీ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన రశ్మితారెడ్డి బంగారు పథకాన్ని కైవసం చేసుకున్నది. రంగారెడ్డి జిల్లాలోని తెలంగాణ క్రీడా పాఠశాలలో రశ్మితారెడ్డి 10వ తరగతి చదువుతోంది. తెలంగాణ క్రీడా పాఠశాలలో తనకు ఇష్టమైన ఆర్చరీ క్రీడలో అక్కడి ఉపాధ్యాయులు, స్పోర్ట్స్ కోచ్ డాక్టర్ రవిశంకర్ సాయంతో మెళకువలు నేర్చుకుంది. సిద్ధిపేటకు చెందిన చిరుకోటి రశ్మితా రెడ్డి గత సంవత్సరం జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్-2025 పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని సాధించింది. గత సంవత్సరం సంగారెడ్డి జిల్లా కొల్లూరులోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ మైదానంలో గత సంవత్సరం ఈ పోటీలు జరిగాయి. తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఛాంపియన్ షిప్ పోటీలలో వివిధ జిల్లాల నుంచి ఆర్చరీ క్రీడాకారులు పాల్గొన్నారు. అయా జిల్లాల స్థాయిలో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు రాష్ట్రస్థాయిలో ఈ పోటీలను నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి హాజరైన 31 మంది క్రీడాకారులతో పోటీ పడిన రశ్మిత రెడ్డి ఆర్చరీలో ప్రథమ స్థానంలో నిలిచింది.



పాఠశాల, మండల, జిల్లా స్థాయి పోటీలలో అర్చరీలో ప్రతిభ కనబరచడంతో రశ్మితా రెడ్డిని రాష్ట్రస్థాయి పోటీలకు నిర్వాహకులు ఎంపిక చేశారు. రంగారెడ్డి జిల్లా పక్షాన రశ్మితా రెడ్డి రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని బంగారు పతకం సాధించింది. గత సంవత్సరం రాష్ట్రస్థాయి సీఎం కప్-2024 పోటీలలో స్టేట్ ఆర్చరీ ఛాంపియన్ షిప్ లో రశ్మితా రెడ్డి సిద్దిపేట జిల్లా తరపున పాల్గొని రెండో స్థానంలో నిలిచింది. సీఎం కప్-2024లో భాగంగా సిద్దిపేట జిల్లాలో గ్రామ మండల జిల్లా స్థాయి ఆర్చరీ పోటీలలో పాల్గొని చక్కటి ప్రతిభను కనబరిచిన ఈ చిన్నారి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో 2024 డిసెంబర్ 31 నుంచి 2025 జనవరి 1వ తేదీ వరకు ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో సీఎం కప్-2024 కోసం స్టేట్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో చక్కటి ప్రతిభను కనబరిచిన రశ్మితా రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచి వెండి పతకాన్ని సాధించింది.

**తల్లిదండ్రుల ప్రోత్సాహంతో....**

సిద్దిపేట జిల్లా నారాయణరావుపేట మండలం జక్కాపూర్ కు చెందిన చిరుకోటి నరేందర్ రెడ్డి, లాస్య దంపతుల కుమార్తె రశ్మితా రెడ్డి రంగారెడ్డి జిల్లాలోని క్రీడా పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది.




వృత్తిరీత్యా హెూంగార్డు అయిన చిరుకోటి నరేందర్ రెడ్డి ప్రస్తుతం హెూంగార్డ్స్ అసోసియేషన్ సిద్ధిపేట జిల్లా అధ్యక్షునిగా వ్యవహరిస్తున్నారు. వృత్తిరీత్యా సిద్ధిపేటలో ఉంటున్న నరేందర్ రెడ్డి,లాస్య దంపతులు తమ కూతురు రశ్మితా రెడ్డికి క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి, ప్రోత్సహించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో మెరీడియన్ పాఠశాలలో చదువుతున్నప్పుడే క్రీడల్లో ప్రతిభను కనబరిచింది. దీంతో నాలుగో తరగతి చదువుతున్నప్పుడు తెలంగాణ క్రీడా పాఠశాల ఎంపికకు జరిగిన పోటీ పరీక్ష రాయించారు. క్రీడా పాఠశాలకు నిర్వహించిన పోటీ పరీక్షలో రశ్మితా రెడ్డి చక్కటి ప్రతిభ కనబరిచి క్రీడా పాఠశాలలో సీటు సాధించింది. ఐదో తరగతిలో క్రీడా పాఠశాలలో చేరిన రశ్మితా రెడ్డి తనకు ఆసక్తి కలిగిన ఆర్చరీ క్రీడలో శిక్షణ పొందుతూ చదువుతోంది. ఈ సందర్భంగా రశ్మితా రెడ్డి మాట్లాడుతూ ఆర్చరీ క్రీడలో మరిన్ని పథకాలు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పొందేందుకు కృషి చేస్తానని తెలిపింది. తెలంగాణ జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఆర్చరీ ఛాంపియన్షిప్ పోటీలలో బంగారు పతకాన్ని సాధించిన రశ్మితారెడ్డిని తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కోచ్ రవిశంకర్, సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ అభినందించారు. రశ్మితా రెడ్డి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## వీఆర్ఏ వ్యవస్థ పునరుద్ధరించాలని వినతి పత్రం

**-మాజీ మంత్రి జీవన్ రెడ్డి కి వి ఆర్ ఎ లవినతి.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) నవంబర్ 4

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ని కలిసి వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతోని గ్రామీణ రెవెన్యూ వ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి రెవెన్యూ రికార్డ్స్ అమలుకు సంబంధించి గాని గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పరంగా పర్యవేక్షణ చేపట్టడానికి రెవెన్యూ అధికార యంత్రాంగం బలోపేతం అవుతుంది అని చెప్పక తప్పదు.గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వం అంటే రెవెన్యూ అధికార యంత్రాంగం ప్రకృతి వైపరీత్యాలు అకాల వర్షాలు అకాల వర్షాలతోని పంటలు నేలకొరిగిపోవడం తుఫాన్ ప్రభావితం తోని ప్రజానీకం గ్రామీణ ప్రాంత ఇబ్బందులు కావడం ఇటువంటి పరిస్థితులలో గ్రామ ప్రజలను ఆదుకోవడానికి అండగా ఉండవలసింది రెవెన్యూ యంత్రాంగం .గత ప్రభుత్వం రెవెన్యూ అధికార యంత్రాంగాన్ని సమీక్షించడంలో భాగంగా ధరణి తెరపైకి తేవడం జరిగిందో ధరణితో భూ రికార్డులు అన్నీ కూడా తారు మారు అయ్యాయి.భూ రికార్డులు తారు మారు అవడంతో ఎవరి యాజమాన్యం హక్కు ఎవరు కలిగి ఉన్నారు అని కూడా అది వివాదాస్పదం అయింది.గ్రామీణ ప్రాంతంలో ఉన్నటువంటి రెవెన్యూ అధికార యంత్రాంగం విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ గాని విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు కానీ మీరు



ఒక విధంగా రెవెన్యూ శాఖ అనే కాకుండా ప్రభుత్వానికి మూల స్తంభాలు గ్రామస్థాయిలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ పాలనకు మూల స్తంభాలు ఎవరికి ఆపద వచ్చినా కండ్ల ముందు కనబడేది విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్.వి ఆర్ ఎ పోస్టులు రద్దు కావడంతో గ్రామస్థాయిలో ప్రభుత్వపరంగా బాధ్యత అనేది ఎవరికి లేకుండా అయ్యింది.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం తోనే రాష్ట్ర ప్రభుత్వం ఏ ధరణితో రెవెన్యూ రికార్డ్స్ తారు మారు అయిపోయి వాటిని అన్నిటి కూడా సమీక్షించి పున పరిశీలించి తిరిగి యాజమాన్య హక్కులను కూడా వారికి హక్కులను కూడా ఇవ్వాలనే భావనతో భూ భారతి తెరపైకి తేవడం, భూ భారతి ద్వారా కొంతమేరకు ధరణి ద్వారా హక్కులు కోల్పోయిన వారందరికీ కూడా తిరిగి వారి యాజమాన్యం హక్కులు కల్పింపచేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుంది. అది కూడా పూర్తిస్థాయిలో అమలు జరగడం కాలేదు. భూభారతి చట్టం అమలుకు ఇంకా రెవెన్యూ అధికార యంత్రాంగం అన్ని సమీక్షించి సరిచేయాల్సిన అవశ్యకత ఉన్నది.రెవెన్యూ వ్యవస్థలో వీఆర్వో రెవెన్యూ ఆఫీసర్స్ గతంలో శాఖను బదిలీ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం విఆర్వో వ్యవస్థను తిరిగి పునరుద్ధరించి గ్రామపంచాయతీ ఆఫీసర్ గా నియమించడం జరిగింది.అలాగే విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ఉన్నారు వీఆర్ఏ వ్యవస్థపై ప్రభుత్వం తగు నిర్ణయం తీసుకోలేదు ఏ విధంగా వీఆర్వో వ్యవస్థను పున ప్రతిష్ఠింప చేయడం జరిగిందో విఆర్ఏ వ్యవస్థను కూడా పునరుద్ధరణ చేయాలి అప్పుడు ప్రతి గ్రామం లోపల వీఆర్ఏ ఉంటే ఏ సమయంలో ఎవరికి ఆపద వచ్చినా ప్రజానీకానికి అందుబాటులో ఉండి ప్రభుత్వానికి ప్రతినిధిగా పనిచేసే అవకాశం ఉంటుంది.వీఆర్ఏ గతంలో 61 సంవత్సరాల లోపు వయసు కలిగిన వారికి అందరికీ కూడా ఉద్యోగ భద్రత కల్పింపచేయడంలో భాగంగా గత ప్రభుత్వం ఉద్యోగ నియామకాలను ఇతర శాఖలలో కల్పించింది. మీ ఆలోచనలను ప్రభుత్వానికి నివేదించి గౌరవ ముఖ్యమంత్రి నివేదించి 3700 మంది 61 సంవత్సరాలు పైబడి కూడా విధుల్లో కొనసాగుతున్నారు. వారి వయసు రీత్యా వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పింప చేసుకోవడం కొరకు అవకాశం కల్పింప చేయాలని ప్రభుత్వానికి నివేదిస్తాను.ప్రతి గ్రామ పరిధిలో కూడా విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ పోస్ట్ తిరిగి పునరుద్దరింప చేయవలసిన అవశ్యకత ఉందని ప్రభుత్వానికి నివేదిస్తానని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి అన్నారు.

## వీణవంక లో విజృంభించిన వరుణుడు..

**-అకాల వర్షానికి ఆగమైన అన్నదాతలు...**
**-వరి ధాన్యం సంరక్షణకు అన్నదాతల తిప్పలు..**
**-కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ ల కొరత..**
**-త్వరగా కొనుగోళ్ళు చేయాలని రైతన్నల వేడుకోలు**

వీణవంక ప్రతినిధి, నవంబర్ 4 ( తెలంగాణ పత్రిక).

వీణవంక మండల వ్యాప్తంగా మొంథా తుఫాన్ వల్ల పంట పొలాలు జలమయం కాగా, అన్నదాతలు కాస్త ఊపిరి పీల్చుకుంటున్న సమయంలో, మంగళవారం ఉదయం, మధ్యాహ్నం భారీ వర్షం రెండుసార్లు అకస్మాత్తుగా వీణవంకలో జడి వాన కురిసింది. మధ్యాహ్నం మొదలైన భారీ వర్షం సాయంత్రం వరకు ఉరుములు, మెరుపులతో కురవగా, లోతట్టు ప్రాంతాలు జలమయం కాగా, పంట పొలాలు జలమయంగా మారాయి. కల్లాల వద్ద,కొనుగోలు కేంద్రాలలో ఆరబెట్టిన



వరి ధాన్యం వర్షం నుండి రక్షించుకునేందుకు అన్నదాతలు ధాన్యం కుప్పలపై పరదాలను కప్పేందుకు పరుగులు పెట్టారు. కొందరి ధాన్యం వర్షంలో తడిసి ముద్దయింది.వీణవంక లో రెండుసార్లు వరుణుడి విజృంభనతో అన్నదాతలు ఆగమయ్యారు. ఖరీఫ్ వరి సాగు, సమయానికి సరిపడ సాగునీరు లేక, వరి నాట్లు లేటుగా ప్రారంభించిన, వరిలో చీడపీడలను తట్టుకొని పంటలు చేతికి వచ్చే సమయంలో వర్షాల విజృంభనలతో అన్నదాతల పరిస్థితి అయోమయంగా దాపరించిందని, పంట కోసిన వరి ధాన్యం కొనుగోలు సెంటర్లలో, కల్లాలలో ఆరబోసి ఉండగా, కొనుగోలు నిర్వాహకులు తేమ శాతంతో కొనుగోలు ఆలస్యం చేస్తుంటే, వరుణుడు విజృంభిస్తుంటే అన్నదాతల పరిస్థితి ఏంటని, ప్రభుత్వ కొనుగోలు సెంటర్లలో వరి ధాన్యం కొనుగోళ్ళను మిల్లర్ల సహకారంతో వేగవంతం చేసి, అన్నదాతలను ఆదుకోవాలని, రైతులు ఆరుగాలం శ్రమించి కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, వర్షభావ పరిస్థితుల నుండి రైతులను ఆదుకోవాలని , వరి ధాన్యం పై కప్పడానికి రైతులకు సరిపడా టర్ఫలిన్ కవర్లను ఇవ్వాలని,తెలంగాణ ప్రభుత్వాన్ని ప్రజా ప్రతినిధులను, అధికారులను వేడుకుంటున్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**- ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**

నర్సాపూర్ ప్రతినిధి. నవంబర్ 4తెలంగాణ దినపత్రిక

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు స్పష్టం చేశారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆశ్రమ పాఠశాల కౌడిపల్లి ని తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు,విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు.తల్లి తండ్రు)లతో సమావేశం నిర్వహించాలన్నారు. విద్యార్థులకు మాసహారం ,చికెన్ పెట్టడం లేదని చెప్పారని, ప్రభుత్వం విద్యార్థులకు అన్ని విధాలుగా నాణ్యమయిన బోజనానికి కట్టుబడి ఉందన్నారు.ప్రతి విద్యార్థికి ఆహారం తినే హక్కు రాజ్యాంగం



కల్పించిందని, విద్యార్థులను నాణ్యమైన భోజనం అందించకపోతే చర్యలు తప్పవని తీవ్రంగా హెచ్చరించారు. ఫుడ్ కమిషన్ చైర్మన్,సభ్యుల వెంట డి ఈ ఓ రాధకిషన్, బి డబ్ల్యు ఓ హేమ భార్గవి,



సివిల్ సప్లై అధికారి నిత్యానంద, నర్సాపూర్ ఆర్డీఓ మైపాల్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు,తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇంటి తొలి గృహప్రవేశం హాజరైన కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు నవంబర్04 (తెలంగాణ పత్రిక):

ఎన్నో ఏళ్లుగా సొంతింటి నిర్మాణం కోసం కళలు కన్న కుటుంబాలు నేడు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో వారి సొంతింటి కలలను నెరవేర్చుకుంటున్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మేఘా రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు నూతన వస్త్రాలు పంపించగా పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు. వనపర్తి నియోజకవర్గం పెబ్బేరు మండలం ఈర్లదిన్నె గ్రామంలో నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు అధికారులు మండల కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణం చేసుకున్న కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలు



అందించి అభినందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లు లేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు అనుభవించారని బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఐదు లక్షల రూపాయల ఖర్చుతో సొంతింటి కల సహకారం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో బిట్టు వెంకటేష్, ఎంపీఓ రోజారెడ్డి, జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్,బూరమోని రాములు యాదవ్, యుగంధర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్,భాను ప్రకాష్ రెడ్డి,రాములు,వినయ్ కుమార్, సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, బుచ్చారెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి జిల్లా వైద్యారోగ్య శాఖ సమావేశ మందిరం

వనపర్తి జిల్లా ప్రతినిధి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక):

వనపర్తి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో, వనపర్తి జిల్లాలోని అందరూ ఏఎన్ఎంలకు "మాతా శిశు సంరక్షణ మరియు పోషకాహారం" పై అవగాహన శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం – ప్రతి గర్భిణీ సురక్షిత ప్రసవం జరపడం, రక్తహీనతను తగ్గించడం, శిశువుల పోషక స్థితిని మెరుగుపరచడం మరియు సమగ్ర కుటుంబ ఆరోగ్యాన్ని సాధించడం. కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు మాట్లాడుతూ "గర్భిణీ స్త్రీలు ప్రతి దశలో కూడా సమయానికి పరీక్షలు చేయించుకోవడం అత్యంత అవసరం. ఏఎన్ఎంలు గ్రామ స్థాయిలో గర్భిణీలను వీలైనంత త్వరగా గుర్తించి, వారికి సమగ్ర సేవలు అందించాలి. రక్తహీనత, పోషక లోపాలు ఉన్న గర్భిణీలను



ప్రత్యేకంగా గుర్తించి, వారికి తక్షణ చికిత్స మరియు పోషక ఆహార సలహాలు ఇవ్వాలి. ప్రతి శిశువు ఆరోగ్యంగా జన్మించేందుకు ఇది మనందరి బాధ్యత," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఏఎన్ఎంలకు గర్భిణీ స్త్రీల ఆరోగ్య పర్యవేక్షణ, ఐరన్–ఫోలిక్ ఆమ్ల మాత్రల వినియోగం, పోషకాహారం ప్రాముఖ్యత, ప్రసవానంతర సంరక్షణ వంటి అంశాలపై సవివరమైన శిక్షణ ఇవ్వబడింది. కార్యక్రమాన్ని జిల్లా మాతా శిశు సంరక్షణ కార్యక్రమ



అధికారి డాక్టర్ మంజుల సమన్వయం చేయగా, ఎంహెచ్ఎన్ సూపర్వైజర్ నరసింహారావు, డేటా మేనేజర్లు శ్రీ వెంకట కృష్ణారెడ్డి, గిరిజ, ఇతర ఆరోగ్య విభాగ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఏఎన్ఎంలు తమ అనుభవాలను పంచుకుంటూ, భవిష్యత్తులో గర్భిణీలకు మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

# తెల్లాపూర్‌లో రూ.7.20 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**-ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 4 తెలంగాణ పత్రిక

పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెల్లాపూర్ మున్సిపాలిటీతో పాటు విలీన గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తున్నదని తెలిపారు. మంగళవారం ఆయన కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, తెల్లాపూర్, ఉస్మానగర్ ప్రాంతాల్లో రూ. 7 కోట్ల 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్లు, అంతర్గత మురికినీటి కాలువలు, ప్రహరీ గోడల నిర్మాణ పనులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "రాజకీయాలకు అతీతంగా పారదర్శకతతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నాం. విలీన గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాం" అని



అన్నారు. అవినీతికి తావు లేకుండా ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ అభివృద్ధి బాటలో ముందుకెళ్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు సోమి రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కాశిరెడ్డి, కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి,



మాజీ కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీవీ ముక్త్ భరత్ అభియాన్ కార్యక్రమం

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్04,తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత రాజన్న సిరిసిల్ల ఆషాడే సందర్భంగా ఎల్లారెడ్డిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ నియంత్రణ కార్యక్రమంలో టిబి వ్యాధిగ్రస్తులకు (పోషకాహార) నిక్షయ్ కిట్టు అందించి, క్షయ వ్యాధిపై అవగాహన కల్పించి,టీబీ రహిత మండలం చేయాలని సూచించినారు. ఆశాడే కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. రజిత వైద్యాధికారితో మరియు స్థానిక వైద్యం



సిబ్బంది, ఆశలతో కేంద్ర ఆరోగ్య పథకాలపై సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వర్షాలు కురుస్తున్నందున డ్రై డే ప్రతి మంగళ శుక్రవారాల్లో నిర్వహించాలని, జరిపిడితులను గుర్తించి చికిత్స అందించవలసిందిగా, గర్భిణీ స్త్రీలను ఇంటింటి సర్వే ద్వారా గుర్తించి నమోదు, గర్భిణీ చెక్ అప్ లు మరియు సాధారణ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే జరిగేటట్లు ప్రోత్సహించాలని సూచిస్తూ, ఆరోగ్య కేంద్ర పథకాలు లక్ష్యాలు సాధించవలసిందిగా వైద్య సిబ్బందికి, ఆశాలకు దిశా నిర్దేశించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారి డాక్టర్ సారియా అంజుము, సి హెచ్ ఓ బాలచంద్రం, వైద్య సిబ్బంది ఆశాలు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 04 తెలంగాణ పత్రిక:



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి లో మతిస్థిమితం సరిగ్గా లేని స్త్రీ అదృశ్యమైన సంఘటన సోమవారం ఉదయం చోటుచేసుకుంది. శంషాబాద్ ఆర్ జి ఐఏ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంషాబాద్ పట్టణంలోని రుద్రకాలానీకు చెందిన చందీశ్వర్ రీసా ఆర్.జి.ఐ పోలీస్ స్టేషన్లో రిటైర్డ్ ఏఎస్ఐ గా పనిచేశాడు. అతని భార్య కిరణ్ దేవి కి మతిస్థిమితం సరిగా లేకపోవడంతో ఇంటి నుండి బయటకు వెళ్లిన కిరణ్ దేవి తిరిగి ఇంటికి రాకపోవడంతో చుట్టుప్రక్కల ప్రాంతాలలో వెతికిన బంధువులను సంప్రదించినా ఎటువంటి ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

# ప్రతి ఒక్కరి నోట శివనామ స్మరణం! ప్రతి ఒక్కరి కంట ఆ పరమశివుని రూప దర్శనం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మేకల మధుసూదన్ రెడ్డి కార్యవర్గ సభ్యులఆధ్వర్యంలో భగాయత్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన లక్ష దీపోత్సవం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు మొదటగా దీపారాధన తో ప్రారంభమై చూడముచ్చటగా అలంకరించిన పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి చే అనుగ్రహ భాషణం, ప్రవచనా సూక్తులతో అదేవిధంగా కార్తీక మాస దీపం యొక్క గొప్పతనం గురించి వివరించారు. తరువాత రుద్రాభిషేకం, అర్చకులచే మహా మంగళ హారతులు భక్తులను మైమరిపించాయి ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ఉప్పల్ భగాయత్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భగాయత్ వాసులు, మహిళలు, అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ పరమేశ్వరుని దివ్య ఆశీస్సులు పొందడం జరిగింది.

# 'సాధన-2025'లో విద్యార్థుల కళా ప్రతిభా వికాసం

**-గీతం యూనివర్శిటీలో కళా ప్రదర్శన ఘనంగా**



పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 4 తెలంగాణ పత్రిక

గీతం (డీమ్డ్ టు బీ యూనివర్సిటీ) స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్‌హెచ్‌ఎస్ఎస్)లోని లలిత, ప్రదర్శన కళల విభాగం ఆధ్వర్యంలో 'సాధన–2025' పేరిట విద్యార్థుల కళాత్మక ప్రతిభా ప్రదర్శన మంగళవారం ఘనంగా నిర్వహించారు. కర్ణాటక సంగీతం, భరతనాట్యం, కూచిపూడి విభాగాల విద్యార్థులు తమ సృజనాత్మకత, క్రమశిక్షణ, శాస్త్రీయ కళారూపాల పట్ల అంకితభావంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. భరతనాట్యం విభాగం ఐగిరి నందిని ప్రార్థనతో ప్రారంభమైన వేడుకలో బీఏ, బీబీఏ, సైకాలజీ విద్యార్థులు ఉమా శ్రీనిధి, ఐశ్వర్య భట్టు, విజయ జాహ్నవి, గోవిందు లికితలు పుష్పాంజలి, అలరిపు, థిల్లానా ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కూచిపూడి ప్రదర్శనలు నటరాజ స్వామికి అంకిత నృత్యంతో ప్రారంభమైన కూచిపూడి విభాగం సాయి రమణి, జ్యోత్స్న, అనన్య, వర్ష, శ్రీవర్షిణి తదితరుల మనోహర నృత్యాలతో మైమరపించింది. కర్ణాటక సంగీతం విద్యార్థులు 'శక్తి సహిత గణపతిం', 'శ్యామలే మీనాక్షి', 'పలుకే బంగారమాయెనా', 'గంధము పూయరుగ' పాటలతో సుశ్రావ్య గాన ప్రదర్శన ఇచ్చారు. సహకారులు, నిర్వాహకులు సహకార కళాకారులుగా అంజు అరవింద్, డా. వై. లలిత సింధూరి (నట్టువాంగం), మోహవాది వాసు విశ్వనాథ శాస్త్రి (వయోలిన్), చంద్రకాంత్ (మృదంగం) తదితరులు పాల్గొన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ అంజు అరవింద్ కన్వీనర్‌గా, డా. లలిత సింధూరి సమన్వయకర్తగా, కూచిపూడి అసిస్టెంట్ ప్రొఫెసర్ వైష్ణవి ప్రతివాది కంపేరర్‌గా వ్యవహరించారు. కళాత్మక విలువలకు ప్రతిబింబం 'సాధన–2025' వేడుక విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా నిలిచి, సాంస్కృతికంగా సుసంపన్నమైన విద్యను అందించడంలో గీతం నిబద్ధతను మరొక్కసారి ప్రతిబింబించింది.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం


## జూబ్లీహిల్స్ లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని గెలిపించండి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

– బూత్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ పోతగాని గోపాల్ గౌడ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల నేపథ్యంలో బోరబండ డివిజన్ పరిధిలో బస్తీ ప్రచారం పాదయాత్ర కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి బోరబండ ఇంచార్జ్ హన్మకొండ మాజీ శాసనసభ్యులు ధర్మారావు డివిజన్ కోఆర్డినేటర్ తాడూరి శ్రీనివాస్ మాధవరం కాంతారావు మర్రి మోహన్ రెడ్డి ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ 6 గ్యారంటీలతో మోసం చేసిన కాంగ్రెస్ ను చూస్తున్నారు. 10 సంవత్సరాలు పాలించి ఈ నియోజకవర్గాన్ని పట్టించుకోని బి ఆర్ ఎస్ పార్టీని చూసారు ఇప్పుడు ప్రపంచ దేశాలలో మన భారత దేశాన్ని అగ్రదేశాలతో సమానంగా నిలబెట్టిన బిజెపి ప్రభుత్వాన్ని చూస్తున్నారు కావున ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గుర్తు కమలం గుర్తుకు ఓటువేసి గెలిపించుకొని ఈ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి పట్టం కట్టాలని ఓటర్లను కోరారు ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జ్ కోఆర్డినేటర్ పోతగాని గోపాల్ గౌడ్ బోరబండ డివిజన్ అధ్యక్షులు వెంకటేష్ వేణుగోపాల్,క్రాంతి కుమార్ డివిజన్ నాయకులు కార్యకర్తలు, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## బండారి వ్యవసాయ క్షేత్రంలో బండారి జంగారెడ్డి 20 వ వర్ధంతి

– బండారి జంగారెడ్డి సమాధికి నివాళులర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
– బండారి కుటుంబ సభ్యులు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

బండారి జంగారెడ్డి 20వ వర్ధంతి సందర్భంగా చీర్యాల లోని బండారి వ్యవసాయ క్షేత్రంలో సమాధికి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఈ కార్యక్రమంలో బండారి నర్సింహా రెడ్డి వెంకట్ రెడ్డి నీలం రెడ్డి వారి కుటుంబ సభ్యులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని మహిళ ఆత్మహత్య

నేరేడుచర్ల, నవంబర్ 4 తెలంగాణ పత్రిక



నేరేడుచర్ల పట్టణంలోని విద్యానగర్‌కి చెందిన వివాహిత తవుడోజు అనుష (28) ఈనెల 2వ తారీఖున తాను కిరాయికి ఉంటున్న ఇంట్లో చున్నీతో సీలింగ్ ఫ్యాన్ కు ఉరి వేసుకోవడంతో వెంటనే ఆమెను మిర్యాలగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు నేరేడుచర్ల ఎస్ఐ ఎ.రవీందర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ పట్టణానికి చెందిన నరసింహ చారి కూతురైన అనూషకు నల్లగొండ జిల్లా వేములపల్లి కి చెందిన దాసోజు జితేందర్ తో ఆమెకు 9 సంవత్సరాల క్రితం వివాహం అయిందని,వారికి ఒక కూతురు యోగిసిద్ధి ఉందని తెలిపారు. సుమారు 7సంవత్సరాల క్రితం ఆమె తన భర్తతో విడి పోయిగా 4సంవత్సరాల క్రితం తన తండ్రి మరణించడంతో నేరేడుచర్లలోని తన మేనమామ సొల్లేటి సోమాచారి ఇంటి వద్ద ఉంటుందన్నారు. ఏడాది న్నరగా నేరేడుచర్ల లోని ఎస్ ఎస్ రెడీమేడ్ బట్టల షాపులో ఆమె పనిచేస్తున్న సమయంలో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని నర్సయ్యగూడెంకు చెందిన నన్నే పంగు మధు పరిచయం అయ్యాడని, అతను గత కొద్ది రోజులుగా మృతురాలు వేరే అతనితో మాట్లాడుతున్నదని అనుమానిస్తూ ఆమెను వేధి స్తుండగా వేధింపులు తట్టుకోలేక ఉరి వేసుకుందని, మృతురాలు మేనమామ సొల్లేటి సోమాచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై చెప్పారు.

## శంషాబాద్ విమానాశ్రయంలో శృంగేరి పీఠాధిపతులకు ఘన వీడ్కోలు

వేములవాడ, నవంబర్, 04, తెలంగాణ పత్రిక.





ప్రత్యేక విమానంలో శృంగేరి పీఠానికి బయల్దేరిన శృంగేరి జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతి స్వామి వారికి ఘనంగా వీడ్కోలు పలికిన రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్. నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులుఅనంత విభూషిత శ్రీ దక్షిణామ్నాయ శ్రీ శారద శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ భారతీ తీర్థ మహాస్వామి వారి సంపూర్ణ అనుగ్రహ ఆశీస్సులతో తత్కరకమల సంజాతులు జగద్గురువులు శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారు ధర్మవిజయ యాత్రలో భాగంగా 18 రోజులు తెలంగాణ లోని హైదరాబాద్ కొంపల్లి బాసర వేములవాడ అలాగే భాగ్యనగరంలో పలు క్షేత్రాలు సందర్శించి మంగళవారం ప్రత్యేక విమానం లో స్వామి వారు శృంగేరి పీఠం బయల్దేరుతున్న నేపథ్యంలో స్వామి వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ ,నల్లకుంట శంకర మఠం ధర్మాధికారులు, తెలంగాణ శృంగేరి పీఠం బాధ్యులు రాధ కృష్ణ శర్మ,భక్తులతో కలిసి ఘనంగా వీడ్కోలు పలికారు.

## మత్స్యకారులకు ఉపాధి కోసం చేప పిల్లల పంపిణీ

– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

లక్షెట్టిపేట, నవంబర్ 4, తెలంగాణ పత్రిక :





మత్స్యకారుల సంక్షేమంలో భాగంగా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం లక్షెట్టిపేట మండలం గుల్లకోట ప్రాంతంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్, మండల తహసిల్దార్ దిలీప్ కుమార్ తో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025 – 26 సంవత్సరానికి గాను జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలు పెంచేందుకు ప్రతిపాదన సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. గుల్లకోట ప్రాంతంలో మంగళవారం 24 లక్షల 42 వేల చేప పిల్లలను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. చేపలపై ఆధారపడిన మత్స్య సొసైటీలు, మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, జిల్లాలో స్వయం సహాయక సంఘాలకు మొబైల్ చేపల విక్రయ వాహనాలను నడిపించేందుకు ప్రోత్సహించడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి, మార్చి 2026 నాటికి చేప పిల్లలు వృద్ధి చెందుతాయని, దాదాపు 1 వేయి మంది చేపలు పట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో వినియోగంతో పాటు ఎగుమతి చేసేందుకు సరిపడా చేపల అభివృద్ధి జరుగుతుందని, ప్రణాళిక ప్రకారం సకాలంలో చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం గుల్లకోటలో లక్ష్మీ ప్రసన్న గ్రామ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం వరి ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన ఉత్పత్తులను కొనుగోలు చేస్తుందని తెలిపారు. గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూ.మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు గత సంవత్సరం మాదిరిగా మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూ.బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ పుణ్యక్షేత్రాల దర్శనం సేవలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్సీ డా.చిన్నమైల్ అంజిరెడ్డి

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 4 తెలంగాణ పత్రిక



తక్కువ ఖర్చుతో భక్తులు పుణ్యక్షేత్రాలు దర్శించుకునేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) అందిస్తున్న 'పుణ్యక్షేత్రాల దర్శనం' సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ డా. చిన్నమైల్ అంజిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రామచంద్రపురం లోని ఆయన స్వగృహంలో ఆర్టీసీ హెచ్‌సీయూ డిపో మేనేజర్ శ్రీనాథ్ గౌడ్, ఎండీ ఇసాక్, పటాన్‌చెరు మేనేజర్ ఎండీ అక్బర్ తదితరులు ఎమ్మెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రయాణికులకు అందిస్తున్న వివిధ టూర్ ప్యాకేజీల వివరాలను ఆయనకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రైవేట్ వాహనాలతో పోలిస్తే తక్కువ ఛార్జీలతో, సురక్షితంగా భక్తులు పుణ్యక్షేత్రాలను దర్శించుకునేలా ఆర్టీసీ చేపడుతున్న కార్యక్రమం ప్రశంసనీయమని అన్నారు. టూర్ ప్యాకేజీల పై విస్తృత ప్రచారం నిర్వహించి మరింత మంది యాత్రికులు లాభపడేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తో పాటు ఆయన సతీమణి, సంగారెడ్డి బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి మరియు ఇతరులు పాల్గొన్నారు.

## "మృత్యుదారిగా కవ్వాల్ టైగర్ జోన్ రోడ్డు: యువకుడిని బలిగొన్న అతివేగం! మూడు శాఖల నిద్ర జంతువులకు కూడా ముప్పే!"

తెలంగాణ పత్రిక ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 4 :



జన్నారం/కవ్వాల్ టైగర్ జోన్ కవ్వాల్ టైగర్ రిజర్వ్ గుండా వెళ్లే రోడ్డు ఇప్పుడు కేవలం ప్రయాణ మార్గం కాదు, 'టైగర్ కారిడార్'కు సవాల్‌గా, స్థానిక ప్రజలకు మృత్యుకూపంగా మారింది. భారీ వాహనాల డ్రైవర్ల నిరంకుశ అతివేగం మంగళవారం మరో యువకుడి ప్రాణాన్ని బలిగొంది. పర్యావరణ పరిరక్షణ, మానవ భద్రత రెండూ ప్రమాదంలో పడుతున్నా, త్రివిధ (పోలీస్, రవాణా, అటవీ) శాఖల వైఫల్యంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మరో నిండు ప్రాణం బలి రోజువారీ కూలీ పనికి వెళ్లే ఒక సాధారణ యువకుడు అతివేగానికి బలైపోయిన ఈ ఘటన స్థానికులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. దుర్ఘటన: జన్నారం మండలం, సింగరాయపేటకు చెందిన అడయి మారుతీ (25) తన సహచరుడు కొమురం నాగరాజుతో కలిసి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొట్టింది. ప్రాణనష్టం: ప్రమాద తీవ్రతకు మారుతీ అక్కడికక్కడే మృతి చెందగా, నాగరాజు గాయపడ్డాడు. పోలీసుల ప్రకటన: దీని పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనూష తెలిపారు. ప్రమాదం జరిగిన ప్రతిసారీ హడావిడి చేయడం, ఆ తర్వాత చేతులు దులుపుకోవడం ప్రభుత్వశాఖలకు అలవాటుగా మారిందని స్థానికులు మండి పడుతున్నారు. స్థానికుల ఆగ్రహం: "రోడ్లు తమ సొంతమన్నట్లుగా ఇష్టానుసారం దూసుకుపోతున్న భారీ వాహనదారులకు అటవీ చట్టాల పై, మానవ ప్రాణాల విలువపై కనీస 'జా జ్ఞానం' లేకపోవడం దారుణం. రవాణా శాఖ లైసెన్స్‌లను రద్దు చేయాలి, పోలీస్ శాఖ నిరంతరం స్పీడ్ గన్స్‌తో తనిఖీలు చేపట్టాలి, అటవీ శాఖ కఠినమైన నిబంధనలు అమలు చేయాలి. ఈ మూడు శాఖల సమన్వయ లోపమే ఈ మృత్యుదారికి కారణం" అని జన్నారం ప్రాంత ప్రజలు నిలదీస్తున్నారు. ప్రమాదం జరగకుండా నివారించడంలో విఫలమవుతున్న అధికారులు ఇకనైనా కఠిన చర్యలు చేపట్టి, మనిషికి, మృగానికి భద్రత కల్పించాలని పౌర సమాజం డిమాండ్ చేస్తోంది.

## విద్యుత్ సమస్యలు లో వోల్టేజ్ సమస్యల పరిష్కారానికి కృషి

– పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు ఎడతెరిపి లేకుండా ఎదుర్కొంటున్నలో వోల్టేజ్ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో నూతన ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం తగిన స్థలాన్ని గుర్తించే దిశగా విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి పలు ప్రాంతాలను పర్యటించారు ఈ పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని రవి సూచించారు. తుంగతుర్తి రవి మాట్లాడుతూ,"ప్రజల ఇబ్బందులు మాకు ముఖ్యమైనవి విద్యుత్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రతి ఇంటికీ స్థిరమైన విద్యుత్ సరఫరా అందించే లక్ష్యంతో ఈ ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్తున్నాం అలాగే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేసిన విద్యుత్ అధికారులకు ఏ ఈ సత్యనారాయణ రెడ్డికి వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో ఏ ఈ సత్యనారాయణ రెడ్డి, లైన్ మెన్ భాస్కర్, కాంట్రాక్టర్లు రాంగోపాల్ రావ్, శ్రీనివాస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం

- ప్రిన్సిపల్ మందలించడంతో పురుగుల మందు తాగిన ఇద్దరు విద్యార్థులు
- పాఠశాల ముందు బైఠాయించిన ఏబీవీపీ బీఆర్ఎస్ విద్యార్థి సంఘాలు

హుజురాబాద్ నవంబర్ 04 (తెలంగాణ పత్రిక)





జమ్మికుంట పట్టణంలోని స్వామి వివేకానంద ప్రైవేట్ స్కూల్‌లొ చదువుతున్న రామ్ చరణ్ తొమ్మిదవ తరగతి విద్యార్థులు గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన జమ్మికుంట పట్టణంలో కలకలం రేకెత్తించింది. వివరాల్లోకి వెళితే పట్టణంలోని ఎస్వి పాఠశాల విద్యార్థులు హాస్టల్‌లో ఉంటూ చదువు కుంటున్నారని అయితే విద్యార్థులు హాస్టల్ నుండి బయటికి వెళ్లి ధూమపానం సేవిస్తున్నారని సమాచారంతో సోమవారం ఉపాధ్యాయులు, రామ్ చరణ్ మరియు చరణ్‌లను మందలించి వారి తల్లిదండ్రులు తీసు కురావాలని చెప్పారు. దీంతో భయపడిన విద్యార్థులు సోమవారం రాత్రి గడ్డి మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న స్కూల్ యాజమాన్యం హుటాహుటిన పట్టణంలోని సంజీవని హాస్పిటల్ కు తరలించి విద్యార్థులకు చికిత్స అందిస్తున్నారని సమాచారం. యాజమాన్యం నిర్లక్ష్యం వలన విద్యార్థులు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని విద్యార్థి సంఘాలు పాఠశాల ముందు బైఠాయించి నిరసన తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను విచారిస్తున్న హుజురాబాద్ ఏసిపి మాధవి, టౌన్ సిఐ రామకృష్ణ గౌడ్ పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# న్యాయవాదుల సమస్యలను పరిష్కరించే వారికే మా ఓటు

- బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఈసారి పనిచేసే వారికే పట్టం
- వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

వేములవాడ, నవంబర్, 04, తెలంగాణ పత్రిక.



న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వారికే డిసెంబర్ లో జరిగే బార్ కౌన్సిల్ ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించడం జరుగుతుందని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం అన్నారు. మంగళవారం బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీ చేయబోయే అభ్యర్థి హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ ప్రచారంలో భాగంగా వేములవాడ బార్ అసోసియేషన్ హాల్ కు విచ్చేసి తనకు మద్దతు తెలిపి గెలిపించినట్లయితే న్యాయ వాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి శాశ్వత పరిష్కారం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ గతంలో బార్ కౌన్సిల్ మెంబర్లుగా గెలుపొందినవారు న్యాయ వాదుల సమస్యలను పట్టించుకోలేదని, కనీసం బార్ కౌన్సిల్ కు వెళ్ళిన సందర్భంలో కూడా పలకరించిన దాఖలాలు లేవని, చాలా సమస్యలతో న్యాయవాదులు సతమతమవుతున్నారని, న్యాయవాదులు ఎదుర్కొం టున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, న్యాయవాదులు పాల్గొన్నారు.

# రైతుల ఖాతాలో బోనస్ డబ్బులు జమ హర్షం వ్యక్తం చేసిన రైతన్నలు

- సీఎం చిత్రపటానికి రైతులు పాలాభిషేకం.

పోతంగల్ తెలంగాణ పత్రిక నవంబర్ 4.



పోతంగల్ మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పుప్పాల శంకర్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి మండల కాంగ్రెస్ నాయకులతో పాటు రైతులు వర్షాకాలం పంట సన్న వడ్లకు బోనస్ చెల్లించడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పుప్పాల శంకర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. రైతులకు సన్నాలకు బోనస్ చెల్లించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి మండలంలోని వివిధగ్రామాలలో రైతులు బోనస్ చెల్లిచడంతో రైతులు సంబరాలు చేసుకుంటున్నా రన్నారు. రైతుల తరఫున మండల కేంద్రానికి చెందిన రైతన్నలు వివిధ గ్రామాల రైతులు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఏ ప్రభుత్వం వారు అమలు చేయనివి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తూ వ్యవసాయ రంగంలో రైతులకు అండగా ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంత మాజీ ఎంపీపీ పవన్ ఏఎంసి డైరెక్టర్ ఫుల్ కంటి సాయిలు మాజీ ఎంపీటీసీలు అనంత విట్టల్ కేశ వీరేశం రాజు దత్తు ధనరాజ్ మన్సూర్ మాణిక్కప్ప మైనార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బోధన్ లో ఈ ఎస్ ఐ ఆస్పత్రిని ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించాలి

- బోధన్ పట్టణంలోనే ఈఎస్ఐ నుండి వైద్య సేవలను అందించాలని తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( టియుసిఐ) పార్టీ డిమాండ్.

తెలంగాణ పత్రిక నవంబర్ 4



బోధన్ పట్టణంలోని సోమవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో నిజామాబాదు నుండి వచ్చినటు వంటి ఈ ఎస్ ఐ మేనేజర్ సురేందర్ గారిని బోధన్ మున్సిపల్ కార్యాలయంలో, సానిటేషన్ ,వాటర్ , ఎలక్ట్రికల్, ట్రాక్టర్ అండ్ ఆటో విభాగాలలో పని చేస్తున్న ఉద్యోగులు మరియు కార్మికుల ప్రతినిధుల తో కలిసి తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ( టియుసిఐ ) ఆధ్వర్యంలో కార్మికులకు ఈ ఎస్ ఐ కి సంబంధించిన వైద్య సేవలను బోధన్ పట్టణంలోనే అందించాలంటూ వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రతి శీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) రాష్ట్ర నాయకులు బి మల్లేష్ మాట్లాడుతూ బోధన్ మున్సిపాలిటీలో పనిచేసే 166 మందికి ఈఎస్ఐ కట్ అవుతుందని ఒక్కొక్కరికి ప్రతినెలా వారి వేతనం నుండి వెయ్యి రూపాయల నుండి 1500 రూపాయల వరకు కట్ అవుతున్నప్పటికీ, ఈ కార్మికులకు బోధన్ పట్టణంలో కాకుండా నిజాంబాద్ జిల్లా కేంద్రంలో నిజామాబాదుకు బయట కంటేశ్వరం వద్ద ఆసుపత్రికి వెళ్లి చూయించు కోవాల ంట. చూయించుకోలేకపోతున్నారని, అనారోగ్యాల కు గురైనప్పుడు ప్రైవేట్ ఆస్పత్రులలో వారి సొంత డబ్బులు పెట్టుకుని చూయించుకుంటున్నారని ఈ ఎస్ఐ పేరా కట్ అవుతున్న డబ్బులు వృధా అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున కార్మికులకు బోధన్ పట్టణంలోని ఈఎస్ఐ డిస్పెన్సరీ ని ఏర్పాటు చేసి కార్మికులకు వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సానిటేషన్ జవాన్ గోపి, ఆఫీసు ఉద్యోగి శివ, యం. గంగాధర్, ఎం. లాలయ్య, ఎస్. గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# నీటి నిల్వను పెంచుటకు ఫారం పండు చిన్న నీటి కుంటలను నిర్మించుకోవాలి







- పళ్ళ తోటల పెంపకం.
- పశువుల పాకలను సద్వినియోగం చేసుకోవాలి.
- ఏపీవో దెయ్యాల శ్రీనివాస్

నర్సంపేట/ దుగ్గొండి నవంబర్ 4 తెలంగాణ పత్రిక

దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామ పంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో భాగంగా పనుల ప్రణాళిక ప్రక్రియలు భాగంగా గ్రామసభ ఏర్పాటు చేసి ఉపాధి హామీ కూలీలకు రైతులకు అవగాహన పెంపొందించడం జరిగింది. గ్రామంలో గుర్తించిన పనులను చదివి వినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీఓ దయ్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో నీటి నిలువను పెంచుటకు ఫారం పాండు, చిన్న నీటి కుంటల నిర్మాణము చేపట్టాలని, రైతుల భూములలో కానీ కమ్యూనిటీ ల్యాండ్లలో గాని నిర్మించుకొనుటకు అవకాశం కలదు. అదేవిధంగా వ్యక్తిగత పనుల కింద పండ్ల తోటల పెంపకం, పశువుల పాకల నిర్మాణం, కోళ్ల పాకల నిర్మాణం మొదలగు పనులు చేయుటకు అవకాశం ఉంది. కావున గ్రామ ప్రజలందరూ కూడా ఇట్టి పనులను గ్రామ ప్రజలందరూ ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ గ్రామసభలో టెక్నికల్ అసిస్టెంట్ ఇల్లందుల సమ్మయ్య, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఫీల్డ్ అసిస్టెంట్లు స్వర్ణ రాణి రైతులు పాల్గొనడం జరిగింది.

## కొత్త కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా

- కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్:

జీడిమెట్ల డివిజన్‌లోని సన్మాన్ ట్రినిటీ విల్లాస్ సంక్షేమ సంఘం సభ్యులు పేట్ బషీరాబాద్‌లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్‌ని మర్యాదపూర్వకంగా కలిశారు. కాలనీలో భూగర్భ డ్రైనేజీ, రోడ్డు వంటి మౌలిక సమస్యల పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా వెలుస్తున్న కొత్త కొత్త కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు.సన్మాన్ ట్రినిటీ విల్లాస్లో అవసరమైన మౌలిక సదు పాయాలను త్వరలోనే ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు నవీన్ ఎనుముల, ప్రధాన కార్యదర్శి పట్నాయక్,కోశాధికారి ఎం. నితిన్, ఉపాధ్యక్షులు వీరేంద్ర, సభ్యులు సంతోష్, అరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బోరిగామ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను సందర్శించిన ఐఎఫ్ఎస్. ఆర్టీఐ చీఫ్ కమిషనర్ డా.గోపిడి చంద్రశేఖర్ రెడ్డి



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 04 :-

ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం బోరిగామ లోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలను డా.గోపిడి చంద్రశేఖర్ రెడ్డి ఐఎఫ్ఎస్. ఆర్టీఐ చీఫ్ కమిషనర్ సందర్శించడం జరిగింది. ఇందులో భాగంగా పాఠశాలను పరిశీలిస్తూ విద్యార్థులకు కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, విద్యార్థులు భవిష్యత్తు లో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని ముందుకు సాగాలని,ఉన్నత శిఖరాలు అధిరో హించాలని విద్యార్థులను కోరారు.తను ఒకటవ తరగతి నుంచి ఏడవ తరగతి వరకు చదువుకున్న పాఠశాల గణనీయంగా అభివృద్ధి చెందడం సంతోషకరం గా ఉందని ఈ యొక్క అభివృద్ధిని ఇలాగే కొనసాగించాలని ఉపాధ్యాయులను కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేష్ ఉపాధ్యా యులు రమాకాంత్, వినోద్ కుమార్,సాంబన్న,నిఖిలేష్ ,త్రివేణి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అరేం సత్యం దశదినకర్మలకు హాజరై శ్రద్ధాంజలి ఘటించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె సాబీర్ పాషా



లక్ష్మీదేవి పల్లి మండల రిపోర్టర్ నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆళ్లపల్లి మండలం మైలారం గ్రామ నివాసులు అరేం సత్యం ఎద్దుల బండి కింద పడి దురదృష్టవశాత్తు మరణించడం జరిగింది, మరణం పట్ల సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా తమ సానుభూతిని తెలియపరుస్తూ ఈరోజు దశదినకర్మలకు హాజరై శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. అనంతరం వారి కుటుంబ సభ్యులు అయిన భార్య అరేం సమ్మక్క, కుమారులు అరేం బాలకృష్ణ, అరేం రామకృష్ణ యువజన నాయకులు అందరిని పరామర్శించి ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య మండల కార్యదర్శి కొమరం హనుమంతరావు మండల సహాయ కార్యదర్శి ఎస్కే రహీం తదితరులు పాల్గొనడం జరిగింది.

## మా ఊరికి రోడ్డు వేసేదెప్పుడు అని హులగేరా ప్రజల ఆవేదన

(తెలంగాణ దిన పత్రిక రైకోడ్ మండల్ :నవంబర్ 4. న్యూస్:)



రాయికోడు మండలంలోని మారుమూల ప్రాంతమైన ఉలిగేర గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని ప్రజల ఆవేదన తెలుపడం జరిగింది. రాకపోకల కు ఇబ్బంది అవుతుంది. విద్యార్థులు పాఠశాలకు, కళాశాల కు వెళ్లడానికి బస్సు సౌకర్యం లేని పరిస్థితి ఎన్నిసార్లు ప్రజలు ఆవేదన తెలిపిన కానీ నాయకులు స్పందిం చడం లేదు. దవకానికి వెళ్లడానికి కూడా సరైన మార్గం లేనందువల్ల గ్రామస్తులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వాలు మారిన కూడా ఎవరు పట్టించుకోవడంలేదని ప్రజలు తమ ఆవేదనను తెలంగాణ దినపత్రిక ద్వారా ప్రభుత్వంకు తెలపడం జరిగింది.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు గట్ల మల్యాల విద్యార్థి

నంగునూరు, నవంబర్ 4(తెలంగాణ పత్రిక)



పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కాబట్టి పోటీల కు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం గట్ల మల్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి డి.అను ఎంపికయ్యారు. ఈనెల తొమ్మిదవ తేదీ నుంచి 10వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పాఠశాల సమాఖ్య క్రీడలలో 17 ఏళ్ల లోపు బాలికల విభాగంలో జిల్లా తరపున కబడ్డీ ఆడేందుకు ఎంపికయ్యారు. 17 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో కబడ్డీ ఆటలో డి.అను జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచింది. జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక యిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.రమేశ్ తెలిపారు. కబడ్డీలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు రాజ్ కుమార్ ను, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి డి.అను ను ఉపాధ్యాయ బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్, గ్రామ పెద్దలు అభినందించారు.

## సరస్వతి శిశుమందిర్ లో కార్తీక పౌర్ణమి వేడుక



ముధోల్:04నవంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో కార్తిక పౌర్ణమిని పురస్కరించుకొని తులసి వివాహ మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల వరుడు, వధువులను గేస్ వాయిద్యాల మధ్య ఘనంగా స్వాగతం పనికి తులసి మాత వివాహం చేసి నమస్కరించి ఆశీర్వాదం పొందారు. స్వయంగా విద్యార్థులు తయారుచే 1111 దీపాలను వెలిగించి కార్తీక దీపోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సరస్వతీ విద్యాపీఠం నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు ధర్మపురి సుదర్శన్, పాఠశాల సమితి ఉపాధ్యక్షులు ముత్యాల కిషన్, పాఠశాల సహా కార్యదర్శి దర్బార్ నవీన్, పాఠశాల సభ్యులు కంది దత్తాత్రి,పాఠశాల ప్రధానాచార్యులు సారథి రాజు , అకాడమిక్ ఇంచార్జీ స్వప్న శర్మ తోపాటు ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ మండల స్థాయిలో ఉపన్యాసం, వ్యాస రచన మరియు క్విజ్ పోటీలు



మల్లాపూర్ నవంబర్ 04 2025 (తెలంగాణ పత్రిక)

టీ సాట్, టి ఎస్ జి హెచ్ ఎం ఎ మరియు (తెలంగాణ గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్) వారి ఆధ్వర్యంలో మండల స్థాయిలో ఉపన్యాసం, వ్యాస రచన మరియు క్విజ్ పోటీలు స్థానిక జిల్లా పరిషత్ మల్లాపూర్ పాఠశాల లో నిర్వహించటం జరిగినది. ఇందులో ఉపన్యాసం పోటీలో రిశ్వంత్, డీజే ఎం ఎస్ మల్లాపూర్, వ్యాస రచన పోటీలో జె. కల్యాణి, జడ్పీహెచ్ఎస్ మల్లాపూర్, మరియు క్విజ్ పోటీలలో మోడల్ స్కూల్, మల్లాపూర్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు. విజేతలకు సర్టిఫికెట్ లు అందజేశారు. వీరు జగిత్యాల లో జరిగే జిల్లాస్థాయి లో జరిగే పోటీలకు హాజరుఅవుతారని మండల విద్యాధికారి శ్రీ. కె దామోదర్ రెడ్డి తెలిపినారు. ఇందులో మల్లాపూర్ కాంప్లెక్స్ హెచ్.ఎం. శ్రీ చంద్రమోహన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో ప్రత్యేక లోక్ అదాలత్ కొరకు సమన్వయ సమావేశం

సంగారెడ్డి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.

రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.జి. భవానీ చంద్ర గారు అధ్యక్షతన ఈ రోజు జిల్లా కోర్టు సంగారెడ్డి నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారి అద్వ్యరంలో బ్యాంకుబీ ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులతో ఈ నెల 15 వ తేదీన నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ కొరకు సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాని కి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జిల్లా ప్రధాన న్యాయ




మూర్తి శ్రీమతి.జి. భవానీ చంద్ర గారు మాట్లాడుతూ వచ్చే నెల 15వ తేదీన నిర్వహించే ప్రత్యేక లోక్ అదాలత్ నందు మోటార్ వెహికల్ అక్సిడెంట్ కేసులుబీ బ్యాంకు మొండి బకాయిలు చిట్ ఫండ్ EP కేసులు రాజీపడే అన్ని కేసులను త్వరితంగా పరిష్కారం అయ్యే విదంగా కేసులను ఎక్కువ సంఖ్యలో కేసులు పరిస్కరించేలా కృషి – చేయాలనీ కక్షిదారులకు సత్వర న్యాయం అందేలా చూడాలని తెలిపారు. ఈ సమావేశం నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి.జి. భవానీ చంద్ర గారు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు,లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు గారు, బ్యాంకు, ఇన్సూరెన్సు మరియు చిట్ ఫండ్స్ అధికారులు క్లైమేట్ అద్వకేట్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి, ఎస్ జి ఎఫ్, క్రీడా పోటీలలో భద్రాద్రి జిల్లా విద్యార్థుల పతాకాల పంట

**– క్రీడాకారులు జాతీయ స్థాయిలో కుడా రాణించాలి – ఎమ్మెల్యే, కలెక్టర్**

**– అభినందించిన పలువురు ప్రముఖులు**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహబుబాబాద్ జిల్లా డోర్నకల్ నందు ఈ నెల 2 నవంబర్ నుండి 4 నవంబర్ వరకు జరిగిన 69 వ రాష్ట్ర స్థాయి ఎస్ జి ఎఫ్, క్రీడ పోటీలలో భద్రాద్రి జిల్లాకు చెందిన విద్యార్థులు వెయిట్ లిఫ్టింగ్ యూ,17 బాలుర విభాగం లో ఇద్దరికీ బంగారు పతకం, ఒక వెండి,



ఒక కాంస్య పతకం సాధించడం జరిగింది.ఇందులో ఒకరు కొమ్ముగూడెం చెప్పి జడ్.పి.హెచ్.ఎస్, స్కూల్ విద్యార్థి కాగా మిగితా ముగ్గురు దుమ్ముగూడెం మండలంకి చెందిన విద్యార్థులు. 1.కె ధనుష్ ( బంగారు)2.బి.నౌశిక్(బంగారు)3.పి.అశ్రీత్ దివాకర్ (వెండి ), 4.ఎం. యశ్వంత్(కాస్యం) ఈ నలుగురిలో ఇద్దరు జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అవ్వడం పట్ల కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు కామ్రేడ్ కూనంనేని సాంబశివరావు, కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్ జి ఎఫ్, సెక్రటరీ వాసిరెడ్డి నరేష్, డి వై ఎస్ ఓ, పరందామారెడ్డి, కోచ్, కం పీడీ పి చైతన్య, టీం మేనేజర్ విజయ్ కుమార్, కొమ్ము గూడెం పీడీ రాము అభినందనలు తెలిపారు.

## తెలంగాణ జెన్కో 1535 యూనియన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు,ఎం ఏ వజీర్ కుమారుని వివాహ రిసెప్షన్లో పాల్గొన్న

**– రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రిటైర్డ్ గ్రేడ్-1 ఫోర్ మెన్ తెలంగాణ జెన్కో 1535 యూనియన్ కేంద్ర కమిటీ అధ్యక్షులు, కాంట్రాక్టర్స్ కాలనీ నివాసి,ఎం.ఎ వజీర్, కుమారుడు,మహమ్మద్ అబ్దుల్ సాజీద్,వివాహం సందర్భంగా రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్,డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని షాదీ ముబారక్ తెలిపారు. సోమవారం రాత్రి బసవతారక కాలనీలోని హెచ్ కన్వెన్షన్, హాల్లో జరిగిన వివాహ కార్యక్రమంలో,కొత్వాల ,కార్మిక నేత వజీర్ కు అభినందనలు తెలిపారు. ఎన్ఎండిసి, రిటైర్డ్ ఉద్యోగి పాత పాల్వంచ నివాసి,ఆకుల అప్పా



రావు, పద్మ, దంపతుల కుమారుడు శరత్ చంద్ర, ఉశ, ల వివాహ అనంతరం జరిగిన సత్యనారాయణ స్వామి వ్రతం పూజలో కొత్వాల, పాల్గొని వధూవరుల



ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ముత్యాల రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# జింకను వేటాడిన వ్యక్తి అరెస్ట్

కొడిమ్యాల నవంబర్ 4 తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిరుమలా పురం గ్రామంలో జింకను వేటాడిన సంఘటనలో అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించి నిందితుడిని అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఈ మేరకు అటవీశాఖ అధికారి ఒక ప్రకటనలో హెచ్చరికలు జారీ చేశారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిరుమలాపూర్ గ్రామం పరిధిలో వన్యప్రాణుల వేట విషయం వెలుగులోకి వచ్చింది. కొడిమ్యాల బీట్ పరిధిలోని కాంపార్ట్మెంట్ నెం.687లో మచ్చల జింక (చుక్కల జింక) వేట జరిగింది.ఫోన్ ద్వారా సమాచారం అందిన వెంటనే అటవీశాఖ సిబ్బంది వేగంగా స్పందించారు. అదుపులోకి తీసుకున్న అటవీశాఖ కొడిమ్యాల డిప్యూటీ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ఇద్దరు పంచాయితీ సభ్యులతో కూడిన బృందం దాడి చేసి నిందితుడిని పట్టుకున్నారు. ఈ విషయంపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ గులాం మొయినుద్దీన్ మాట్లాడుతూ



"తిరుమలపూర్ గ్రామానికి చెందిన గుడికందుల ఆశయ్య అనే వ్యక్తి జింకను వేటాడినట్లు నిర్ధారించాము. చుక్కల జింక యొక్క తల, కాళ్లు, చర్మాన్ని అతని నుండి స్వాధీనం చేసుకుని పంచనామా నిర్వహించాం. అసిస్టెంట్ వెటర్నరీ సర్జన్ ద్వారా ఆధారాలను పరిశీలించగా,అవి నిజంగా జింక భాగాలేనని ధృవపడింది. నిందితుడు విచారణలో తన నేరాన్ని అంగీకరించాడు." వన్యప్రాణి చట్టం కింద కేసు నమోదు నిందితుడిపై వన్యప్రాణి (రక్షణ) చట్టం-1972 లోని కీలక



సెక్షన్లైన 9, 39, 51, 57 కింద కేసు నమోదు చేసినట్లు రేంజ్ ఆఫీసర్ తెలిపారు. ముఖ్య హెచ్చరిక" వన్యప్రాణుల సంరక్షణ విషయంలో ఎటువంటి మినహాయింపు ఉండదు. అడవి జంతువులను వేటాడినా లేదా వాటిని అక్రమంగా కలిగి ఉన్నా చట్టాన్ని ఉల్లంఘించిన వారి పై కఠిన చర్యలు తప్పవు. వన్యప్రాణి నేరాలకు పాల్పడిన వారికి తప్పకుండా జైలు శిక్ష ఉంటుంది" అని కొడిమ్యాల ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ – గులాం మొయినుద్దీన్ స్పష్టం చేశారు.

## సంఘం అంటే కుటుంబం, ఎవరికి ఏ సమస్య వచ్చినా అండగా ఉంటాం

**– ఒక్క కంటికి కన్నీరు కారిన వంద చేతులతో తుడుస్తాం,**

**– స్వర్గీయ, జంపాల లక్ష్మణ్, కుటుంబానికి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 నూతన కమిటీ ఆర్థిక భరోసా,**

కొత్తగూడెం ఆర్ సి, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవి పల్లి,మండల కేంద్రంలోని, హేమ చంద్రపురంలో ఇటీవల అనారోగ్య కారణాల రీత్యా మరణించిన జంపాల లక్ష్మణ్ కుటుంబానికి జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 నూతనంగా ఎన్నికైన కమిటీ ఈరోజు మంగళవారం ఆ కుటుంబాన్ని పరామర్శి ంచి జిల్లా సంఘం మీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇస్తూ ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు, తూముల శ్రీనివాస్ పాతిక కేజీల బియ్యం, తూముల సదానందం పాతిక కేజీల బియ్యం కలిపి మొత్తంగా 50 కేజీల బియ్యాన్ని మృతి చెందిన కుటుంబ సభ్యులకు అందించారు. జిల్లా నాయకులు మాట్లాడుతూ మన సంఘాలలో ఏ ఒక్కరికి ఆపద వచ్చిన సంఘ సభ్యులు అందరూ పాలుపంచుకొని కష్టాల్లో కన్నీటి తుడుప అవుతారని వారి సమస్యలు పూర్తిగా తీర్చలేకపోయినా ఎంతో కొంత అండగా ఉంటారని ఎటువంటి సమస్య వచ్చినా జిల్లా కమిటీకి తెలియజేయాలని కోరారు. కొద్ది రోజుల్లో మరల జిల్లా కమిటీ సంఘ సభ్యులతో చర్చించి ఆర్థిక సాయం మళ్ళీ అందజే స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు తూముల శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు



తూముల సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ నాగేశ్వరరావు, జిల్లా గౌరవ సలహాదారులు కురుమెల్ల వెంకటయ్య, కురుమెల్ల శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు మంతెన శాంతారావు,జిల్లా అధికార ప్రతినిధి సోమనపల్లి వెంకటేశ్వర్లు ( ఎస్,వి) లక్ష్మీదేవి పల్లి అధ్యక్షులు ముత్యాల వేణు,జిల్లా ప్రచార కార్యదర్శి సంగేపు భీమరాజు, కడియాల పుల్లయ్య, కొదురుపాక రమేష్, సోమనపల్లి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు కొలికపాక అప్పారావు, ముత్యాల రమేష్, హరి, దుర్గాప్రసాద్, అవుదుర్తి శ్యామ్, సారంపల్లి దేశిక్, తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు తీర్చకుంటే పోరుబాట

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి
- వంగ మహేందర్ రెడ్డి అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ

నంగునూరు, నవంబర్ 4(తెలంగాణ పత్రిక):

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పోరుబాట తప్పదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి స్పష్టం చేశారు. పీ ఆర్ టీ యూ టీ ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన వంగ మహేందర్ రెడ్డి అభినందన సభ సోమవారం రాత్రి సిద్ధిపేటలోని పీ ఆర్ టీ యూ భవన్‌లో జరిగింది. పీ ఆర్ టీ యూ టీ ఎస్ సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి అదరాసుపల్లి శశిధర శర్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పింగళి శ్రీపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా ఉపాధ్యాయులకు నిరంతరం సేవ చేస్తున్న యువ నాయకుడు వంగ మహేందర్ రెడ్డి సేవలు పీ ఆర్ టీ యూ టీ ఎస్ సంఘానికి ఉపయోగించుకోవడానికి అధికార ప్రతినిధిగా నియమించినట్లు తెలిపారు. గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వంగ మహేందర్ రెడ్డి ఓటమి పాలైనప్పటికీ ప్రజాస్వామ్య స్ఫూర్తితో నిరంతరం ఉపాధ్యాయులకు పాఠశాలలకు సేవలందించడం అభినందనీయమని తెలిపారు. గత ఎన్నికల ప్రచారంలో ఉపాధ్యాయుల పెండింగ్ డీ ఏ లు మూడు నెలల్లోపు చెల్లిస్తామని, సీ పీ ఎస్ రద్దు చేస్తామని,హెల్త్ కార్డులు మంజూరు చేస్తామని, నెలలోపు అన్ని హామీలు నెరవేరుస్తామని మేనిఫెస్టోలో పొందుపరిచారని తెలిపారు. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలని రెండు సంవత్సరాలు వేచి చూశామని చెప్పారు.డిసెంబర్ 9 లోపు ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుంటే పీ ఆర్ టీ యూ టీ ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్మిస్తామని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ, పీ ఆర్ టీ యూ సంఘాలకు







ఇచ్చిన మాట ప్రకారం కనీసం నెలకు రూ.700 కోట్లు ప్రభుత్వం విడుదల చేయకపోవడం విచారకరమని చెప్పారు. డిసెంబర్ 9వ తేదీ లోపు పెండింగ్ బిల్లులన్నీ చెల్లించి సమస్యలు పరిష్కరించాల్సిందే అన్నారు.

**పీఆర్టీయూకు ప్రాథమిక సభ్యులే అధిష్టానం**

శాసనమండలిలో 40 మంది ఎమ్మెల్సీలలో 39 మంది ఎమ్మెల్సీలు వివిధ పార్టీలకు చెందిన వారేనని ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్సీలు కూడా పార్టీల కండువాలు కప్పుకొని ఉపాధ్యాయుల గొంతుకను వినిపించలేని దుస్థితి నెలకొందన్నారు. ఉపాధ్యాయుల పక్షాన తాను నిలబడుతున్నానని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలే తన ఎజెండా అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యా వ్యవస్థను రక్షించడమే తన ఏకైక లక్ష్యమని శ్రీపాల్ రెడ్డి ప్రకటించారు. నిజాయితీతో ఉపాధ్యాయులకు సేవ చేయాలని ఆలోచనలు వంగ మహేందర్ రెడ్డిని భవిష్యత్తులో శాసనమండలి సభ్యునిగా ఎన్నుకోవాలని శ్రీపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. పీ ఆర్ టీ యూ టీ ఎస్ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపోటములు సహజం అన్నారు. తను ఓటమి పాలైనా పీ ఆర్ టీ యూ తనకు దిశ, ఉపాధ్యాయుల సేవే తన లక్ష్యమని తెలిపారు. పీ ఆర్ టీ యూ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన గౌరవ శాసనమండలి సభ్యులు పింగిలి శ్రీపాల్ రెడ్డి, రాష్ట్ర శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పుల్గం దామోదర్ రెడ్డి, సుంకరి బిక్షం గౌడ్ లకు మహేందర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. పీ ఆర్ టీ యూ టీ ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమితులైన వంగ మహేందర్ రెడ్డిని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా గజమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ సిద్దిపేట జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి అదరాసు పల్లి శశిధర శర్మ, రాష్ట్ర ఆడిట్ కమిటీ చైర్మన్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పత్రిక సంపాదక వర్గ సభ్యురాలు లక్కిరెడ్డి విజయ, సోషల్ మీడియా సిద్దిపేట జిల్లా కోఆర్డినేటర్ నీరడి లక్ష్మీనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సురేందర్ రెడ్డి, హన్మారెడ్డి, ఆస లక్ష్మణ్, పన్యాల శ్రీనివాస్ రెడ్డి, నీలం శ్రీనివాస్, మాలతి, కత్తుల బాపురెడ్డి, నర్సింహారెడ్డి, నాజిం బాబా వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వంగ వెంకట్రాంరెడ్డి, దశరథం, పార్థసారథి, రవీందర్ రెడ్డి, బొల్లం రాజశేఖర్, నర్ర రామచంద్రారెడ్డి, కూరెళ్ళ శ్రీనివాసరెడ్డి, మురికి రాజిరెడ్డి నర్సింలు ఎర్రవెల్లి శ్రీనివాస్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ గౌడ్, కేవీఎన్ రెడ్డి, వెంకటేశ్, చంద్రారెడ్డి, మహాదేవ రాజ్, మల్లారెడ్డి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వరుస ప్రమాదాలతోనైనా ప్రభుత్వం కళ్లు తెరవాలి

- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్
- బాధిత కుటుంబాలకు సిపిఐ తరపున సంతాపం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, నవంబర్ 4:

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పరిధిలోని మీర్జాగూడ గేటు వద్ద సోమవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మృతి చెందిన వారికి సిపిఐ కుత్బుల్లాపూర్ నియోజక వర్గ సమితి తరపున గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయం వద్ద సోమవారం నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మాట్లాడుతూ, వరుసగా జరుగుతున్న బస్సు ప్రమాదాలు సమాజాన్ని కలవరపెడుతున్నాయని, ప్రతి ప్రమాదానికీ కారణం అధికారుల నిర్లక్ష్యమేనని విమర్శించారు. ప్రమాదం జరిగిన



సమయంలో హడావుడిగా చర్యలు తీసు కున్నా, అనంతరం రోడ్ల పరిస్థితులపై ఎటువంటి పర్యవేక్షణ ఉండకపోవడంతో ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని తెలిపారు. భారీ గుంతలు, రోడ్డు మరమ్మతుల లోపం వంటి కారణాలతో అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా పేరుతో డబ్బులు ఇచ్చి బాధ్యత నుంచి తప్పించుకోకుండా, నిర్లక్ష్యానికి కారణమైన అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. రవాణా శాఖ అధికారులు నిత్యం వాహనాల తనిఖీలు నిర్వహిస్తే, భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు నివారించవచ్చని సూచించారు. ఒకే కుటుంబం చనిపోవడం,అనేక మంది తమ కుటుంబ సభ్యులను కోల్పోవడం హృదయ విదారకమని బాధ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యదర్శి కె. స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, సిపిఐ నాయకులు హరీష్ రెడ్డి, మల్లారెడ్డి, గౌస్, ఎల్లయ్య, వెంకటేష్, జంబు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రామంచ కార్యక్రమాలు ఆదర్శనీయం ఎంఈఓ తిరుపతి

- విద్యార్థులకు క్రీడా దుస్తుల పంపిణీ

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 04 (తెలంగాణ పత్రిక):

పాఠశాలలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రామంచ ఉపాధ్యాయులు చేస్తున్న కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని చిన్నకోడూరు మండల విద్యాశాఖ అధికారి తిరుపతి అన్నారు. సిద్దిపేటజిల్లా చిన్నకోడూరు మండలంలోని రామంచ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళ వారం క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. చిన్నకోడూరు ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లక్ష్మయ్య, ఎంఈఓ తిరుపతి విద్యార్థులకు రూ.18 వేల విలువ చేసే క్రీడా దుస్తులను 40 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి తిరుపతి మాట్లాడుతూ రామంచ పాఠశాల విద్యార్థుల సంఖ్య పరంగా మండలంలో మూడవ స్థానంలో ఉందని తెలిపారు.




సిద్దిపేట పట్టణానికి సమీపంలో ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య తగ్గకుండా ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమన్నారు. పాఠశాలలో విద్యతో పాటు, ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారన్నారు. పాఠశాలకు తల్లిదండ్రుల సహకారం బాగుందన్నారు. చాలామంది తల్లిదండ్రులు పిల్లల కోసం డబ్బులు, ఆస్తులు సంపాదించాలి అనుకుంటారని, సరైంది కాదని చెప్పారు. పిల్లలను ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దే విధంగా మంచి విద్యను అందించాలన్నారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు



లక్ష్మయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందిస్తున్న చేయూతను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లలను ప్రతిరోజు పాఠశాలకు పంపించాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు యాంసాని వెంకట సురేశ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెచ్.ఎం.అబ్దుల్లా షరీఫ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ప్రేమలత, ఉపాధ్యాయులు సునీత, నాగమణి, వరప్రసాద్, యాదయ్య, స్వరూప, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఛలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం చేయాలి కరపత్రం ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు కట్టేకోలా మధు

పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక)

నవంబర్ 26 న జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఢిల్లీలో చేపట్టిన రాజ్యాంగ హక్కుల సాధన ను విజయవంతం చేయాలనీ జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కట్టేకోలా మధు అన్నారు. మంగళవారం పెద్దపల్లి పాత మండల పరిషత్ కార్యాలయంలో ఛలో ఢిల్లీ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పార్లమెంట్ కు అంబేద్కర్ పేరు పెట్టాలని, జాతీయ స్థాయిలో మాలల కమిషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేసారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ చట్టం తీసుకొని రావాలని, ఎస్సి రిజర్వేషన్ స్థానాన్ని 15 నుండి 20% శాతనికి పెంచాలన్నారు.ఢిల్లీ లోనీ జంతర్ మంతర్ వద్ద జరిగే సభలో మాలలు ప్రతి ఒక్కరు పాల్గొనీ విజయవంతం చేయాలనీ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆముల శ్రీనివాస్,రాష్ట్ర నాయకులు మద్దెల నర్సయ్య, గీస రాజు,రామకృష్ణ, రాజన్న, సురేష్, సాంబ శివ రావు,అప్పల పోచ మల్లయ్య తో పాటు జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## మోడల్ స్కూలును సందర్శించిన ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ వి. రమణారావు






పెద్దపల్లి, ఆర్సి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక)

సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి మోడల్ స్కూల్ ను మంగళవారం రోజున ఇంటర్మీడియట్ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్ స్పెషల్ ఆఫీసర్ వి.రమణారావు సందర్శించారు. ఇందులో పిల్లల హాజరు శాతం, వివిధ రకాల రికార్డులను ప్రాక్టికల్ ల్యాబ్ లను పరిశీలించారు.ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి బోధన విధానాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా. గోల్డి బాల్బీర్ కౌర్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఏన్కూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం



ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 04:

మంగళవారం నాడు ఏన్కూరు మండలంలోని ప్రాథమిక ఆరోగ్యలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొనడం జరిగింది. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, వ్యక్తిగత హైజీన్ పెంపొందించడం. స్వచ్ఛ భారత్ వల్ల మెరుగైన మహిళల భద్రత, పిల్లల ఆరోగ్యంపై ప్రభావం, పారిశుద్ధ్య కార్మికుల గౌరవం పెరిగింది.ప్రాముఖ్యత ప్రాజెక్టులు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అమలు చేస్తున్నారు – "స్వచ్ఛ్ భారత్ గ్రమీణ్", "స్వచ్ఛ్ భారత్ అర్బన్" వంటి విభాగాలుగా పారిశుద్ధ్యంపై అవగాహన పెంపొందిం చడం, వ్యక్తిగత మరియు సామాజిక వైఖరిలో మార్పును తీసుకురావడమే ముఖ్య ఉద్దేశం మనీ డాక్టర్ రాములు తెలిపారు.స్వచ్ఛభారత్ తరపున స్థానిక బిజెపి యువ నాయకులు, నల్లబోతుక రమేష్, కొవ్వూరి నాగేశ్వరరావు, పిహెచ్‌సి సిబ్బంది, ఆశా, ఎంపిహెచ్ఎ (మహిళ,పురుషులు), ఎంఎల్‌హెచ్‌పి లు, సూపర్‌వైజర్లు, వైద్య అధికారుల సహాయంతో పిహెచ్‌సి ఏన్కూరులో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హరీష్ రావును పరామర్శించిన ఏన్కూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు



ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 04:

ఏన్కూరు మండల బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మంగళవారం మాజీ మంత్రివర్యులు, ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను హైదరాబాద్‌లోని వారి నివాసంలో కలిసి పరామర్శించారు. ఇటీవల హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూసిన నేపథ్యంలో, నాయకులు పుష్పగుచ్ఛం సమర్పించి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా దిశ కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, మాజీ ఎంపిటిసి వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు భూక్య శివ, భూక్య బాలాజీ, నాయకులు కూరాకుల వెంకటేశ్వర్లు, పూర్ణకంటి నాగరాజు, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, భూక్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన



గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)

మండలంలోని అంబాల, గుండాలలో ఐకెపి, పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి ఏ శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులకు పలు సలహాలు సూచనలు చేశారు. అనంతరం మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పర్యవేక్షించి త్వరితగతిన నిర్మాణాలను పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.చండీ రాణి, మండల వ్యవసాయ అధికారి సూరజ్, ఏఈఓ సోమప్ప, పంచాయతీ కార్య దర్శులు ఎండి మునావర్ దయాకర్ రెడ్డి, ఇస్మాయిల్, నరుద్దీన్ పి ఎస్ ఎస్ సి ఈ ఓ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో ఆధార్ సెంటర్ ప్రారంభ కార్యక్రమం




నేరేడుచర్ల: నవంబర్ 4 తెలంగాణ పత్రిక

నేరేడుచర్ల మున్సిపాలిటీలో దొడ్ల డైరీమిల్క్ సెంటర్ పక్కన న్యూ ఆధార్ సెంటర్ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఓపెనింగ్ కార్యక్రమంలొ మాజీ మున్సిపాలిటీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్, మంద బిక్షం, గోపగాని మారయ్యగౌడ్ తక్కెళ్ళ నాగార్జున కొమరాజు లక్ష్మయ్యలు పాల్గొనడం జరిగినది.

## మంత్రి అడ్లూరిని కలిసిన పోలేపాక కమలాకర్



హైదరాబాద్, నవంబర్ 04, తెలంగాణ పత్రిక:

తెలంగాణ రాష్ట్ర ఎస్సి, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను సోమవారం మినిస్టర్ క్వార్టర్స్‌లో మర్యాదపూర్వకంగా కలిసిన పోలేపాక కమలాకర్. గొపనుదాస్ శ్రీరామ్, సృజన ఉద్యోగ బదిలీకి సంబంధించిన సమస్యను మంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, సమస్య పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## కంది రోడ్డు ప్రమాదంలో వృద్రాలు మృతి



సంగారెడ్డి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి...

సంగారెడ్డి జిల్లా కంది మండలం మంగళవారం ఆర్టిఏ కార్యాలయం సమీపంలోని ముందు రోడ్డు దాటుతుండగా ఆమె లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన లక్ష్మీబాయి (70) అనే వృద్ధురాలిని భారీ క్రేన్ ఢీకొనడంతో అక్కడిక క్కడే మృతి చెందింది. ఈ ఘటన పై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**
**- రైతుల ప్రయోజనాల దృష్ట్యా బంద్‌లో ఎవరూ పాల్గొనరాదు**

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి నవంబర్ 4 తెలంగాణ పత్రిక

జిన్నింగ్ మిల్లులు యథావిధిగా కొనసాగించాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. మంగళ వారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరం లో జిల్లాలోని జిన్నింగ్ మిల్లుల యాజ మాన్య ప్రతినిధులు, మార్కెటింగ్ శాఖ అధికారులు, సిసిఐ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నవంబర్ 6వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ పిలుపు నిచ్చిన బంద్ నేపథ్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో జిన్నింగ్ మిల్లులను బంద్ చేయరాదని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మిల్లులను




యథాతథంగా కొనసాగించాలనే నిర్ణయం తీసు కున్నామని తెలిపారు.జిల్లాలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 రకాల సమస్యలు లేకపోవడంతో, బంద్ అవసరం లేదని పేర్కొన్నారు. ఇప్పటికే జిల్లాలోని రైతులు వర్షాల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటు న్నందున, పత్తి కొనుగోలు ప్రాసెసింగ్ ప్రక్రియలో అంతరాయం కలగకుండా అన్ని మిల్లులు నిరాటంకంగా పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులు పత్తి తేమ శాతం 12% మించకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ అధికారులు తేమ శాతం పై రైతులకు అవగాహన కల్పించి, పత్తి నాణ్యతను కాపాడే విధంగా సూచనలు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అదేవిధంగా మార్కెట్ యార్డులలో పత్తి ఆరబెట్టడాని కి తగిన సౌకర్యాలు కల్పించి, పత్తి తడివేయకుండా అన్ని అవసరమైన చర్యలు తీసుకోవాలని కూడా కలెక్టర్ సూచించారు. నాణ్యమైన పత్తిని తీసుకువచ్చి రైతులు మద్దతు ధర పొందాలని కలెక్టర్ సూచిం చారు. రైతులు సమయానికి పత్తిని మార్కెట్‌కు తీసు కురావడంతో పాటు, మిల్లులు నిరాటంకంగా కొనుగోలు చేయడం ద్వారా జిల్లా వ్యవసాయ ఉత్పత్తి వ్యవస్థ సజావుగా కొనసాగుతుందని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి, సిసిఐ బయ్యర్లు, జిల్లా మార్కెట్ కమిటీల కార్యదర్శులు,జిన్నింగ్ మిల్లుల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## గంజాయి , సరఫరా మరియు అమ్మకానికి పాల్పడిన. నిందితురాలికి 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.1,00,000(లక్ష) జరిమానా

**- కీలక తీర్పును వెలువరించిన ఒకటవ ఆదనపు జిల్లా జడ్జి డా. శివరామ్ ప్రసాద్**
**- స్కూటీ డిక్కీలో 28 కిలోల గంజాయి తరలిస్తూ పట్టుబడ్డ నిందితురాలు.**
**- గంజాయి సరఫరా మరియు అమ్మకానికి పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు: జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ ఐ.పి.ఎస్.**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 04 :-

ఆదిలాబాద్ జిల్లా గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమంగా ఒరిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రా తెలంగాణా రాష్ట్రాల మీదుగా మహారాష్ట్రానికి (వాసిమ్) కు నిందితురాలు తన స్కూటీ డిక్కీ లో 28 కిలో ల ఎండిన గంజాయి ని నిందితురాలు తరలించు చుండంగా తేది 29.02. 2024 న మాన్నాపూర్ దగ్గర వాహనములు తనఖీ చేయు సమయములో పట్టుబడ్డది. అప్పటి గుడిహత్నూర్ ఎస్. ఐ సయెద్ ఇమ్రాన్ , అప్పటి తహసీల్దార్ గారిని సమాచారం ఇచ్చి పోలీస్ బృందంతో కలిసి సంఘటన స్థలంలో పట్టు బడ్డ




నిందితురాలి పై పరిశోధన నిర్వహించారు. తహసీల్దార్ సమక్షంలో నేరస్తు రాలి వద్ద మొత్తం 28 కేజీ గ్రాముల గంజాయి. ఏంఎచ్. 37.ఎ ఈ 6121 నంబర్ గల స్కుటీ స్వాధీనం చేసుకున్నారు. నిందుతురాలు ఒరిస్సా రాష్ట్రం నుండి ఆంధ్రా తెలంగాణా రాష్ట్రాలమీదుగా మహారాష్ట్రానికి (వాసిమ్) కు నిందితురాలు గంజాయిని అక్రమంగ తరలించు చుండంగ పట్టు బడ్డది ఆమె ఇతరులకు కి అమ్మడానికి వెళుతుందని విచారణలో తేలింది. ఎ -1 మోహిని సంతోష్ ఠాక్రె నుండి గంజాయి కొనుగోలు చేసి, మహారాష్ట్ర ప్రాంతాల్లో గంజాయి విక్రయించేది. ఈమె పై గతంలో గంజాయి కేసులు నమోదయ్యాయి. ఈ కేసులో నిందితురాలుకు శిక్ష పడేలా కృషి చేసిన పబ్లిక్ ప్రాసుకుటర్ శ్రీ. సంజయ్ కుమార్ వైరాగరే గారు అప్పటి ఇచ్చోడా సర్కిల్ ఇన్స్పెక్టర్ ఈ. భీమేష్ , అప్పటి గుడిహత్నూర్ ఎస్. ఐ. ఇమ్రాన్ సిమ్స్ ఎస్. ఐ.బాఖీ, కోర్ట్ సిడి ఓ రవీందర్ రెడ్డి లైజన్ ఆఫిసర్ జి. పందరి లను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐ.పి.ఎస్. ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ. పై కేసు లో నిందితురాలి చర్యలు చట్టవిరుద్ధమైనవే కాకుండా, సమాజానికి హానికరమైనవిగా పరిగానీచబడిందని కావున గంజాయి వంటి మత్తు పదార్థాల పెంపకం, సరఫరా, విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి నేరాలకు పాల్పడిన వారెవ్వరూ శిక్ష నుండి తప్పించుకోలేరని తెలిపారు. యువత చెడు అల్లవాట్లకు , ఇటువంటి అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండి, చట్టాన్ని గౌరవించి సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# సర్వే అధికారుల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ కె.హైమావతి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, నవంబర్ 04 (తెలంగాణ పత్రిక):

భూ భారతీ అప్లికేషన్ల డిస్పోజల్లో సర్వే అధికారుల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ కె.హైమావతి తెలిపారు. మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా మరియు మండల సర్వే ల్యాండ్ శాఖ సంబంధించిన కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్ కె హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ఎఫ్ లైన్ పిటిషన్, ఆపిల్స్, డి మార్కెటింగ్ లు, ప్రజావాణి అప్లికేషన్స్ డిస్పోసెల్ ప్రక్రియ గూర్చి ఆరా తీసి గత కొంత కాలంగా పెండింగ్ పిటిషన్లు ఒక ప్రణాళిక ప్రకారం ఫీల్డ్ వెరిఫై చేసి యుద్ధ



ప్రాతిపదకన డిస్పోసెల్ చెయ్యాలని ఆదేశించారు. ప్రతి నెల మండల సర్వేయర్ లు ఆయా తహసిల్దార్ కు టూర్ డైరీలు సమర్పించాలనీ తెలిపారు. టిజిఐఐసి వాళ్లకు అందించిన ల్యాండ్ సర్వేయర్ శాఖలో పెండింగ్ అప్లికేషన్ డిస్పోసెల్ చేయాలి. గతంలోని జిల్లాకు సంబంధించిన సర్వే రికార్డులు అన్ని సేకరించుకుని భద్రపరచుకోవాలనీ సర్వేల్యాండ్ ఏడి వినయ్ కుమార్ ను ఆదేశించారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన అప్లికేషన్స్ ఫీల్డ్ వెరిఫై చేసి డిస్పోజల్ చెయ్యాలని తెలిపారు. కొత్తగా ఎంపికైన లైసెన్స్ సర్వేయర్ లను ఫీల్డ్ విసిట్ చేయించాలని మండల సర్వే అధికారులు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. సర్వే శాఖపైన ఉన్న అపోహలు అన్ని తొలగిస్తూ శ్రద్ధగా ప్రతి అధికారి విధులు సక్రమంగా నిర్వహించాలని విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వారం సమీక్ష నిర్వహిస్తామని సర్వే శాఖలో పెండింగ్ అప్లికేషన్లు డిసెంబర్ లోపు డిస్పోజల్ చెయ్యాలని ఆదేశించారు.

# వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**- పత్తి కొనుగోలు లో ఆంక్షలు ఎత్తివేయాలి**
**- లక్షలాది మంది తో జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి**

ఏన్కూర్ తెలంగాణ పత్రిక నవంబర్ 04:

సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంత్ రావు ఏన్కుర్ లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అకాల వర్షాలతో రైతుల పంటలకు తీవ్ర నష్టం జరిగిందని వారిని ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాలతో పత్తి పంటలకు పూర్తిగా నష్టం జరిగిందని మార్కెట్లో రైతులు అమ్మే పత్తి విషయంలో ఆనేక ఆంక్షలు విదిస్తున్నారని 11 క్వింటల నుండి 7 క్వింటల యకరం పత్తి వరకే అమ్మలనే నిబంధనను ఎత్తివేయాలన్నారు. రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశంలో ఏర్పడి 100 సం రాలు పూర్తి అవుతున్న సందర్భంగా డిసెంబర్ లో ఖమ్మం లో లక్షలాది మంది తో జరిగే



భారీ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, జిల్లా సమితి సబ్యులు అమారనేని వీరభద్రం, మండల సహాయ కార్యదర్శి బాణోత్ రాంబాబు, మదినేని వెంకన్న, బొగినబోయిన నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మట్టిబిడ్డల కష్టాలు: రాజుగూడెంలో ఆదివాసి గిరిజన సంఘం ముఖ్య సమావేశం

**-"మాకు పింఛన్లు ఎప్పుడొచ్చేను? పత్తి, వరి నష్టానికి దిక్కెవరు?"**

**- ప్రభుత్వాన్ని నిలదీసిన ఆదివాసులు.**

తెలంగాణ పత్రిక ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో జితేందర్ నవంబర్ 4 :

మంచిర్యాల జిల్లా, దండేపల్లి మండలం, రాజుగూడెం గ్రామం మంగళవారం నాడు ఆదివాసి గిరిజనుల ఆందోళనకు వేదికైంది. సమస్యలతో సతమతమవుతున్న మట్టిబిడ్డలు తమ బాధలను సంఘం ముఖ్య సమావేశం ద్వారా జిల్లా నాయకత్వం ముందు బలంగా వినిపించారు. జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అబ్దుల్లా ముఖ్య అతిథిగా హాజరైన ఈ సమావేశంలో గిరిజనులు తమ గుండెల్లోని ఆవేదనను వెళ్లగక్కారు. ఆదివాసులు లేవనెత్తిన ప్రధాన సమస్య పెన్షన్లు. "అర్హత ఉన్నా, వృద్ధులుగా మేము పడుతున్న కష్టాలు ప్రభుత్వానికి పట్టవా? కొంతమందికి ఇప్పటికీ పింఛన్లు అందడం లేదు" అంటూ గిరిజనులు అబ్దుల్లా దృష్టికి తీసుకువచ్చారు. వృద్ధాప్యంలో తమకు ఏకైక ఆధారం పింఛనే అని, దానిని కూడా



ఆలస్యం చేయడం దారుణమని వారు వాపోయారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు గిరిజన రైతులను కోలుకోలేని దెబ్బ తీశాయి. "మా వరి, పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. పెట్టుబడి కూడా తిరిగి రాలేదు. అప్పుల భారం పడింది" అని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "అధికారులు ఎక్కడ? సర్వే ఎప్పుడు?" అంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన ఆదివాసులు... వెంటనే వ్యవసాయ అధికారుల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి, నష్టం అంచనా వేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి, నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకోవాలని వారు గట్టిగా నినదించారు. సంఘం హామీ: "నేను మీతోనే ఉంటాను!" ఈ సందర్భంగా మాట్లాడిన దండేపల్లి మండల అధ్యక్షులు కనక యేసు భాయి, ఆదివాసులకు భరోసా ఇచ్చారు. "మండలంలోని ప్రతి ఆదివాసి సమస్య నా సమస్య. మీ కష్టం తీరే వరకు సంఘం తరఫున నేను పోరాడుతాను. ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదు."- కనక యేసు భాయి, మండల అధ్యక్షులు. జిల్లా ఉపాధ్యక్షులు ఎస్కే అబ్దుల్లా మాట్లాడుతూ, గిరిజనుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పెన్షన్లు, పంట నష్ట పరిహారం తక్షణమే అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కొమరం లక్ష్మి, కనుక రమాదేవి, అజ్మీరా హరి, కొట్నాక దీపక్ రావు, కొట్నాక పెద్ద జలపతి, మండల కార్యదర్శి కొట్నాక జలపతి పటేల్‌తో సహా పలువురు సంఘ సభ్యులు, బాధిత గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ డిమాండ్లపై ప్రభుత్వం ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి

**-జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో**

**-ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా కంటోన్మెంట్ ఏమ్మెల్యే గణేష్ డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తో కలిసి పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కలిపించడంతో పాటు పదేండ్లలో బీఆర్ఎస్ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు అందించడం జరుగుతుంది అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆత్మ గౌరవం పెంచే విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పెద్దపీట వేస్తున్నామని అలాగే రాష్ట్రం లో మహిళలందరినీ



కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని ఆమె తెలిపారు. మహిళా సంఘాల ద్వారా వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ



రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే నవీన్ యాదవ్ ను గెలిపించాల్సిన బాధ్యత ప్రతి ఓటరు పైన ఉంది, అని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసంతో ఉన్నారు. రాబోయే ఉపఎన్నికలో ఈ విశ్వాసం ఓటు రూపంలో ప్రతిఫలించి, నవీన్ యాదవ్ ఘన విజయం సాధిస్తారని తెలిపారు.

# యువత ఉద్యోగం కోసం కాదు, ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి: చంద్రశేఖర్,అదనపు కలెక్టర్

**-కలెక్టరేట్లో ఘనంగా యువజన ఉత్సవాలు.**

సంగారెడ్డి సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక)ప్రతినిధి.....

విద్యార్థులు, యువత మంచి ఉద్యోగాలు సాధించాలన్న ఏకైక లక్ష్యంతో పని చేస్తున్నారని శ్రమిస్తున్నారని ఉద్యోగాల సాధనకు కాదు ఉద్యోగాల కల్పన కోసం శ్రమించాలని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ) చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా యువజన సంక్షేమ క్రీడల శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి కలెక్టరేట్లో జరిగిన జిల్లా యువజన ఉత్సవాలు, సైన్స్ ఫెయిర్ - 2025 కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. స్వామి వివేకానంద స్ఫూర్తి ని భవిష్యత్తు తరాలకు అందజేయడం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థులు, యువత సంక్షేమం కోసం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిందన్నారు. విద్యార్థులు,యువత లో చైతన్యం నింపేందుకు కోసం యువజన ఉత్సవాలలో భాగంయువజన ఉత్సవాలలో



భాగంగా జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, కవిత పోటీలు నిర్వహించడం ఇట్టి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కవిత్వానికి, నాట్యానికి కలలకు మనిషిని కదిలించే శక్తి ఉంటుందన్నారు. యువ నోత్సవాల్లో భాగంగా వివిధ కళా పోటీలతోపాటు



సైన్స్ ఫెయిర్ నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించి ఉన్నత స్థాయికి ఎదిగేలా చేయడం కోసం ప్రభుత్వం యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ అధికారి మొహమ్మద్ ఖాసిం, రాష్ట్ర యువజన సంఘాల నాయకుడు కూన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి దర్శించుకున్న కలెక్టర్ కుమార్ దీపక్

**-భక్తుల సౌకర్యార్థం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలి**

తెలంగాణ పత్రిక నవంబర్ 4 దండేపల్లి

రెండవ అన్నవరంగా పేరుగాంచిన దండేపల్లి మండలం గూడెం శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. మంగళవారం ఆలయ ఈ.ఓ. శ్రీనివాస్ తో కలిసి సత్యనారాయణ స్వామిని దర్శించుకుని కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో చేపట్టిన ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆలయానికి దాదాపు 1 లక్ష మంది వరకు భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున పోలీసు బందోబస్తు, త్రాగునీరు, భారీకేడ్లు, ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ



ఘటనలకు తావు లేకుండా అగ్నిమాపక వాహనాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన పూజా స్థలం, సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. అనంతరం మండలంలోని ద్వారక గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో చేపట్టిన షెడ్యూల్డ్ తెగల సంక్షేమ వసతి గృహ భవన నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలను



సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజన నిర్వహణ, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యా బోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఈవో సంకటాల శ్రీనివాస్ అర్చకులు ఆలయ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు,

# మొక్కలు నాటండి మానవాళికి ప్రాణవాయువు అందించండి



మందమర్రి టౌన్ సెప్టెంబర్ 04 (తెలంగాణ పత్రిక )

మందమర్రి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన ఉన్న ప్రదేశంలో సదా సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో 100 రోజులు మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా రోజుకు మూడు మొక్కలు నాటాలని లక్ష్యంతో మంగళవారం 49వ రోజు దేవరపల్లి ప్రభాకర్ తెలంగాణ గళం పాత్రికేయునితో మొక్కలు నాటించి, నీరు పోయడం జరిగింది. ఈ సందర్భంగా సదా సేవా ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సంఘి సంతోష్ మాట్లాడుతూ.. వృక్షో రక్షిత రక్షితః అన్నారు పెద్దలు. వృక్షాన్ని రక్షిస్తే అది మానవాళికి ప్రాణవాయువునిస్తుందని పుట్టినరోజులు, పండుగల లాంటి శుభ దినాలలో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని, అవి పెరిగి పెద్దగా అయితే మానవాళికి స్వచ్ఛమైన ప్రాణవాయువును అందిస్తూ, శ్వాసకోస వ్యాధుల భారీ నుండి రక్షించుకోగలుగుతామని, భవిష్యత్ తరాలకు ఫలాలతోపాటు నీడనిస్తుందని, ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలని ఈ సందర్భంగా సూచించారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్అక్టోబర్ 4 తెలంగాణ పత్రిక

యూసఫ్ గూడ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం లో మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలసి పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డం రవికుమార్ తవిడబోయిన గిరిబాబు కాంగ్రెస్ పార్టీ రామంతపూర్ ఇంచార్జ్, పబ్బోజు బిక్షపతి చారి విశ్వబ్రాహ్మణ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్షులు

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు



నేరేడుచర్ల: నవంబర్ 4 తెలంగాణ పత్రిక

నేరేడు చర్ల మండల పరిధిలోని నీమేడారం గ్రామంలో మంగళవారం నాడు పశువుల గాళికుంటు వ్యాధి నివారణ టీకా కార్యక్రమం మండల డాక్టర్ నరేష్ కొనసాగుతున్న సందర్భంలో జిల్లా అధికారులైన డి. శ్రీనివాస్ రావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.టీకా కార్యక్రమం నిర్వహణ విధానాన్ని, పశువుల నమోదు ప్రక్రియను, టీకా సరఫరా, రికార్డు నిర్వహణ వంటి అంశాలను ఆయన పరిశీలించారు. గ్రామంలోని రైతులతో మాట్లాడి టీకా కార్యక్రమంపై వారి అభిప్రాయాలను సేకరించారు.జిల్లా అధికారి మాట్లాడుతూ, "పశువుల ఆరోగ్యం రైతు ఆర్థికాభివృద్ధికి మూలం. ప్రతి గ్రామంలోనూ ఈ టీకా కార్యక్రమం సమర్థవంతంగా అమలవ్వాలని" అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర భుజంగరావు, గోపాలమిత్ర సాయి కృష్ణ, అలాగే పెంచికల దిన్న గ్రామం నుండి వెటర్నరీ సిబ్బంది స్వప్న, వంశీ కృష్ణ పాల్గొన్నారు.

## " రైతులు పండించిన పంటలను గోదాంలో నిల్వ చేసుకోవాలి"




సదాశివనగర్, నవంబర్4 తెలంగాణ పత్రిక):
రైతులు పండించిన పంటలకు నిల్వ చేసుకోవడం కొరకు ప్రభుత్వం గోదాములను ఏర్పాటు చేస్తుందని ఇనిస్టిట్యూట్ ఆఫ్ కోపరేటివ్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం డైరెక్టర్ శ్యాంకుమార్ అన్నారు.మంగళవారం సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి సహకార సంఘం చైర్మెన్ సదాశివారెడ్డి ఆధ్వర్యంలో రైతులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను గోదాంలో నిల్వ చేసుకోవడం వలన విస్తృతమైన ప్రయోజనాలు పొందవచ్చని సూచించారు.రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పంటలను అమ్ముకునే సమయంలో గిట్టుబాటు ధర లేక పంటల నిర్వహణపై కోరవడి తక్కువ ధరకే అమ్ముకుంటున్నారని తెలియజేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిడ్డంగుల నియంత్రణ సంస్థను ఏర్పాటు చేశాయన్నారు.రైతులు పండించిన పంటలు గిట్టుబాటు ధర వచ్చేవరకు నిలువ చేసుకోవచ్చని తర్వాత అమ్ముకోవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్ట్రార్ లక్ష్మణ్,సెక్రటరీ భైరయ్య,డైరెక్టర్లు బక్కన్నగారి భాస్కర్,బత్తుల రాములు,ప్రవీణ్ రెడ్డి,ఉమామహేశ్వర్ రావు,కృష్ణ రెడ్డి,రైతులు,పాల్గొన్నారు.

## క్షత్రియుల మద్దతుతో బిజెపి అభ్యర్థి దీపక్ రెడ్డి విజయం ఖాయం : అల్లూరి రామరాజు

కూకట్‌పల్లి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)



జూబ్లీహిల్స్ అసెంబ్లీ బై ఎలక్షన్స్ సందర్భంగా క్షత్రియ కమ్యూనిటీతో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ, పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రరావు ప్రభృతులతో మంగళవారం ఏర్పాటైన కీలక సమావేశంలో భారతీయ జనతా పార్టీ మేడ్చల్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు అల్లూరి రామరాజు పాల్గొని పార్టీ అభ్యర్థి ఎల్.దీపక్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు వివిధ అంశాలపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా అల్లూరి రామరాజు మాట్లాడుతూ, ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి దీపక్ రెడ్డి మంచి మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించడం ఖాయమన్నారు. అన్నివర్గాల ప్రజలు భారతీయ జనతా పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. బిజెపితోనే సుస్థిర పాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమం సాధ్యపడుతుందని నియోజకవర్గం ప్రజలు గట్టిగా నమ్ముతున్నారని తెలిపారు. నియోజకవర్గంలో బలంగా ఉన్న క్షత్రియులు దీపక్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని అల్లూరి రామరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు, క్షత్రియులు, పెద్దసంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన భీమారం గ్రామ ప్రజలు




భీమారం నవంబర్ 04 (తెలంగాణ పత్రిక):
భీమారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతం లో సోమవారం తెల్లవారుజామున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం ఖానాపూర్ స్టేజి వద్ద ఆర్టీసీ బస్సు ప్రమాద ఘటనలో 19 మంది మృతి చెందిన ఘటన చాలా దురదృష్టంకరం అని అంతే కాకుండా చాలా మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారని భీమారం ఎస్ ఐ శ్వేతా అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలపి మౌనం పాటిస్తూ పుష్పాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో భీమారం మండల ఎస్ ఐ కే శ్వేతా, భీమారం మండల యువకులు కొక్కుల నరేష్, కేశవేణి సత్యం, మెండే మల్లేష్, కొత్త సత్తి రెడ్డి, వేల్పుల శ్రీనివాస్, గుడిమల్ల నరహరి, శంకర్ నాయక్, పోలీస్ సిబ్బంది,గ్రామ యువకులు , ట్రాలీ , ఆటో యూనియన్ సంఘం సభ్యులు జంగపెల్లి రాజబాపు, కాల్వ శ్రీనివాస్, గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వరి కోత యంత్రాల ఏజెంట్ల బారి నుంచి రైతాంగాన్ని కాపాడండి

**-స్థానిక తహసీల్దారు మరియు వ్యవసాయ అధికారులు జోక్యం చేసుకోవాలి**

నేరేడుచర్ల : నవంబర్ 4 తెలంగాణ పత్రిక
వరి కోత యంత్రాల ఏజ0ట్ల పేరుతో రైతులను దోపిడీ చేస్తున్న ఏజెంట్ల నుంచి, రైతాంగాన్ని కాపాడాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ధూళిపాళ ధనుంజయ నాయుడు, బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు కంటెస్టెడ్ ఎమ్మెల్యే రాపోలు నవీన్ కుమార్ స్థానిక తహసీల్దారు ను అలాగే వ్యవసాయ శాఖ అధికారులను కోరారు. మంగళవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల లో పలువురు రైతులతో కలిసి పొలాలను కోస్తున్న వరి కోత యంత్రాల యజమానులతో మాట్లాడిన సందర్భంగా అనేక విషయాలు తమ దృష్టిలోకి వచ్చాయని ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుంచి వరి కోత యంత్రాలను గంటలకు 2500 చెల్లిస్తామని గంటకు వంద రూపాయలు కమిషన్ ఇచ్చే ఒప్పందంతో వరి కోత యంత్రాలు తెచ్చి ఈ



ప్రాంతంలో వాతావరణాన్ని చూసి మబ్బుల పట్టి ఉంటే చిన్న చిన్న చినుకులు రాలితే అవాంతం ఒక్కసారిగా గంటకు 3500 నుంచి 4000 రూపాయలు వసూలు చేస్తూ రైతులు నిలువురా దోపిడీ చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంవత్సరం అతివృష్టి వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని ఒకపక్క మిర్చి తోటలు పత్తి తోటలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని మరోపక్క అతి వర్షాల వల్ల వరి పంట దిగుబడి తగ్గిందని ఇటీవల వచ్చిన మెంథా తుఫాను వల్ల వరి పొలాలు పూర్తిగా పడిపోయాయని పడిపోయిన వరి పొలాన్ని కోయాలంటే ప్రతి ఎకరానికి అదనంగా మరొక అరగంట సమయం ఎక్కువ పట్టడం వల్ల ఖర్చు రెండింతలు అవుతుందని దానికి తోడు వరి కోత యంత్రాల ఏజెంట్ల దోపిడీ.. ఇవన్నీ కూడా రైతును ఆత్మహత్యకు పురిగలిపే అంశాలని సంబంధిత అధికారులు గమనంలో ఉంచుకొని తక్షణమే వరి కోత యంత్రాల ఏజెంట్లను రైతులను వివిధ రాజకీయ పక్షాలను రైతు సంఘాలతో కూడిన సమావేశం ఏర్పాటు చేసి అందరి సమక్షంలో ఒక ధర నిర్ణయించి ఆధర కంటే మించి ఎవరు వసూలు చేసినా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు . వారి వెంట ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను సామాజిక కార్యకర్త మంద భిక్షం తక్కెళ్ళ నాగార్జున ఉన్నారు.

## గాలికుంటు వ్యాధి నివారణకు టీకాల కార్యక్రమంను పరిశీలించిన జిల్లా పశువైద్యాధికారి

సంగారెడ్డి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి
సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలంలోని ధర్మపూర్ గ్రామంలో మంగళవారం పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశువైద్యాధికారి పిజిఎస్ పాండ్యన్ నేతృత్వంలో సిబ్బంది గోశాలలో మరియు ప్రాథమిక పశువైద్య కేంద్రంలో 94 పశువులకు టీకాలు వేయడం జరిగింది,ఈ టీకాల కార్యక్రమాన్ని జిల్లా ఇంచార్జి పశు వైద్యాధికారి ఆదిత్యవర్మ సందర్శించి రైతులతో మాట్లాడుతూ ప్రతిఒక్కరు కూడా తమ పశువులకు గాలికుంటు వ్యాధి





సోకకుండా టీకాలు వేయించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారి పిజిఎస్ పాండ్యన్, సిబ్బంది దేవిదాస్,ఏంఎ ఘని,పశువుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలతో నవీన్ యాదవ్ గెలుపు ఖాయం

**– పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్**
**– ఎమ్మెల్యే రేవూరి ఆదేశాలతో జూబ్లీహిల్స్ లో ఇంటింటి ప్రచారం**

ఆత్మకూర్ నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వంలో తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతోనే జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశాలతో,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు దిలీప్ సూచనల మేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా మంగళవారం వెంగళరావు నగర్, ఎర్రగడ్డ, జవహర్ నగర్ కాలనీలోని బూతుల పరిధిలో వర్ధన్నపేట



నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,కూడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి,మరియు యూత్ కాంగ్రెస్ స్థానిక కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో ఇంటింటికి తిరిగి విస్తృత స్థాయి ప్రచారం చేసారు.ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ మాట్లాడుతూ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో గత పదేళ్లు పాలించినా బిఆర్ఎస్ పార్టీ స్థానిక ప్రజలకు నీళ్లు, డ్రైనేజ్, విద్యుత్ సమస్యలతో నానా ఇబ్బందులకు గురి అవుతున్నారనీ అన్నారు. అభివృద్ధి చెయ్యకుండా ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ సిగ్గులేకుండా మళ్ళీ ఏ మొహం పెట్టుకొని ఓట్ల కోసం తిరుగుతున్నారని దుయ్యబట్టారు.బిఆర్ఎస్ ఆనాడు మైనారిటీ ప్రజలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వలేదు కానీ నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ప్రకటిస్తే బిఆర్ఎస్, బిజెపి పార్టీలు అడ్డుపడడం చాలా దూరదృష్టకరని అన్నారు.తెలంగాణ బీసీ బిడ్డలు ఈ రెండు పార్టీలను తన్ని తరమాలని ప్రజలకు పిలుపునిచ్చారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.అభివృద్ధి,సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీనే అని జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు రేగుల రాజు,క్రాంతి స్థానిక, సాగర్, సతీష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామాలలో కోతుల బెడద పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

**-ఎం సిపిఐయు పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి గుండబోయిన చంద్రయ్య**

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి నవంబర్ 4 తెలంగాణ పత్రిక
గ్రామ సభలో కోతుల బెడద గురించి జిల్లా కార్యదర్శి గుండెబోయిన చంద్రయ్య మాట్లాడుతూ మల్లంపల్లి మండల పరిధిలోని 10 గ్రామపంచాయతీలతో పాటు మల్లంపల్లి సెంటర్లో కోతులు సమస్య తీవ్రంగా ఉన్నదని ప్రజలు జీవించే పరిస్థితి లేదని రైతులు పంట పొలాలు సాగు చేసుకునే పరిస్థితి లేదని మొక్కజొన్న ప్రత్తి వారి కురగాయలు పప్పు ధాన్యాలు పంటలు తీవ్రంగా నష్టపరుస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసినారు, ప్రజలు వ్యవసాయం చేయలేక



భూములు బీడుగా మారయని రానున్న రోజులు ప్రజలు జీవించడం ఆహార ఉత్పత్తులు సేకరించడం కష్టంగా మారిందని అన్నారు గ్రామాల్లో ఇండ్ల మీద చొరవడి ఆహార ఉత్పత్తులను వండిన ఆహార పదార్థాలను కోతులు ముక్కుమ్మడిగా దాడి చేసి దవసం చేస్తున్నాయని మహిళలు పిల్లలు పురుషులు తేడా లేకుండా ప్రజలపై నిత్యం గాయపరుస్తూ హాస్పిటల్ పాలో అవుతున్నారని ప్రజలు రాత్రులు పగలు తమ ఇండ్లను పంట పొలాలను సహారా గాస్తున్నారని భయభ్రాంతులతో బతుకుతున్నారని అన్నారు ఈ సమస్య రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నదని అన్నారు ప్రభుత్వం పట్టించుకోవడంలేదని అన్నారు . గ్రామంలో ప్రజలందరూ సమిష్టిగా కమిటీ వేసుకొని తాత్కాలిక ఉపశమనం కోసం కోతులను అడవిలో పంపడానికి బోన్ల సాయంతో పట్టాలని అన్నారు తాత్కాలికమైన ఉపశమనం జరుగుతుందని అన్నారు

## మా గ్రామానికి రోడ్లు వేయండి

**– అందె రోడ్ల సమస్యలపై గజ్వేల్ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కలిసిన జేఏసీ నాయకులు.**

దుబ్బాక, నవంబర్04(తెలంగాణ పత్రిక):
మిరుదొడ్డి మండల అందె గ్రామానికి రోడ్డు వేయాలని గ్రామానికి చెందిన జేఏసీ నాయకులు, వివిధ పార్టీలకు చెందిన అఖిలపక్షం నాయకులు కలిసి మంగళవారం గజ్వేల్ జోన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాయుడు ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన అందె గ్రామానికి గత ఇరువై సంవత్సరాల క్రితం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వేసిన రోడ్లు తప్ప, సాధించుకున్న స్వరాష్ట్రంలో రోడ్లు వేయకపోవడం, పాత రోడ్లన్నీ



పూర్తి గుంతల మయం అవ్వడంతో, గ్రామం నుండి రోజు సిద్దిపేట జిల్లా కేంద్రానికి ఉన్నత చదువుల కోసం కళాశాలకు వెళుతుంటే, సరైన సమయానికి బస్సులు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు హాస్పిటల్ లోకి వెళ్ళాలంటే రోడ్డు గుంతలమయం కావడంతో వైద్యానికి నోచుకోలేకపోతున్నారు. రైతులు కూరగాయలు, అత్యధికంగా పండించినప్పటికీ రోడ్డు రవాణా వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో పండించిన కూరగాయలు, సరైన సమయానికి మార్కెట్ కు తరలించకపోవడం వల్ల, నష్టపోతున్నామని రైతులు తెలిపారు. గ్రామస్తుల సమస్యలను పరిష్కరించి వెంటనే రోడ్డు వేయాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఈఈ వెంకటేశ్వర్లు, వారాల రాజు, కుమార్ జేఏసీ కన్వీనర్, బుంగరి సత్తయ్య, చుక్క శంకర్, అందె ప్రవీణ్, రంగనాబోయిన కుమార్, కడారి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంతకుంటలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్

ఇల్లంతకుంట, నవంబర్ 4 తెలంగాణ పత్రిక

దివ్యాంగులు, వృద్ధులకు ప్రభుత్వం అందిస్తున్న సహాయక పరికరాల శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని, రైతులు మద్దతు ధర పొందేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను మాత్రమే ఆశ్రయించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.మంగళవారం ఆమె ఇల్లంతకుంట మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.మొదటగా రైతు వేదికలో అలింకో, ఏడీఐపీ, ఆర్వీవై ఆధ్వర్యంలో జరుగుతున్న దివ్యాంగులు, వృద్ధుల ఎంపిక శిబిరాన్ని సందర్శించారు. దివ్యాంగులు, వృద్ధుల ఎంపిక ప్రక్రియను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.జిల్లాలో అర్హులైన దివ్యాంగులు, వయోవృద్ధులకు సహాయక పరికరాల పంపిణీ కోసం శిబిరాలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. అర్హులందరూ తప్పక పాల్గొని లబ్ధి పొందాలని సూచించారు. దివ్యాంగులపై వివక్ష చూపవద్దని, వారిని గౌరవంగా చూడాలని సూచించారు.అలింకో





సంస్థ ద్వారా అర్హులకు చేతికర్రలు, చంకకర్రలు, వీల్‌చైర్లు, వినికిడి యంత్రాలు, ట్రైసైకిళ్లు, రోలేటర్లు, ఎంఎస్ఐఈడీ కిట్లు, స్మార్ట్ కేన్‌లు, అంధుల చేతికర్రలు, స్మార్ట్‌ఫోన్లు వంటి పరికరాలు అందజేస్తున్నట్లు వివరించారు.ఈ నెల 6న చందుర్తి, 7న వేములవాడ, 10న ముస్తాబాద్, 11న సిరిసిల్లలో శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం నిర్ధారణ అనంతరం వెంటనే కొనుగోలు చేసి తరలించాలని అధికారులను ఆదేశించారు.ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని స్పష్టం చేశారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించారు. లబ్ధిదారులతో మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ సహాయంతో ప్రతి అర్హుడు తన కలల ఇంటిని నిర్మించుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, గృహనిర్మాణ శాఖ పీడీ శంకర్, ఎంపీడీవో శశికళ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రాష్ట్రంలో విద్యార్థుల స్కాలర్షిప్పు పెండింగ్ బిల్స్ తక్షణమే చెల్లించాలి

-అందోల్ నియోజకవర్గం రాష్ట్ర వైద్య కుటుంబ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రివర్యులు దామోదర్ రాజు నరసింహ గారి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంత్రి ఇల్లు ముట్టడించడం జరిగింది

తెలంగాణ పత్రిక ఆందోలో నియోజకవర్గం( నవంబర్ 4)

తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ -ఫీజు రీయింబర్స్ మెంట్స్ -స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షు కార్యదర్శిలు ఎర్రోళ్ల మహేష్, టీ , రాజేష్,డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా అధ్యక్షు కార్యదర్శిలు ఎర్రోళ్ల మహేష్, టీ, రాజేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజురీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదు. 2023-2024 - విద్యాసంవత్సరం 2000కోట్లు,2024 -2025 విద్యాసంవత్సరం -2100 కోట్లు ,2025-2026 -





విద్యాసంవత్సరం 2200 కోట్లు మొత్తం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజులు, అలాగే గత ప్రభుత్వం హయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయి. మొత్తం 10,400 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజమాన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు -300 కోట్లు, దీపావళి -900 కోట్లు నవంబర్ నెలలో -300 మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాటిలో 300కోట్లు చెల్లించారు. మిగతా బకాయిలు చెల్లించలేదు. ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు.ప్రభుత్వ కళాశాలలో, హస్టల్స్ ఫీజులను కూడా వారే చెల్లిస్తున్నారు. ఇంకోప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్ళాలి. కావున మీరు ప్రభుత్వంతో చర్చించి ఫీజులను విడుదల చేయించేలాగా చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి టి అర్జున్ ఎస్ఎఫ్ఐ కమిటీ సభ్యులు, శ్రీనివాస్ , నర్సింహులు, రాజు, అనిల్,శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తోనే కాంగ్రెస్ పార్టీ నయవంచక పాలనకు చరమగీతం పాడుదాం

-సపావట్ సుమన్ జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి
-సేవాలాల్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,
ఓయూజేసీ నాయకులు....

మఠంపల్లి, నవంబర్5(తెలంగాణ పత్రిక)

లంబాడీల ఓట్లతో గద్దెనెక్కి, లంబాడీల ఓట్లతోనే అధికారంలోకి వచ్చామని ఆనాడు లంబాడి ప్రజలకు చెప్పి, నేటికి రెండు సంవత్సరాలు గడుస్తున్న, రాష్ట్రంలో సింగిల్ లార్జెస్ట్ కమ్యూనిటీ అయిన లంబాడాలకు మంత్రి పదవి ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ లంబాడీలకు ద్రోహం చేసిందని జూబ్లీహిల్స్ స్వతంత్ర అభ్యర్థి సుమన్ నాయక్ ఆరోపించారు. అన్ని నామినేటెడ్ పదవుల్లో రెడ్డి వర్గానికి ప్రాధాన్యత ఇచ్చి, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పాతాళానికి తొక్కిందని అన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు మైనార్టీలకు మంత్రి పదవి ఇచ్చారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఓట్లు వేసి గెలిపించిన లంబాడీలను ఎందుకు విస్మరించిందని సుమన్ ఆరోపించారు. జూబ్లీహిల్స్ లో సుమారు 15 వేల వరకు ఉన్న లంబాడ ఓటర్లు చైతన్యమై కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్తారని సుమన్ హెచ్చరించారు.



జూబ్లీహిల్స్ ఓటర్లు జూబ్లీహిల్స్ లోని బంజారా ప్రజలు చైతన్యవంతులని కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి మోసపూరిత వాగ్దానాలపై పూర్తిస్థాయిలో చైతన్యమంతమై ఉన్నారని కాంగ్రెస్ పార్టీని జూబ్లీహిల్స్ నడిబొడ్డున బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని సుమన్ విలేకరుల సమావేశంలో చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల తోనే కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమవుతుందని, ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ



బుద్ధి తెచ్చుకుని లంబాడ ప్రజలకు క్షమాపణ చెప్పి, లంబాడా జాతి నుండి హెూం శాఖ మంత్రి లేదా డిప్యూటీ సీఎం ఇచ్చి లంబాడి జాతి పై తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని సుమన్ డిమాండ్ చేశారు. లేనియెడల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలే కాకుండా తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా అక్కడ లంబాడ ప్రజల తరఫున అధిక సంఖ్యలో పోటీ చేసి కాంగ్రెస్ పార్టీని ఓడించడంలో లంబాడ జాతి ముందుంటుందని సుమన్ హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తన యొక్క కత్తెర గుర్తుపై అత్యధిక సంఖ్యలో ఓట్లు వేసి తనను గెలిపించవలసిందిగా జూబ్లీహిల్స్ ఓటర్లను, ప్రజలను సుమన్ కోరారు.

# మత్తు పదార్థాల నిరోధానికి కలిసికట్టుగా కృషి పద్మజారాణి డి ఆర్ ఓ

-కమిటీలు నామమాత్రం గా కాకుండా బాధ్యతగా పనిచేయాలి.

సంగారెడ్డి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక) ప్రతినిధి......

జిల్లాలో మత్తు పదార్థాల రవాణా, వినియోగం నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి పద్మజారాణి పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన మత్తు పదార్థాల నియంత్రణ చర్యల సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రఘునందన్, ఎక్సైజ్ శాఖ అధికారులు, ఆరోగ్య, విద్య, పోలీసు, ఇతర శాఖల జిల్లా స్థాయి అధికారులు, అలాగే కళాశాలలు, విశ్వవిద్యాలయాల ప్రతినిధులు పాల్గొన్నారు. జిల్లాలో మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పరిస్థితులు, వాటి ప్రభావం, నియంత్రణ చర్యలపై సుదీర్ఘంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ ఓ మాట్లాడుతూ ఎ-మాదకద్రవ్యాల రవాణా, వినియోగం పెను సవాలుగా మారిందని అన్నారు . కమిటీలు నామమాత్రం గా కాకుండా బాధ్యతగా పనిచేయాలని అన్నారు .యువత,






విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్న మత్తు పదార్థాలు రవాణా, వినియోగం జరుగకుండా అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. యువతలో డ్రగ్ వ్యసనం పెరగకుండా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వ్యసన నిర్మూలన కోసం తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సమిష్టిగా పనిచేయాలని సూచించారు ఎక్సైజ్ శాఖతో పాటు ఆరోగ్య శాఖ సంయుక్తంగా కౌన్సెలింగ్ సెంటర్లు, రీహాబిలిటేషన్ కార్యక్రమాలు చేపట్టాలని, పోలీసు విభాగం అనుమానాస్పద ప్రాంతాల్లో నిఘా పెంచాలని ఆదేశించారు. సమాజానికి పెను ప్రమాదకరంగా మారిన మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో దుష్పరిణామాలపై యువతకు అవగాహన కల్పించేందుకు విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలల్లో ప్రహరీ క్లబ్ లను ఏర్పాటు చేయడమే కాకుండా, అవి సమర్థవంతంగా పని చేసేలా చూడాలన్నారు. సమావేశంలో డి ఈ ఓ వెంకటేశ్వర్లు , ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# భిక్నూర్ మండలం కేంద్రంలో వ్యాసరచన పోటీలు



భిక్నూర్, నవంబర్ 04 ( తెలంగాణ పత్రిక మండల ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా భిక్నూర్ మండల కేంద్రంలో మండల స్థాయిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న విద్యార్థిని, విద్యార్థులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు, తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు, మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు నిర్వహించబడినది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి ఆర్ రాజ గంగారెడ్డి పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, గడ్డం యాదగిరి, ఇన్చార్జి ప్రధానోపాధ్యారాలు భవాని, బస్వాపూర్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశం పాల్గొన్నారు, వ్యాసరచన లో విద్యార్థులు, కే నిత్యశ్రీ తిప్పాపూర్, యు రేఖ జంగంపల్లి, వై ప్రశాంత్ పెద్ద మల్లారెడ్డి, క్విజ్ పోటీలు మొదటి ర్యాంకు పెద్దమల్లారెడ్డి పాఠశాల విద్యార్థులు , బి రసజ్ఞ, వి జగదీష్, కే అర్చన, వి లక్ష్మీ ప్రసన్న, క్విజ్ పోటీలు రెండవ ర్యాంకు బస్వాపూర్ విద్యార్థులు, బి సాయి చైతన్య, ఎస్ హర్షవర్ధన్ రెడ్డి, కె పూజిత, వి హారిక, విద్యార్థులకు ప్రశంస పత్రాలు ఇవ్వనైనది, వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ఈనెల 6 తేదీన జిల్లా స్థాయిలో నిర్వహించబోయే కార్యక్రమంలో మండలం తరఫున పాల్గొంటారు అని ఈ సందర్భంగా తెలిపారు .

# రైతులు పంటలను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలి

-జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని బొల్లేపల్లి గ్రామంలో, జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, అలాగే మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ మాలిక్, వ్యవసాయ విస్తరణ అధికారి వినయ్ ల ఆధ్వర్యంలో పంటల నమోదుకార్యక్రమాన్ని నిర్వహించారు. పత్తి, వరి, మొక్కజొన్న వేసిన రైతులు, వారి పంటలను వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద ఆన్ లైన్ లో నమోదు చేయించుకోవాలని, జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల రైతులకు సూచించారు. అలాగే రైతులకు కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతో పాటుగా రైతులు పాల్గొన్నారు.

# పారా పట్టి కంకర్ లాగిన ట్రాఫిక్ ఏసిపి జి. శంకర్ రాజ్...

సికింద్రాబాద్/కంటోన్మెంట్/ తెలంగాణ పత్రిక నవంబర్ 04:



నగరంలోని ట్రాఫిక్-I,ఉత్తర మండల పరిధిలోని డెయిరీ ఫార్మ్ రోడ్ నుండి సుచిత్ర వైపు పిలర్ నంబర్ 32 సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రోడ్డు తీవ్రంగా దెబ్బతింది. దీనివల్ల ప్రయాణికులు, వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కంటోన్మెంట్ బోర్డ్ అధికారులు రోడ్డు పనులపై స్పందించకపోవడంతో ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో ప్రైవేట్ ఏజెన్సీల సహకారంతో మంగళవారం రోడ్డు గుంతలను కాంక్రీట్ రీడీమిక్స్ లోని కంకర్ తోపాడై పోయిన రోడ్డును పూడ్చే పనులు చేపట్టారు. ఈ చర్యల ఫలితంగా సంబంధిత ప్రాంతంలో వాహనాల రాకపోకలు సజావుగా సాగుతున్నాయి..

# బండి సంజయ్ పుట్టినరోజు సందర్భంగా సైకిళ్ల పంపిణీ

ఇల్లంతకుంట, నవంబర్ 4: తెలంగాణ పత్రిక



ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఎంఈఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మోడీ కానుక పేరుతో సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. బండి సంజయ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా జెడ్పీహెచ్ఎస్ ఇల్లంతకుంట, అనంతరం పాఠశాలల పదో తరగతి విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు.కార్యక్రమానికి డీఈవో లక్ష్మీరాజం, ఎంపీడీవో శశికళ, ఎస్ఐ అశోక్, సిపిడిఓ రోజా, బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ పేద విద్యార్థులకు చేయూతనిచ్చే దిశగా బండి సంజయ్ 'మోడీ కానుక' కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బీజేపీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నభోజన పథకం లో సన్న బియ్యం వాడాలి



నూతనకల్,నవంబర్ 4,(తెలంగాణ పత్రిక)

నూతనకల్ మండల పరిధిలో మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఎడవెల్లి సందర్శించనైనది మరియు జడ్.పి.హెచ్.ఎస్ నూతనకల్ ఎంపీడీవో సునీత తో కలసి తహసీల్దార్ శ్రీనివాస్ రావు మధ్యాహ్నం భోజనం పథకం ద్వారా సన్న బియ్యం వండుతున్నారా లేదా అనే విషయాలపై విచారణ చేయనైనది. నెలవారీగా వచ్చే స్టాకు వివరాలు నిలువ ఉంచే ప్రదేశం శుభ్రంగా ఉంచవలెనని వచ్చే స్టాకుని తప్పనిసరిగా సన్నబియ్యమే తీసుకోవాలని మరియు వినియోగించవవలెనని పాఠశాల సిబ్బందికి తెలియజేయడమైనది. విద్యార్థులకు సరియైన క్వాంటిటీ ప్రకారం బియ్యం వండవలనని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి ని కలిసిన జూనియర్ డాక్టర్ల ప్రతినిధి సభ్యులు



సంగారెడ్డి నవంబర్ 04 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

మంగళవారం నాడు జూనియర్ వైద్యుల సంఘం ప్రతినిధులు ఆరోగ్య శాఖ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి రాజనర్సింహను కలిశారు. మెడికల్ వైద్య కళాశాలలో 85% సీట్లను తెలంగాణ విద్యార్థులకు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోపై వారు వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల సమస్యలను పరిష్కరించాలని వారు మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఐజా, ప్రధాన కార్యదర్శి అజయ్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ విస్తృత ప్రచారం



కూకట్‌పల్లి నవంబర్ 4 (తెలంగాణ పత్రిక)

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా ఎర్రగడ్డ డివిజన్ ప్రేమ్ నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు లక్ష్యంగా అల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ సబీహా గౌసుద్దీన్ మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బ్యాలెట్ పత్రంలో సీరియల్ నంబర్ 3 వద్ద కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇన్చార్జులు అల్తాఫ్, అక్బర్, ఖాసీం, నరేష్, జ్ఞానేశ్వర్, రామిరెడ్డి, రవీందర్ రెడ్డి, విజయ్ గౌడ్, యోగి రాజు, శ్రీనివాస్ రెడ్డి, మల్తుంకర్ మౌనిక, ఆర్.లక్ష్మి, పర్వీన్ సుల్తానా, తాళాబత్తుల లక్ష్మి, మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్ ఆతికం రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి పరామర్శ

సిరిసిల్ల ప్రతినిధి,నవంబర్04,తెలంగాణ పత్రిక



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ గారి తండ్రి అతికం రాములు గౌడ్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని కరీంనగర్ లోని సీతారాంపూర్ లో గల స్వగృహంలో వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాపూరావు పరామర్శించి వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కరుణాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక సమస్యల పరిష్కారానికి నర్సంపేట ఎమ్మెల్యే నల్లబెల్లిలో పర్యటించాలి

-చింతకింది కుమారస్వామి జిల్లా ప్రధానకార్యదర్శి బీసీ హక్కుల సాధన సమితి.

నల్లబెల్లి నవంబర్ 4 తెలంగాణ పత్రిక




మండల కేంద్రమైన నల్లబెల్లిలో పేరుకుపోయిన మౌళిక సమస్యలను పరిశీలించడానికి ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి తక్షణమే పర్యటించాలనీ చింతకింది కుమారస్వామి అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, బీసీ నాయకులు మామిండ్ల అయిలయ్య, ఎండీ నన్నేసాహేబ్ కోల లింగయ్యలతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో కుమారస్వామి మాట్లాడుతూ నల్లబెల్లి మెయిన్ రోడ్డు పొడవునా డ్రైనేజీ సిస్టం మొత్తం దెబ్బతిన్నదని గతంలో కట్టిన సైడ్ కాలువలు పూర్తిగా కూలిపోయి మట్టితో నిండిపోయి రోడ్డుకి ఇరువైపులా పిచ్చి మొక్కలతో నిండి పోయిందన్నారు. డివైడర్ సిస్టంతో వేసిన సిసి రోడ్డుకు బయట ఉండవలసిన విద్యుత్ స్తంభాలు కొలతల ప్రకారం రోడ్డుకు అవతల ఉండే విధంగా చర్యలు చేపట్టకుండానే యధావిధిగా స్తంభాలను అలాగే ఉంచి సీసీ రోడ్డు వేయడం వలన విద్యుత్ స్తంభాలు రోడ్డులో అస్తవ్యస్తంగా ఉండడం వలన వాహనదారులకు ఉండవలసిన రోడ్డు వెడల్పు వినియోగంలోకి రాక వాహనదారులకు ఇబ్బంది కలుగుతుందన్నారు అంతే కాకుండా అంతర్గత రోడ్ల నిర్మాణం తగినంత వెడల్పుగా లేకపోవడం వలన ఒక వాహనం ఎదురైతే మరో వాహనం వెళ్లకుండా వెనక్కి రావలసిన పరిస్థితి ఉందన్నారు అంతర్గత రోడ్లకు ఇరువైపులా సైడ్ కాలువలు లేకపోవడం వలన వర్షపు నీరు ఇండ్లలో వాడిన డ్రైనేజీ నీటితో దుర్గంగా మారిందన్నారు. రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ లో నాటిన చెట్ల మొక్కలు సంరక్షణ లేక ఎండిపోవడమే కాకుండా గ్రీనరీ స్థానంలో గడ్డి పిచ్చి మొక్కలతో నిండిపోయింది అన్నారు సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయాలన్నారు. చుట్టూ 31 గ్రామపంచాయతీలు ఇతర మండలాలకు సంబంధించిన గ్రామాల ప్రజలు ప్రతిరోజు వ్యాపార వాణిజ్య అవసరాల కోసం మండల కేంద్రానికి రావడం వలన ప్రజలకు రోడ్డు విశాలంగా ఉన్నప్పటికీ అసౌకర్యంగా ఉందన్నారు. అంతేకాకుండా ప్రతి సోమవారం మండల కేంద్రంలో సంత ఉండటం మూలంగా సంతకు ప్రత్యేకంగా స్థలం లేకపోవడం వలన రోడ్డు మీదనే చిరు వ్యాపారులు సంతగా ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నడుపుకోవడం వలన సంతకు వచ్చే ప్రజల రద్దీతో రోడ్డు నడవడానికి ద్విచక్ర వాహనాలు కూడా పోవడానికి తీవ్ర ఇబ్బందులు పడవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్టీసీ బస్సులు ఇతర వాహనాలకు సోమవారం వచ్చిందంటే ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. తహిసిల్దార్,ఎంపిడివో, గ్రామ పంచాయతీ, పాఠశాలల ఆవరణలో సిసి లేకపోవడం వలన నీళ్లు నిలిచి అధికారులకు విద్యార్థులకు ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉందన్నారు ఈ కార్యాలయాలలో వెంటనే సిసి వేయాలన్నారు. సంతను రోడ్డు మీద కాకుండా బయట ఏర్పాటు చేయడానికి కావలసిన స్థల సేకరణతో పాటు మంచినీరు మరుగుదొడ్ల వసతులను కల్పించడానికి చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది అన్నారు అలాగే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు చేతివృత్తుదారులకు ప్రతి మండల కేంద్రంలో 50 వ్యాపార కేంద్రాలను నిర్మించి వృత్తిదారుల సముదాయాన్ని ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం పండ్లు కూరగాయలు చికెన్ , చేపలు, సెలూన్ షాపులు, బంగారు వెండి నగలు, వడ్రంగి, కమ్మరి కుమ్మరి రజక చేతివృత్తులకు సంబంధించిన మడిగలను నిర్మించుటకు స్థలన సేకరణ చేయుటకు గాను దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే నల్లబెల్లిని సందర్శించాలని ఈ సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని ఈ సమావేశంలో ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేశారు

## రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి







- వైద్య విధాన పరిషత్ జిల్లా సూపర్డెంట్ డాక్టర్ సురేష్

ముధోల్:04నవంబర్(తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా సూపర్డెంట్ డాక్టర్ సురేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ముధోల్ లోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా ఆయన తనిఖీలు చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి సిబ్బంది సమయపాలన, రోగులకు ఫార్మసీ మందులు అందుబాటులో ఉన్న విషయాన్ని సిబ్బందిని అడిగారు. దీంతో కంటి సమస్యతో వచ్చిన రోగులకు జిల్లా వైద్యాధికారి స్వయంగా పరిశీలించి పరీక్షలను నిర్వహించారు. రోగులతో ఆప్యాయంగా మరాఠీలో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని గురించి వివరించారు. అనంతరం ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ అనిల్ కుమార్ జాదవ్ ను పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రి విధి నిర్వహణ, రోగుల ఓపీ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట వైద్యులు మల్లికార్జున్, స్త్రీవైద్య నిపుణులు వనజ, నర్సింగ్ ఆఫీసర్ సరోజ,కల్పన, ఆసుపత్రి సీనియర్ అసిస్టెంట్ దేవేందర్, టీబీ సూపర్వైజర్ లాలయ్య, స్టాఫ్ నర్సు సాయి చరణ్ తో పాటుఆరోగ్య మిత్ర గోపి తదితరులున్నారు.

## కోళ్ల వ్యర్థాలతో ప్రజల ప్రాణాలకు ముప్పు

-వెల్లువెత్తున్నా ప్రజల నిరసన

మఠంపల్లి, నవంబర్ 5(తెలంగాణ పత్రిక)



సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి గ్రామం పరిసర ప్రాంతాల్లో ఉన్న చికెన్ కొట్టులు,చాపల మార్కెట్ నుంచి వచ్చిన వ్యర్థాలు తదితర కాలుష్య సమస్యలతో ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా అర్ధరాత్రి పట్టపగలు కోళ్ల వ్యర్థాలు లో ఉన్న బయటకు తీసుకోచ్చి పడేయడం వలన తీవ్రమైన దుర్వాసన రావడం నివాస ప్రాంతాల్లో వాతావరణం అసహ్యంగా మారడమే కాకుండా ఆరోగ్య సమస్యల్ని కూడా తేవడం ప్రారంభమయ్యింది. పరిస్థితిని వివరిస్తున్న స్థానికులు నిద్రలేని రాత్రులు గడుపు తున్నామని వృద్ధులు నిద్రలేని రాత్రులు ఇంకెంతకాలం అని ప్రశ్నిస్తున్నారు. స్థానికులు వ్యవసాయ భూములు, గృహ ప్రాంగణాల్లో పీసీబి నిర్మాణపు వ్యర్థాల వాసన కలుస్తోందని ప్రజలు చెబుతున్నారు. ఈ విషయమై కొన్ని సార్లు ఫిర్యాదు చేసినప్పటికీ, వారు ఏ చర్యలు తీసుకోవాలన్న విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. యాజమాన్యాధికారుల స్పందనలో నిర్లక్ష్యం కనిపించింది మాకు చాలా మంది అధికారులతో పరిచయాలు ఉన్నాయి చాలా వ్యాపారాలు ఉన్నారు ఎవరు ఏం చేస్తారో అని వారి ప్రతిస్పందన ప్రజలలో ఉద్వేగాన్ని తెచ్చిపెట్టాయి. ఈ మాఫియా వెనుక ఎవరున్నారు అనే విషయం పై అధికారులు తెలుసుకోవాలి. ప్రభుత్వ నియంత్రణల అమలులో కూడా సమస్య ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. రెవెన్యూ,డిప్యూటి కలెక్టర్ కార్యాలయానికి ఈ విషయాలు ఎందుకు చేరట్లేదో అర్థం కాకపోవడం ప్రజలను అసంతృప్తి పరుస్తోంది. మేము చాలాసార్లు ఫిర్యాదు చేశాం, కానీ గ్రామ పరిధిలో ఇలాంటి సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. స్థానిక ప్రజలు కలవాలనే యోచనలో ఉన్నట్టు తెలుస్తుంది. రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం త్వరగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం అని గ్రామస్థుల పక్షం నుంచి వార్తాపత్రికకు తెలిపారు. ప్రజాప్రతినిధుల వారితో సంప్రదించిన తర్వాత స్థానికులు హుజుర్ నగర్ రెవిన్యూ దివిజినల్ అధికారికి వెంటనే కలసేందుకు నిర్ణయం తీసుకున్నారు లేదా తదుపరి పరిష్కారం లేదంటే కలెక్టర్ కార్యాలయాన్ని సంప్రదించి అధికారిక రీతిలో రాసి ఇస్తాము అని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు

**ప్రజలు కోరుకుంటున్న ముఖ్యమైన చర్యలు:**

శుభ్రంగా ఉండే వాతావరణ నియంత్రణ మార్గదర్శకాలను పరిశీలించడం, వ్యర్థాలను సరైన నిల్వ మరియు నష్టతీర్మానం ఒప్పందాలను అమలు చేయించడం, దుర్వాసన నివారణకు తక్షణ ఏర్పాట్లు స్థానిక ప్రజలకు హానికరమైన వ్యర్థాల రవాణాను నిలిపివేయడం మరియు బాధిత కుటుంబాలకు తాత్కాలిక వైద్య సేవల అందుబాటు కల్పించడం. వాతావరణ, ఆరోగ్య, పర్యావరణ శాఖ అధికారులకు ఇది అత్యవసర అంశంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని సూచిస్తూ స్థానికులు మరో???? భారీ విధాన చర్యలను అవసరమైతే కావాలని తెలియజేసారు. ప్రజల ఆరోగ్యం ముందుగా. ఫారాలు వ్యాపార వనరులు కావు, వాటి వల్ల కనీసం వాతావరణ, ప్రజల జీవన గుణాత్మకత దెబ్బతీగకుండా చూడాలి” అని ఒక ఆశయ వ్యక్తి అన్నారు. ప్రాంత అధికారులు త్వరలోనే స్థల పర్యవేక్షణ కోసం వస్తే, ప్రజలు స్వాగతిస్తామని, అదే సమయంలో సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని, పరిష్కారానికి ప్రజాస్థాయిలో పాల్గొనాలని స్థానికులు ప్రకటించారు. ప్రభుత్వం, సంబంధిత అధికార సంస్థలు వెంటనే ఈ వ్యవహారాన్ని గమనించి గ్రామ ప్రజల ఆరోగ్యం, భద్రత పై ప్రతిపాదిత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం పునఃస్థాపన ను పరిశీలించిన అదనపు కలెక్టర్ విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి

కామారెడ్డి ,నవంబర్ 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంనస్రుల్లబాద్ మండలంలోని అంకోల్ క్యాంప్ గ్రామంలో నేషనల్ హైవే – రోడ్డు విస్తరణ పనుల ప్రభావం వల్ల తొలగించాల్సిన డా.బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహం పునఃస్థాపన విషయమై మంగళవారం అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఎస్పీ విట్టల్ , తహసీల్దార్ నస్రులాబాద్ కె. సువర్ణ, మాజీ సర్పంచ్ రాము, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు రాజు, గ్రామ పెద్దలు



స్థానిక ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో రోడ్డు విస్తరణ కారణంగా విగ్రహం తొలగించాల్సిన పరిస్థితులు వివరించగా గ్రామ ప్రజల అభిప్రాయాలను సేకరించారు. గ్రామంలో విగ్రహం పునఃస్థాపనకు అనువైన ప్రత్యామ్నాయ స్థలాన్ని కూడా గుర్తించి, అధికారులు గ్రామ పెద్దల తో చర్చించి అంబేడ్కర్ విగ్రహాన్ని గౌరవప్రదంగా కొత్త స్థలంలో ప్రతిష్ఠించడానికి చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ప్రజలు కూడా సహకరించనున్నట్లు హామీ ఇచ్చారు. అధికారులు సమన్వయంతో విగ్రహ పునఃస్థాపన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

# రైతులకు ఇబ్బందులు కలగకుండా పత్తి కొనుగోలు జరగాలి

**-జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి**

కామారెడ్డి, నవంబర్ 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లామద్నూర్ మండలం మార్కెట్ యార్డ్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి. వ్యవసాయ మార్కెట్ కమిటీ మద్నూర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి కాటన్ జిన్నింగ్ మిల్లుల వారితో చర్చించారు. జిన్నింగ్ మిల్లు, సిపిఓ మార్కెటింగ్ అధికారి, మార్కెట్ కమిటీ ,,స్థానిక లోకల్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు, సంబధిత జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6వ తేది నుండి కొనుగోలు ప్రక్రియ జరగాలని, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగం పైన ఉందని తెలుపుతూ జిన్నింగ్ మిల్లుల యజమానులు కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించాలని, దీనికి కామారెడ్డి జిల్లా కాటన్ మిల్లర్స్ , ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు సుముఖతను వ్యక్తపరిచారన్నారు. అకాల వర్షాల వలన ప్రస్తుత



పత్తి కొనుగోలు సీజన్ కు సంబంధించిన ఏర్పాట్లు, రైతులకు సరైన ధర చెల్లింపు, కొనుగోలు కేంద్రాల వద్ద సౌకర్యాల ఏర్పాటు, తూకం చెల్లింపు ప్రక్రియల పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. మద్దతు ధరలకు కొనుగోళ్లు జరిగేలా చూడాలని, రైతులకు అన్ని సదుపాయాలు కల్పించాలని పత్తి కొనుగోళు సీసీఐ ద్వారా మద్దతు ధరలకు పత్తి కొనుగోళ్లు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడానికి సీసీఐ అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు, ఇతర అధికారుల మధ్య సమన్వయం అవసరమని సమస్యల పరిష్కారం సాంకేతిక లోపాలు,సమస్యలు వంటివి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .పత్తి కొనుగోలు ప్రక్రియ ను రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా సంబంధిత శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సీసీఐ అధికారులు మిల్లుల యజమానులు రైతులకు తగిన మద్దతు ధర చెల్లించడం, తేమ శాతం పరిశీలనలో నిబంధనలు పాటించడం, బరువు తూకం పట్ల సక్రమంగా వ్యవహరించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, మార్కెటింగ్ అధికారి రమ్య, కార్యదర్శి రాజకుమార్, సిబ్బంది, సీసీఐ ప్రతినిధులు, పత్తి జిన్నింగ్ మిల్లుల యజమానులు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-మెదక్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు**

వెల్దుర్తిమండల ప్రతినిధి,నవంబర్,04 (తెలంగాణ పత్రిక):

పెండింగ్లో ఉన్న కేసులను వేగంగా పరిష్కరించేందుకు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ, ప్రతి పోలీస్ అధికారి బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు, సూచించారు. ఈ రోజు పోలీస్ కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో జిల్లా పోలీసు అధికారులు మరియు కోర్ట్ డ్యూటీ సిబ్బందితో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెండింగ్లో ఉన్న కేసులను సమర్థవంతంగా పరిష్కరించేందుకు న్యాయవ్యవస్థతో సమన్వయం అవసరమని అన్నారు. ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరిస్తే మాత్రమే బాధితులకు త్వరిత న్యాయం అందుతుందని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను సమీక్షించిన ఎస్పీ, రాజీపడదగిన కేసులను గుర్తించి, ఈ నెల 15వ తేదీన జరగనున్న స్పెషల్ లోక్ అదాలత్‌లో పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సూచించారు.




చిన్న చిన్న వివాదాలపై కోర్టుల చుట్టూ తిరగడం కన్నా పరస్పర అవగాహనతో రాజీ పడటం సమాజానికి మేలు చేస్తుందని, అట్టి కేసులను పరిష్కారం దిశగా తీసుకెళ్లేందుకు పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ అన్నారు. అంతేకాక, క్రిమినల్ కేసుల్లో నిందితులపై తగిన ఆధారాలతో త్వరితగతిన శిక్షలు పడేలా చర్యలు తీసుకుని కన్విక్షన్ రేటును పెంచాలని సూచించారు. కేసుల పురోగతిని నిరంతరం పరిశీలిస్తూ, అవసరమైతే ఉన్నతాధికారుల సలహాలు తీసుకుని ముందుకు సాగాలని తెలిపారు. బాధితులకు న్యాయం చేకూర్చడమే మన ప్రధాన లక్ష్యమని, కేసుల పరిష్కారంలో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, డీఎస్పీలు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, సీఐలు వెంకట రాజా గౌడ్, శ్రీమతి రేణుక రెడ్డి, సందీప్ రెడ్డి, కృష్ణ మూర్తి,మహేష్, రాజా శేఖర్ రెడ్డి, జిల్లా SHO లు, కోర్ట్ డ్యూటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలలో వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహణ

వాంకిడి, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రాష్ట్ర గెజిటెడ్ హెడ్మాస్టర్ల సంఘం ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, జ్ఞానాన్ని పెంపొందించడం లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహించబడ్డాయి.వ్యాసరచనలో అడ్డురి శ్రావణి (జడ్పీహెచ్ఎస్ వాంకిడి కలాన్) ప్రథమ బహుమతిని గెలుచుకోగా, పల్లవి (ఉన్నత పాఠశాల ఖమాన) ద్వితీయ బహుమతిని, లోబడే మౌనిక (జడ్పీహెచ్ఎస్ వాంకిడి కలాన్) తృతీయ



బహుమతిని సాధించారు.క్విజ్ పోటీల్లో జాడే వంశీ టీం విజేతలుగా నిలిచింది. విజేతలకు మండల విద్యాధికారి శివచరణ్ బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఇన్‌ఛార్జ్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు వెంకట్రావు, నాగరాజు, మమత, శోభారాణి,



అలివేణి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**-మంచిర్యాల డిసిపి భాస్కర్**

నవంబర్ 4(తెలంగాణ పత్రిక)

ప్రతి ఒక్కరు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మంచిర్యాల డిసిపి ఎగ్గిడి భాస్కర్ అన్నారు. లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని శ్రీనివాస గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కార్యక్రమానికి డిసిపి గారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా డిసిపి గారు మాట్లాడుతూ పోలీసులు పనిచేస్తున్నది ప్రజల రక్షణ కోసమే అని అన్నారు. నిత్యం మన ప్రాంతాల్లో వాహనాలపై వెళ్తున్న వారు వివిధ ప్రమాదాలకు గురై చనిపోతున్నారని అలా వాళ్లు చనిపోవడంతో ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. ఇట్టి ప్రమాదాలకు కారణాలు కేవలం మనం ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడమే అన్న విషయం మనం ప్రతి ఒక్కరం గుర్తుంచుకోవాలని మనమే కాకుండా మన వాళ్లకు కూడా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన



పెంచాలని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకూడదని ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసులు ప్రజల రక్షణ కోసం ప్రజల కుటుంబాల సంతోషం ఉండాలని ఎన్నో విధాలుగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కొన్ని ప్రమాదాల్లో గాయపడ్డ వాళ్లని చనిపోయిన వాళ్ళని చూస్తే మనసు చలించిపోతుందని అలాంటి ప్రమాదాలకు నిర్లక్ష్యం మనం రూల్స్ పాటించకపోవడం అన్నారు. ఇప్పటికైనా ప్రతి ఒక్క డ్రైవర్ గాని ప్రతి ఒక్క వాహనదారుడు గాని తప్పకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. బైక్ నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలని కారు నడిపి సమయంలో సీట్ బెల్ట్ ధరించాలని స్కూల్ పిల్లలను జాగ్రత్తగా డ్రైవర్లు తీసుకుపోవడం చేయాలని మద్యం సేవించి వాహనాలు నడపకూడదని రాష్ డ్రైవింగ్ నేరంగా భావించాలని అవగాహన కల్పించారు. అంతేకాకుండా ప్రతి ఒక్కరూ వాహన పత్రాలను సరిచూసుకోవాలని డ్రైవింగ్ లైసెన్స్ లేనిదే వాహనం నడపరాదన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని వాహనదారులతో డ్రైవర్లతో ప్రమాణం చేయించారు. అనంతరం కొంతమందికి హెల్మెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఏసిపి ప్రకాష్, లక్షట్ పేట సిఐ రమణమూర్తి, లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ ఎస్సై-2రామయ్య, దండేపల్లి ఎస్సై తహసియుద్దీన్, జన్నారం ఎస్సై అనూష తోపాటు పోలీస్ సిబ్బంది, రవాణా శాఖ అధికారులు, వాహనదారులు డ్రైవర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**-సీఐ నందీశ్వర్ రెడ్డి**



యాచారం నవంబర్ 04 (తెలంగాణ పత్రిక):-

పెరుగుతున్న సాంకేతికతను ఆసరాగా చేసుకుని కొందరు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారని,సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు.మంగళవారం యాచారం మండలంలోని నందివనపర్తి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ మోసాలకు గురికాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో చుట్టూ ఉన్న వారిని విద్యార్థులు జాగృతం చేయాలన్నారు.మొబైల్ ఫోన్ ద్వారానే 90 శాతానికి పైగా సైబర్ నేరాలు జరుగుతున్నట్లు తెలిపారు.వ్యక్తిగత సమాచారాన్ని లక్ష్యంగా చేసుకుని నేరగాళు సైబర్ మోసాలకు పాల్పడుతున్నట్లు చెప్పారు.వాటి కట్టడికి అప్రమత్తత ఒక్కటే మార్గమన్నారు.మాదక ద్రవ్యాల వినియోగం వైపు వెళ్తే జీవితాలు నాశనం అవుతాయన్నారు.విద్యార్థులు క్షణికావేశాలకు దూరంగా ఉండాలన్నారు.సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కి ఫిర్యాదు చేయాలని,అలాగే వేధింపులపై 100 కు డయల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ ఐ లు సత్యనారాయణ,ప్రియాంక,పాఠశాల ఉపాధ్యాయులు,పోలీసు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# నూతన ఎంపిడిఓ కు సన్మానం

**-గంగారం ఎంప్లాయిస్, గ్రాడ్యుయేట్ కమిటీ సభ్యులు**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-

మహబూబాబాద్ జిల్లా, గంగారం మండల నూతన ఎంపిడిఓ గా భాద్యతలు స్వీకరించిన డి. వైష్ణవి (గ్రూప్1) ని మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఆహ్వానం పలుకుతూ.. పూల బోకే అందించి. శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమం లో ఎంప్లాయిస్, గ్రాడ్యుయేట్ కమిటీ అధ్యక్షుడు జె. రాము, గౌరవ అధ్యక్షుడు మొల్కం వీరస్వామి, ప్రచార కమిటీ సభ్యులు ఎదళ్ళపెల్లి శంకర్, మెంతినీ సురేష్, మోకాళ్ల ప్రశాంత్, రణధీర్, తదితరులు పాల్గొన్నారు.

## సురవరం ప్రతాప్ రెడ్డి తెలుగు యూనివర్సిటీలో బోధన సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు

**-పట్టించుకోని ముఖ్యమంత్రి**



మఠంపల్లి, నవంబర్ 4(తెలంగాణ పత్రిక)

విద్య బోధనలు కీ , ప్రాక్టికల్స్ విద్యార్థులు చేయుటకు సరైన సదుపాయాలు లేక విద్యార్థుల ఆందోళన యూనివర్సిటీలకు కూడా నిధుల కొరత వలన అనేక సమస్యలు తాండవిస్తున్నాయని విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ తక్షణమే యూనివర్సిటీలో ఉన్న




సమస్యలను పరి ష్కరించాలని. నిరుపేద విద్యార్థులు ఇక్కడ ఎక్కువ శాతం చదువు కుంటున్నారు వారి భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకోవాలనిఆమె విన్నపంచేశారు.

## శంషాబాద్ లో ముసలి కలకలం.

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 04 తెలంగాణ పత్రిక.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్దులగుట్ట ఆలయ ముఖ ద్వారం ముందు ఉన్న కాలువలో ముసలి దర్శనం ఇవ్వడంతో స్థానిక ప్రయోజనాలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే అధికారులు స్పందించి ముసలిని ఇక్కడ నుండి తరలించాలని కోరారు. గతంలో హిమాయత్ సాగర్ లో ముసలి కనిపించినట్లు పలువురు స్థానికులు అధికారులకు తెలుపగా అప్పుడు కనిపించకుండా పోయిన ముసలి తిరిగి నీటి కాలువల గుండా శంషాబాద్ వైపు వచ్చి ఉండవచ్చని స్థానిక ప్రజలు తెలిపారు.

## వనజీవి రామయ్య.. సినిమా షూటింగ్ రఘురాం రెడ్డికి ఆహ్వానం

(తెలంగాణ పత్రిక నవంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



హైదరాబాద్: పద్మశ్రీ పురస్కార గ్రహీత వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా ప్రముఖ నటుడు బ్రహ్మాజీ ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ ప్రారంభోత్సవానికి రావలసిందిగా కోరుతూ..ఆ చిత్రం బాధ్యులు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డిని ఆహ్వానించారు. చిత్ర దర్శకులు వేముగంటి, ఖమ్మం నగరానికి చెందిన ఈ మూవీ మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్ మంగళవారం హైదరాబాద్ లోని ఎంపీ నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి లోని నేచర్ వ్యాలీలో జరిగే షూటింగ్ ఆరంభ వేడుకకు తప్పక హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. లక్షలాది మొక్కలు నాటి, వాటి సంరక్షణకు జీవితాన్ని అంకితమిచ్చిన గొప్ప వ్యక్తి వనజీవి రామయ్య జీవిత చరిత్ర ఆధారంగా సినిమా అంటే.. భావితరాలకు స్ఫూర్తి నింపేలా ఉండాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## శిరసవాడ నాగమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన పలువురు నేతలు

( తెలంగాణ పత్రిక నవంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



మండల పరిధిలోని వెదుళ్ల చెరువు గ్రామానికి చెందిన సాక్షి రిపోర్టర్ మాతృమూర్తి అయినా,సిపిఎం సానుభూతిపరురాలు శిరసవాడ నాగమ్మ అనారోగ్యం తో మృతి చెందడంతో మృతి వార్త తెలుసుకున్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్ సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, శిరసవాడ నాగమ్మ పార్థవదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో ఎడ్ల ముత్తయ్య వేగినాటి వెంకట్రావు దాసరి మహేందర్ బింగి రమేష్ కొలిచలం స్వామి దొండేటి నిర్మల్ రావు పప్పుల ఉపేందర్ నెరుసుల వెంకటేష్ వశపొంగు వీరన్న గుండాల వెంకన్న నాగన్న కాంపాటి శ్రీదేవి పులకాని వెంకట్ నరసయ్య పుట్టల గురువయ్య తదితరులు పాల్గొన్నారు

## మల్లంపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం భారీ వాహనాల దారి మళ్లింపు

-ఆత్మకూర్ సిఐ సంతోష్

ఆత్మకూర్ నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):

హైదరాబాద్ భూపాలపట్నం 163 జాతీయ రహదారి నిర్మాణాల్లో భాగంగా మల్లంపల్లి బ్రిడ్జి నిర్మాణం కోసం రోడ్ డైవర్ట్ కు జాతీయ రహదారుల విభాగం ఆత్మకూరు పోలీస్ సహకారం కోరిందని సిఐ సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం బ్రిడ్జి ఫౌండేషన్ వేయడం జరుగుతుంది. ఈ నేపద్యంలో 5వ తేదీ ఉదయం నుండి 6వ తేదీ ఉదయం వరకు భారీ వాహనాలైన లారీలు, బస్సులు, వ్యాన్లు, ట్రక్కులు ఇతరత్రా భారీ వాహనాలు గుడెప్పాడు , పరకాల, రేగొండ, గాంధీనగర్, జంగాలపల్లి మీదుగా రాకపోకలు సాగించాలని జాతీయ రహదారి అధికారులు కోరినట్లు సిఐ తెలిపారు. ఈ విషయాన్ని భారీ వాహనదారులు గమనించి అటువైపుగా రాకపోకలు సాగించే విధంగా పాటించాలని సూచించారు.

## ఈడబ్ల్యూఎస్ డీమాండ్ల సాధనకై హైదరాబాద్ తరలిన ఆత్మకూరు రెడ్డి సంఘం

ఆత్మకూరు: నవంబర్ 04, (తెలంగాణ పత్రిక):



ఈడబ్ల్యూఎస్ డిమాండ్ల సాధనకై రెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పిలుపు మేరకు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ధర్నాలో పాల్గొనడం కోసం ఆత్మకూర్ రెడ్డి సంఘం అధ్యక్షుడు వంగాల భగవాన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు రేవూరి సంపత్ రెడ్డి , బొల్లెడ్ల రాజమల్లారెడ్డి, రేవూరి సుధాకర్ రెడ్డి, రేవూరి శ్యామ్ సుందర్ రెడ్డి, అంద్రు విశ్వేశ్వర్ రెడ్డి,రేవూరి దేవేందర్ రెడ్డి, మండల తిరుపతి రెడ్డి, రేవూరి సమ్మిరెడ్డి, కట్కూరి సాంబరెడ్డి, గంట రాజిరెడ్డి తదితరులు హైదరాబాద్ తరలి వెళ్లారు.

## పూర్వీకులు పాము పగ పడుతది అంటారు నిజమేనా ?

- 7 సార్లు కాటు వేసిన పాము...

గొల్లపల్లి నవంబర్ 04తెలంగాణ పత్రిక

పల్లెల్లో పూర్వికులు పాము పగ పడుతది అంటారు నిజమేనా ఖచ్చితమైన సమాధానం తెలియదు గొల్లపల్లి మండలం లో యువకుడిని నెల రోజుల్లోనే ఏడుసార్లు కాటు వేసి ఘటన చూస్తే ఇది నిజమ, మరియు అనుమానమా? వివరాల్లోకెళ్తే గొల్లపల్లి మండలంలోని బొంకూరు గ్రామానికి చెందిన ఓ 28 ఏళ్ల యువకుడు వృత్తిరీత్యా కూలి డ్రైవర్ గా పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.అయితే యువకునికి గత నెలలో తన ఇంటి బాత్రూమ్ వద్ద విష పాము కాటు వేసింది.దీంతో ఆసుపత్రిలో చికిత్స తీసుకోని ఇంటికి వచ్చిన తరువాత ప్రాణాపాయం తప్పిందని కుటుంబ సభ్యులు అనుకున్నారు కాని మరోసారి యువకుడిని పాము కాటు గురి కావడంతో మరల ఆస్పత్రిలో వెళ్లి చికిత్స తీసుకెళ్లారు ఇలా గత నెల రోజుల నుండి ఈతంతు ఇలాగే కొనసాగుతూ ఒకటి, రెండు కాదు ఏకంగా నెల రోజుల్లోనే ఏడుసార్లు ఆ యువకుడిని పాము కాటు వేయడంతో ఆ యువకుని కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనలకు చెందుతున్నారు, ఈ విషయం ఈ నోట ఆ నోట గ్రామం మొత్తం తెలియడంతో యువకుని పై పాము పగ పట్టినట్టుందని చర్చించుకుంటున్నారు.కాగా యువకుని కుటుంబ సభ్యులకు మాత్రం ఆ పాము ఇప్పటికీ కనబడలేదు అంటున్నారు.

## సిఐటియు జిల్లా నాల్గవ మహాసభను విజయవంతం చేయాలి

రాజేంద్రనగర్ నవంబర్ 14 తెలంగాణ పత్రిక.




రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ లో సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 10, 11 న జరగ బోయే సిఐటియు జిల్లా నాల్గవ మహాసభను విజయవంతం చేయాలని వాల్ పోస్టర్ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సిఐటియు శంషాబాద్ మండలం నాయకుడు నాయకుడు జె సామెల్, శంషాబాద్ మున్సిపాలిటీ అధ్యక్షుడు ప్రవీణ్ డి నాగేష్ జయేందర్ తదితర మున్సిపాలిటీ కార్మికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకుడు జె సామెల్ మాట్లాడుతూ కార్మికులకు యొక్క చట్టాలను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల చిత్తశుద్ధితో పనిచేయాలని అన్నారు కార్మికులకు ఉన్న 44 చట్టాలను ఇప్పుడు కేంద్ర బిజెపి ప్రభుత్వం నాలుగు కోడ్ లుగా మార్చి కార్మికులకు తీరని అన్యాయం చేస్తుందని ఆయన ఖండించారు.ఇలాగే కొనసాగితే కార్మికులకు ఉన్న హక్కులు పూర్తిగా పోతాయని ఈ యొక్క విధానాన్ని వెనక్కి తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నాలుగవ జిల్లా మహాసభలో కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీర్మానాలు చేసి మరో ఉద్యమాలకు సన్నధారవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరా, రవి, కార్మికులు పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవో బాధ్యతలు స్వీకరణ నరేష్ ను సన్మానించిన

-ఇచ్చోడ ఏఎంసీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్

-ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-నవంబర్ 04 :-



ఇచ్చోడ మండలానికి నూతనంగా వచ్చిన స్థానిక ఎంపీడీవో నరేష్ ను ని మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి ముందుగా శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలుపుతూ వారితో మండల అభివృద్ధి గురించి మరియు వివిధ పనుల పర్యవేక్షణ గురించి మాట్లాడడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కొమరం సత్యవతి కోటేశ్వర్ ఇచ్చోడ మండల అధ్యక్షులు కళ్లెం నారాయణ రెడ్డి బోథ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్ కొత్తూరు లక్ష్మణ్ బోథ్ నియోజకవర్గ మనాటి చైర్మన్ ముస్తఫా గారు డిస్టిక్ ఎస్సీ సెల్ సెక్రెటరీ జైపాల్ గారు ఏఎంసీ డైరెక్టర్ బైరి లచ్చన్న ఆత్మ చైర్మన్ షేక్ గౌస్ ఆత్మ చైర్మన్ శివకుమార్ మాజీ ఉప సర్పంచ్ షేక్ మహబూబ్ ఇచ్చోడ మండల మైనార్టీ చైర్మన్ షేక్ రషీద్ ఇచ్చోడ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు పట్ల గోవర్ధన్ మధుకర్ బుద్ధి లక్ష్మణ్ ప్రవీణ్ పటేల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ ను సద్వినియోగ పరుచుకోండి

-కేసులు ఉన్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోండి

-రాజీ పడండి రాజా లా ఉండండి

-గూడూరు ఎస్సై బి. గిరిధర్ రెడ్డి

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- నవంబర్ 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈనెల 04.11.2025 నుండి 15.11.2025 తారీకు వరకు మహబూబాబాద్ కోర్టులో మెగా స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించబడుతుంది. కావున రాజీ పడే కేసులు ఉంటే రాజీపడి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, స్థానిక గూడూరు పోలీస్ స్టేషన్ ఎస్సై బి. గిరిధర్ రెడ్డి తో పాటుగా, కొత్తగూడ ఎస్సై రాజ్ కుమార్, గంగారం ఎస్సై రవి కుమార్ లు తెలిపారు.

## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163 మంచిర్యాల్ వరంగల్ ఖమ్మం జిల్లాలను కలుపుకొని ఏర్పాటుచేసిన నేషనల్ హైవే కోసం సమీక్ష సమావేశం

-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా నవంబర్ 4 తెలంగాణ పత్రిక




జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో బుధవారం ఏర్పాటు చేసిన గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనుల ల్యాండ్ ఆక్విజేషన పురోగతి పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డిఆర్వో విజయ లక్ష్మి , ఆర్డిఓ నర్సంపేట ఉమారాణి నేషనల్ హైవే బ్రిడ్జ్ మేనేజర్ తదితరుల తో పాటు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే 163జీ మంచిర్యాల్ వరంగల్ ఖమ్మం జిల్లాల ను కలుపుతూ ఏర్పాటు చేసిన నేషనల్ హైవే మొత్తం 176.52 హెక్టార్ల ల్యాండ్ అక్విజేషన్ కు గాను ఇప్పటివరకు 171.34 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ పూర్తి అయిందని, పెండింగ్ అవార్డును నవంబర్ 10 వరకు పూర్తి చేయాలని సంబంధిత ఆర్డీవోలను అధికారులను ఆదేశించారు.22.02 హెక్టార్ల ల్యాండ్ ఎక్విజేషన్ కోర్టు కేసుల తో పెండింగ్లో ఇప్పటివరకు పేమెంట్ అయి అవార్డ్ పాస్ అయిన కేసులలో మ్యుటేషన్ పూర్తి చేయాలని, ఆదేశించారు.పెండింగ్ లో ఉన్న చెల్లింపులను త్వరగా చెల్లించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.భూమి కోల్పోయిన రైతుల నష్టపరిహారం త్వరిత గతిన చెల్లించి ల్యాండ్ ఆక్విజేషన్ త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సుమా ఉమారాణిలు, వరంగల్ తో తాసిల్దార్ శ్రీకాంత్, ఏ డి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, సంబంధిత పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం

పటాన్చెరు నియోజకవర్గం నవంబర్ 4 తెలంగాణ పత్రిక



జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరుగుతున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పాల్గొని నవీన్ యాదవ్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారు. భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం చైర్మన్ సుధాకర్ యాదవ్, రమేష్ యాదవ్, చంద్ర రెడ్డి మరియు స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని నాయకులు తెలిపారు. జూబ్లీహిల్స్ అభివృద్ధికి నవీన్ యాదవ్ గెలుపు అవసరమని వారు పేర్కొన్నారు.

## ఆయిల్ పామ్ సాగుతో అదిక లాభాలు

-పిఎసిఎస్ అసిస్టెంట్ రిజిస్టర్ కార్నోలియస్

దేవరుప్పుల, నవంబర్ 4 (తెలంగాణ పత్రిక):



ఆయిల్ పామ్ సాగు చేయడం వల్ల అధిక దిగుబడితో పాటు అధిక లాభాలు పొందవచ్చని పిఎసిఎస్ అసిస్టెంట్ రిజిస్టర్ కార్నోలియస్ అన్నారు. మంగళవారం దేవరుప్పుల మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం జరుగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు కోసం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. ఆసక్తి కల రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆయిల్ పామ్ సాగు చేయడం వలన రైతులు ఆర్థికంగా ఎదగవచ్చని, రైతు పొందే లాభాల గురించి ఆయన వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య, పిఎసిఎస్ సీఈవో కృష్ణమూర్తి, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ హరి కృష్ణ, దేవరుప్పుల ఏఈఓ సుదగాని సాగర్, రైతులు సిహెచ్ సత్యనారాయణ, నరసింహా రెడ్డి ఇతర రైతులు పాల్గొన్నారు.

# పుల్కల్ వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

కామారెడ్డి ,నవంబర్ 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కలెక్టర్ మంగళవారం (ఇన్‌చార్జి) బిచ్కుంద మండలంలోని పుల్కల్ పీపీసీ సెంటర్‌ను సందర్శించి, కొనసాగుతున్న వరి సేకరణ కార్యక్రమాలను ప్రత్యక్షంగా సమీక్షించారు. సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పుల్కల్ పీపీసీ ద్వారా ఇప్పటివరకు 670 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించడం జరిగిందనీ ఆన్నారు. తనిఖీ సందర్భంగా జిల్లా



కలెక్టర్ వాతావరణ పరిస్థితుల ప్రభావం వల్ల ఎలాంటి నష్టం జరగకుండా సేకరించిన వరిధాన్యాన్ని నిర్ణీత తేమ స్థాయికి చేరుకున్న వెంటనే రైస్ మిల్లులకు తరలించాలనీ, అధికారులు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఆన్‌లైన్ ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని, మిల్లర్ రసీదులు సకాలంలో అందేలా చూడాలని, తద్వారా రైతులకు కొనుగోలు చేసిన 48%ఎ% గంటలలోపే చెల్లింపులు జరగాలనీ సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యు విక్టర్, సబ్ కలెక్టర్ బాన్సువాడ కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ను గెలిపించాలి

**-ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**

కామారెడ్డి ,నవంబర్ 4, ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలిపించాలని మైనార్టీ ఓటర్లను ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కోరారుయూసఫ్ గూడ లో మైనారిటీ నాయకులతో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంగళవారంసమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీకి అనూహ్య స్పందన. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గుర్తు చేతి గుర్తుపై మీ అమూల్యమైన



ఓటు వేసి నవీన్ యాదవ్ ని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ సమావేశం నిర్వహించడం జరిగింది. తమ ఓటు తప్పకుండా నవీన్ యాదవ్ కే



వేసి తమ నియోజకవర్గం అభివృద్ధి చేసుకోవాలని కోరారు.

# కిసాన్ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్‌గా మద్దిశెట్టి నియామకం

సత్తుపల్లి,నవంబర్ 04 (తెలంగాణ పత్రిక)

భారతీయ యువసేవ సంఘం నుంచి మద్దిశెట్టి సామేలుకి కిసాన్ మోర్చా నేషనల్ ప్రెసిడెంట్‌గా అరుదైన అవకాశం లభించింది. ఈ నియామకం భారతీయ యువసేవ సంఘం జాతీయ అధ్యక్షులు జి. రోషన్ గుప్తా సూచనల మేరకు జరిగింది. తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలానికి చెందిన మద్దిశెట్టి సామేలు కి ఈ గౌరవం దక్కడం రాష్ట్రానికి గర్వకారణం. సామేలు నేషనల్ ఫౌండర్ భరణి



బాలకృష్ణన్, నేషనల్ ప్రెసిడెంట్ రోషన్ గుప్తా, నేషనల్ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డాక్టర్ సౌరవ్ దాస్,నేషనల్ సెక్రటరీ షేక్ షావలి మరియు మిగతా కోర్ కమిటీ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. భారతీయ యువసేవ సంఘం (బి.వై.ఎస్.ఎస్) అనేది భారత ప్రభుత్వం హోం మంత్రిత్వ శాఖ, గృహనిర్మాణ శాఖ, (ఎం.ఎస్.ఎం.ఈ) వంటి శాఖలతో అనుబంధంగా పనిచేసే జాతీయ స్థాయి సంస్థ.ఇది రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సిద్ధాంతాలతో పని చేస్తూ దేశ యువతలో సేవా, జాతీయతా, వ్యవసాయ అభివృద్ధి భావాలను పెంపొందిస్తోంది అని మద్దిశెట్టి సామేలు తెలిపారు.

## సిపిఎం రాష్ట్ర నాయకుడు సామినేని రామారావు ను హత్య చేసిన హంతకులను వెంటనే అరెస్టు చేయాలి

**-తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిరసన ర్యాలీ**

(తెలంగాణ పత్రిక నవంబర్ 4 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

సిపిఎం రాష్ట్ర నాయకుడు సామినేని రామారావు ను కిరాయి గుండాలు హత్య ను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యం లో మండల కేంద్రంలో నిరసన ప్రదర్శన సభ నిర్వహించడం జరిగింది. ఈ సభకు దాసరి మహేంద్ర అధ్యక్షతన జరిగింది ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ నిత్యం ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసి పనిచేసిన రామారావు గారిని హత్య చేయటం దుర్మార్గమని హత్య చేసిన దుర్మార్గులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని లేనియెడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున




ఉద్యమం నిర్మించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు ఎప్పుడు ప్రజా సమస్యలపై పనిచేసే సిపిఎం నాయకులు సమస్యలపై తప్ప వ్యక్తిగత పోరాటాలు ఎన్నడూ దాడులు దౌర్జన్యాలకు దూరమని అట్లాంటి సిపిఎం నాయకులు పై దాడులు చేస్తే భవిష్యత్తులో పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తుళ్లూరు నాగేశ్వరరావు బింగి రమేష్ అంగిరేకుల నరసయ్య కొలిచలం స్వామి వశపొంగు వీరన్న నేరుసుల వెంకటేష్ కొమ్ము



నాగేశ్వరరావు పప్పుల ప్రసాద్ గుండాల వెంకన్న నాగన్న రాఘవులు దొండేటి నిర్మల్ రావు ముత్తయ్య ఉమేష్ తాటికొండ ధర్మచారి గుండమల్ల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వరదల వల్ల నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేసి సమర్పించాలి

**-తాత్కాలిక మరమ్మతులు, శాశ్వత పనుల వివరాలు రెండు రోజుల్లో సమర్పించాలి.**

**-భవిష్యత్తు లో ముంపు నివారణ నిమిత్తం జిల్లా, మండలాల సమగ్ర కార్యాచరణ ప్రణాళిక వారం రోజుల్లో సమర్పించాలి.**

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వరంగల్ జిల్లా నవంబర్ 4 తెలంగాణ పత్రిక

వరదల వల్ల నష్టపోయిన పంట, ఆస్తి వివరాలు త్వరగా నమోదు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఇటీవల జరిగిన భారీ వర్షాల వల్ల జిల్లావ్యాప్తంగా వాటిల్లిన నష్టంపై వివరాల నమోదు



పురోగతి, పునరుద్ధరణ కు చేపట్టాల్సిన తాత్కాలిక, శాశ్వత పనులు, రూపొందించాల్సిన జిల్లా, మండలాల సమగ్ర ప్రణాళిక పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన భారీ వర్షాల కారణంగా సంభవించిన వరదల వల్ల పంటలు, ఆస్తులు, మౌలిక సదుపాయాలకు జరిగిన నష్టాల వివరాలను వెంటనే నమోదు చేసి సమర్పించాలని అన్నారు, పునరుద్ధరణకు తాత్కాలిక, శాశ్వత మరమ్మతు పనుల వివరాలను రెండు రోజుల్లోపు సమర్పించాలన్నారు. అలాగే భవిష్యత్తులో ముంపు సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వానికి సమర్పించుటకు జిల్లా, మండలాల వారీగా సమగ్ర కార్యాచరణ ప్రణాళికను వారం రోజుల్లోగా రూపొందించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, ఆర్డీఓ లు సుమా, ఉమారాణి, వ్యవసాయ, ఆర్ అండ్ బి, ఇంజనీరింగ్, పంచాయతీ రాజ్, విద్యుత్, రెవెన్యూ, మునిసిపల్, పశు సంవర్ధక, తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలనీ ఒంటి కాలిపై నిలపడి నిరసన

**-ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వేములవాడ తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో ఒంటి కళ్ళ మీద నిలబడి నిరసన వ్యక్తం చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకుల్ను**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్న్**

సిరిసిల్ల ప్రతినిధి, నవంబర్04,తెలంగాణ పత్రిక

అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి ఆధ్వర్యంలో వేములవాడ తెలంగాణ తల్లి విగ్రహ ఆవరణలో ఒంటి కళ్ళపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష,కార్యదర్శి కుర్ర రాకేష్ ,మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వేములవాడ పట్టణంలో “ఒంటి కళ్ళపై నిరసన” చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సం”ల కాలం కావస్తున్న విద్యారంగనికి ఇచ్చిన హామీలు గాలికొదిలేసిన పరిస్థితి అన్నారు. విద్యారంగాన్ని విస్మరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 8,500 కోట్ల పైచిలుకు ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ పెండింగ్లో ఉండడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు



గురవుతున్నారని వెంటనే వాటిని విడుదల చేయాలని అలాగే గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సం”లు అధికారంలో ఉన్న విద్యార్థులకు అన్యాయం చేసింది విద్యార్థుల బలిదానాల మీద ఏర్పడిన రాష్ట్రం మళ్ళీ అదే దిశగా విద్యార్థుల బలిదానాలు కోరుకుంది పూర్తిగా విద్య వ్యవస్థ భ్రష్టు పట్టించిందనీ గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తెలంగాణ ఇచ్చిన పార్టీ అని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలోనీ విద్యార్థుల సమస్యలు మరిచిపోయారా అన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు వచ్చినా ఏఐఎస్ఎఫ్ అండగా ముందుతుందాన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల దసరాలోగా 600 కోట్లు రిలీజ్ చేస్తామని, దీపావళి తర్వాత 600 కోట్లు రిలీజ్ చేస్తామని మాయమాటలు చెప్పి మాట తప్పింది ఇప్పటికైనా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రివర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. సర్టిఫికెట్ల కోసం ఇబ్బందులు పడుతున్న విద్యార్థులను ఆదుకోండి. ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల ఇంకెప్పుడు ? ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పాతవి, కొత్తవి అనకుండా మొత్తం వెంటనే విడుదల చేయాలి. సర్కార్ ఫీజులు చెల్లింపులు చేయకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని అన్నారు. వేములవాడ నియోజకవర్గ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీకెళ్లాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విద్యార్థులకు న్యాయం చెయ్యాలి లేని యడల భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొని ఉద్యమాలు ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ జిల్లా, కార్యదర్శి మంద అనిల్ కుమార్, జిల్లా నాయకులు పల్లి శ్రీకాంత్, బదవేని రాము, ముద్రకోల శశి కుమార్, తాళ్ళ రాహుల్, ఎండి.ఖాజా పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన డి రామ్ రెడ్డి

**-రామ్ రెడ్డిని ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్.**



ప్రకాష్ గౌడ్ రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 04 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం నర్కూడ గ్రామంలో విధులు నిర్వహిస్తూ పదవి విరమణ పొందిన డి రామ్ రెడ్డిని రాజేంద్రనగర్ శాసనసభ సభ్యుడు ప్రకాష్ గౌడ్ ఘనంగా సన్మానించి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. నర్కుడ గ్రామంలోని మహాలక్ష్మి గార్డెన్ లో నిర్వహించిన పదవి విరమణ మహోత్సవ కార్యక్రమంలో శంషాబాద్ మండలంలోని రాజకీయ ప్రముఖులు విద్యాధికారులు ప్రముఖులు పాల్గొన్నారు. రామ్ రెడ్డి అందించిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.మండల విద్యాధికారిగా రామ్ రెడ్డి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు.వివిధ పాఠశాలలో ఎంతో మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చి దిద్దిన గొప్ప ఉపాధ్యాయుడుగా రామ్ రెడ్డి ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్నాడు. కార్యక్రమంలో మండలంలోని వివిధ పార్టీల నాయకులు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పూర్తి కావస్తున్న అక్రమ నిర్మాణం.

**-పట్టించుకోని అధికారులు.**

రాజేంద్రనగర్ ప్రతినిధి నవంబర్ 04 తెలంగాణ పత్రిక:

రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మున్సిపాలిటీ సాతంరాయి జాతీయ రహదారి పక్కనే అతి భారీ ఎత్తున అక్రమ నిర్మాణం కొనసాగుతున్న అధికారులు మాత్రం ఏమాత్రం పట్టించుకోవడం పట్ల స్థానిక ప్రజల విమర్శలు గప్పు



మంటున్నాయి. పేద ప్రజలు 100 గజాలలో నిర్మించే వాటికి వంద పర్మిషన్లు కావాలని అధికారులు గగ్గులు పెడుతుండటం మనం గమనిస్తుంటాం కానీ ఇక్కడ భారీ ఎత్తున అక్రమ నిర్మాణం కొనసాగుతున్న అనుమతులు లేని నిర్మాణం పై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. వెంటనే అక్రమ నిర్మాణాన్ని కూల్చి వేసి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఉపాధి హామీ పథకంలో సామాజిక తనిఖీ



నూతనకల్,నవంబర్ 4,(తెలంగాణ పత్రిక)

నూతనకల్ మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ కార్యాలయంలో జరిగిన 15వ విడత సామాజిక తనిఖీ సంబంధించినటువంటిది 17 గ్రామాలకు సంబంధించిన ఐదు కోట్ల విలువైన పనులకు సంబంధించి 43 వేల రూపాయలు రికవరీ పెనాల్టీ 5000 రూపాయలు చేయడం జరిగింది 8 వరకుల కు సంబంధించి ఎంక్వయిరీ చేయడం జరిగింది. ఇది ఆడిట్ జరిగినటువంటి వివరాలు ఈ కార్యక్రమానికి అడిషనల్ డి ఆర్ డి ఓ శిరీష, అంబుడ్స్ మెన్ శ్రీ లచ్చిరాం నాయక్,డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ ఆశాలత, ఎంపీడీవో సునీత అదేవిధంగా ఎస్ఆర్పి,ఏపీఓ,డిఆర్పీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## వలిగొండ మండల పరిధిలోని కాంగ్రెస్ కార్యకర్తలకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన ఎమ్మెల్యే కుంభం.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం నవంబరు 4.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు మండల పార్టీ నాయకులను స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వలిగొండలో ఆయన నివాసంలో ఆయన కుమారుడు కుంభం శ్రీరామ్ రెడ్డి వివాహానికి హాజరుకావాలని వివాహ ఆహ్వాన పత్రిక అందజేసినారు.







ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూతి రమేష్ డిసిసి ఉపాధ్యక్షులు వాకిటీ అనంతరెడ్డి మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కనుకల కిష్టయ్య మండల నాయకులు జక్కజంగారెడ్డి బద్దం సంజీవరెడ్డి పలుసం సతీష్ గౌడ్ బోల్లా శ్రీనివాస్ మండల యూత్ సభ్యులు మైసొల్లా ప్రవీణ్ బత్తిని వరుణ్ బత్తిని నాగేష్ మైపాల్ మండల పరిధిలోని యూత్ సభ్యులు అందరూ పాల్గొన్నారు.